
శ్రీకాళహస్తీశ్వర శతకము
రూ॥40/-
పేజీలు:48
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★




తెలంగాణ నిర్మాణానికి రాళ్ళెత్తిన త్యాగధనులెవ్వరు? 03


సంపుటి 07, సంచిక: 182 | సోమవారం | 03-06-2024 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 8+8 వెల రూ. 5.00


తెలంగాణ అంటేనే ధిక్కారం... తెలంగాణ అంటేనే పోరాటం

# బానిసత్వాన్ని భరించదు



## పరేడ్‌గ్రౌండ్స్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి దినోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

''తెలంగాణ అంటేనే ధిక్కారం. తెలంగాణ అంటనే పోరాటం. సంక్షేమం ముసుగులో రాష్ట్రాన్ని చెరబట్టాలని చూస్తే తెలంగాణ సమాజం భరించదు. తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మ గౌరవానికి పట్టాభిషేకం జరిగి దశాబ్దం పూర్తయింది. ఉద్యమ లక్ష్యాలు, అమరుల ఆశయాలు సాధించిన నాడే తెలంగాణ రాష్ట్ర సాధనకు సార్థకత వస్తుంది'' ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. అని సామాజిక న్యాయం, సమాన అవకాశాలు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. స్వల్పకాలిక ఆలోచనలు కాకుండా దీర్ఘ కాలిక ప్రణాళికలతో భవిష్యత్‌కు పునాదులు వేస్తున్నామని, మొత్తం రాష్ట్రానికి గ్రీన్ తెలంగాణ 2050 మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నామని సిఎం వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర డిజిపి రవి గుప్తాతో కలిసి భద్రతా దళాలను పరిశీలించారు. తరువాత వివిధ బెటాలియన్‌లకు చెందిన పోలీస్ భద్రత దళాలు, అక్టోపస్, తరువాయి 2లో



ట్యాంక్‌బండ్‌పై అంగరంగ వైభవంగా ఉత్సవాలు



భావోద్వేగానికి గురైన అందెశ్రీ





# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన అందించాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా అవతరణ దినోత్సవం

ప్రజాపక్షం /హైదరాబాద్

అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నియంత పాలన మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలనను అందించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందరినీ కలుపుకుని ముందుకు వెళ్ళాలని వారు సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సిపిఐ, ప్రజా సంఘాలు ప్రముఖపాత్ర పోషించాయని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ఒకే విధమైన తీర్మానం చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీదేనని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతాకాన్ని డాక్టర్ కె.నారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూనంనేని సాంబశివరావు, చాడ వెంకట్‌రెడ్డి సందేశమిచ్చారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్య పద్మ, తరువాయి 2లో

### ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు

కూనంనేని సాంబశివరావు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం వీరోచితంగా పోరాటం చేసిన సిపిఐ పార్టీ అనుకున్న లక్ష్యాన్ని సాధించి దశాబ్ది కాలం పూర్తైన నేపథ్యంలో తెలంగాణ ప్రాంతంలో పార్టీ మరింత బలోపేతం కావాల్సిన అవసరముందన్నారు. సిపిఐకి ప్రజల్లో మంచి ఆదారణ ఉందని, వారి సమస్యల పట్ల గళమెత్తడంతో పాటు వాటి పరిష్కారానికి ఉద్యమించడం ద్వారా వారితో మమేకం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీ సాధ్యమైనన్ని స్థానాల్లో పోటీ చేసే విధంగా బలం పెంచుకోవాలని సూచించారు. ఇందుకు పాలక తరువాయి 2లో

### తెలంగాణ కోసం కమ్యూనిస్టుల త్యాగాలు అనేకం

చాడ వెంకట్‌రెడ్డి

పోరాడి తెచ్చుకున్న తెలంగాణాలో కెసిఆర్ ఆత్మవంచన పాలన చేశారని, అలా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మగౌరవ పాలన సాగించాలని చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో గత 10 ఏళ్లుగా ప్రజల ఆశలు, అకాంక్షలను బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు, నియమకాల నినాదంతో ఉవ్వెత్తున సాగిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కమ్యూనిస్టు పార్టీ నేటికీ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటంలోనూ ముందున్నదన్నారు. నైజాం నిరకుశ పాలనతో అనేక ఆటుపోట్లకు గురైన తెలంగాణ ప్రాంతానికి కమ్యూనిస్టుల తరువాయి 2లో



తెలంగాణ చరిత్ర పుటల్లో..

# ఆ ముగ్గురు మహిళలు

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజాపక్షం / హైదరాబాద్

నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిదంటే అందులో మొట్ట మొదటి త్యాగం సాహసం సోనియా గాంధీదని, ఆనాడు యుపిఎ చైర్ పర్సన్‌గా ఉక్కు సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రక్రియను ముందుకు తీసుకెళ్లారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. అప్పుడు లోక్‌సభ స్పీకర్‌గా, ఒక మహిళగా, కన్న తల్లిగా పిల్లలను కోల్పోతే ఒక ఆవేదన ఎట్లుందో తెలిసిన అమ్మగా బాబు జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమారి సంపూర్ణమైన సహకారాన్ని అందించారని, తెలంగాణ బిల్లును తరువాయి 2లో



సమీప భవిష్యత్తులో

# బిఆర్ఎస్ భూజాలపైనే పాలన

## ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మ తెలంగాణ వాది : కెసిఆర్

ప్రజాపక్షం/హైదరాబాద్

సమీప భవిష్యత్‌లో పాలన బిఆర్ఎస్ భుజాలపైనే పడుతుందని బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. వీళ్లతో(కాంగ్రెస్) ఏమీ కాదని, చిల్లర రాజకీయాలు తప్ప, వ్యూహాకర్తలు కాదన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మ తెలంగాణవాది అని, ఈ సమయంలో జయశంకర్‌ను స్మరించుకోకుండా ఉండలేమన్నారు. జయాప జయాలు వస్తుంటాయి,పోతుంటాయని, ఆయా పరిస్థితులనుబట్టి ఉంటాయని ,కానీ తమ ప్రయాణం మాత్రం కొనసాగాలన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం జరిగిన దశాబ్ధి ఉత్సవాల ముగింపు సమావేశంలో కెసిఆర్ మాట్లాడారు. ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, అన్నింట్లో దిగుతున్నారని ఎద్దేవా తరువాయి 2లో

# అమరవీరుల త్యాగఫలం

## తెలంగాణ ప్రజలకు సోనియాగాంధీ అభినందనలు

ఎక్స్ వేదికగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ శుభాకాంక్షలు

ప్రజాపక్షం / హైదరాబాద్



ఎందరో అమరవీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం అని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆమె వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ''తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని 2004లోనే కరీంనగర్ సభలో హామీ ఇచ్చాను. అప్పట్లో దీనిపై సొంత పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వచ్చాయి. చాలా మంది మా పార్టీని విడిచిపెట్టారు, కానీ తెలంగాణ ప్రజల సహనం, సంకల్పం నా కల సాకారానికి సహాయపడింది. గడిచిన పదేళ్లలో తెలంగాణ ప్రజలు నాకు ఎంతో గౌరవం, ప్రేమను ఇచ్చారు. సుభిక్షమైన, అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని నిర్మించడానికి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అప్పగించిన కలలన్నీ నెరవేర్చడం నా కర్తవ్యంగా భావిస్తున్నా. తెలంగాణలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన హామీని నెరవేర్చడంలో ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోదని మీ అందరికీ హామీ ఇస్తున్నా. తెలంగాణ పదో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రగతి, ఉజ్వల భవిష్యత్తు కోసం మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. జైహింద్... జై తెలంగాణ'' అని సోనియాగాంధీ తన వీడియో సందేశంలో తెలిపారు.

**తెలంగాణ ప్రజలు నిరంతరం అభివృద్ధి చెందాలి: రాష్ట్రపతి**

''రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పౌరులందరికీ ప్రత్యేకించి తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ సుసంపన్నమైన వారసత్వం, మిశ్రమ సంస్కృతి, ఔత్సాహిక ప్రజలు కలిగి ఉంది. ఇది దేశంలోని ముఖ్యమైన టెక్నాలజీ హబ్‌గా అవతరించింది. తెలంగాణ ప్రజలు నిరంతరం అభివృద్ధి చెందాలని, దీంతో పాటు దేశ అభివృద్ధికి తోడ్పడాలని నేను ఆశిస్తున్నాను'' అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

**దేశాభివృద్ధికి తెలంగాణ సహకారం గర్వకారణం: మోదీ**

''తెలంగాణ సోదర సోదరీమణులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్రం, దేశాభివృద్ధికి అందించిన సహకారం ప్రతి భారతీయునికి గర్వకారణం. గొప్ప చరిత్ర, విశిష్టమైన సంస్కృతి ఈ రాష్ట్ర ప్రత్యేకతలు. రానున్న రోజుల్లో ఈ రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.'' అని ప్రధాని నరేంద్ర మోదీ తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

**ప్రజా తెలంగాణ దార్శనికతకు కట్టుబడి ఉన్నాం: రాహుల్‌గాంధీ**

''తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. పదేళ్ల కింద ప్రధాని మన్మోహన్ సింగ్, యుపిఎ చైర్ పర్సన్ సోనియా గాంధీ హయాంలో లక్షలాది మంది తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా రాష్ట్రంగా అవతరించింది. తెలంగాణ ఉద్యమం కోసం ప్రాణత్యాగం చేసిన వారికి నా నివాళులు. అందరికీ న్యాయం, సమానత్వం, సాధికారత, ప్రజా తెలంగాణ దార్శనికతకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది'' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

ఎగ్జిట్ పోల్స్‌కు

# భిన్నంగా వాస్తవ ఫలితాలు

## సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా



**న్యూఢిల్లీ :** ఎగ్జిట్ పోల్స్‌కు అనుగుణంగానే ప్రజలు వెళ్తే, జూన్ 4న కౌంటింగ్ అవసరం లేదని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. ఎగ్జిట్ పోల్స్‌పై ప్రజలకు అనేక ప్రశ్నలు, సందేహాలు ఉన్నాయని, అనేక తప్పిదాలు ఉన్నాయని ఆదివారం పిటిఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ చెప్పారు. జూన్ 4న జరిగే కౌంటింగ్ కోసం ఎదురు చూద్దామని, ఆరోజు వెలువడే వాస్తవ తీర్పు ఎగ్జిట్ పోల్స్ కంటే భిన్నంగా ఉంటుందని అన్నారు.



# తిరిగి తిహాడ్ జైలుకు కేజ్రీవాల్

## జైల్లో నన్ను ఏంచేస్తారో తెలియదు : ఢిల్లీ సిఎం

**న్యూఢిల్లీ :** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం సాయంత్రం తిహాడ్ జైలులో లొంగిపోయారు. మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన కేజ్రీవాల్‌కు లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేసుకునేందుకు సుప్రీంకోర్టు మే 10న 21 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ గడువు జూన్ 2న ముగియడంతో కేజ్రీవాల్ తిరిగి జైలు అధికారుల ఎదుట లొంగిపోయారు. ఇప్పుడు జైలుకు వెళ్తే మళ్లీ ఎప్పుడు తరువాయి 2లో

# ముందు పోస్టల్ బ్యాలెట్లే లెక్కించాలి

## ఇసిని కోరిన 'ఇండియా'

**న్యూఢిల్లీ :** జూన్ 4న లోక్‌సభ ఓట్ల లెక్కింపులో భాగంగా తొలుత పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కించి, వాటి ఫలితాలను ముందే ప్రకటించాలని ఎన్నికల కమిషన్‌కు ఇండియా కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్లు లెక్కించాలని ఇసి నిబంధనలు చెబుతున్నాయని, కాని కొందరు జిల్లా అధికారులు మాత్రం వాటిని ఇవిఎంల లెక్కింపు తరువాత చేపట్టాలని ఆదేశిస్తున్నారని, దీంతో గందరగోళం నెలకొంటుందన్నారు. గతంలో బిహార్ శాసనసభ ఎన్నికల సందర్భంగా కూటమి అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించి, బయటికి వెళ్లి వచ్చేసరికి పోస్టల్ బ్యాలెట్‌లో కలిపి ఓడిపోయినట్లు ఎన్నికల అధికారి చెప్పారని గుర్తుచేశారు. కాబట్టి పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తిచేసి వాటి ఫలితాలు ముందుగానే ప్రకటించి, తరువాత ఇవిఎంల లెక్కింపు తరువాయి 8లో

ఎగ్జిట్ పోల్స్ కాదు..

# మోదీ మీడియా పోల్స్

## ఎగ్జిట్ పోల్స్‌పై కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్య



**న్యూఢిల్లీ :** ఎగ్జిట్ పోల్స్‌పై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ స్పందించారు. అవి ఎగ్జిట్ పోల్స్ కాదని, మోదీ మీడియా పోల్స్ అని విమర్శించారు. ఈ ఎగ్జిట్ పోల్స్ కేవలం కల్పితమని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి ఎన్ని సీట్లు వస్తాయన్న ప్రశ్నకు స్పందిస్తూ సిద్ధూ మూసేవాలా పాట 295 విన్నారా అని రాహుల్ గాంధీ అన్నారు. ఇదిలా ఉండగా జూన్ 4న ఓట్ల లెక్కింపు రోజున ఎలాంటి అక్రమాలు జరగకుండా అత్యంత అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కాంగ్రెస్ సూచించింది. లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల అభ్యర్థులు, రాష్ట్రాల పిసిసి అధ్యక్షులు, సిఎల్‌పి నేతలతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జైరాం రమేష్, కె.సి. వేణుగోపాల్ సహా సీనియర్ నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



తెలంగాణ అభివృద్ధికి సమష్టి కృషి చేద్దాం కోదండరామ్ 08

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో నవీన్ కుమార్‌రెడ్డి విజయం 02



## బ్రూక్లిన్ మ్యూజియంలో పాలస్తీనా అనుకూల ప్రదర్శన

**న్యూయార్క్ :** అమెరికాలో ఇజ్రాయెల్ వ్యతిరేక, పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు కొనసాగుతునే ఉన్నాయి. తాజాగా న్యూయార్క్‌లోని ప్రఖ్యాత బ్రూక్లిన్ మ్యూజియంలోకి దూసుకెళ్లిన ప్రదర్శకులు చాలా సేపు అక్కడే బైఠాయించారు. మ్యూజియం సిబ్బంది వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. న్యూయార్క్ పోలీసులు రంగ ప్రవేశం చేసి, ఆందోళనకారులను చెదరగొట్టారు. కొంత మందిని అదుపులోకి తీసుకున్నారు. అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం, 'వితన్ అరవ్ లైఫ్‌టైమ్' సంస్థ నేతృత్వంలో పాలస్తీనా అనుకూల ప్రదర్శనకారులు బార్క్‌లే సెంటర్ నుంచి ఊరేగింపుగా బయలుదేరారు. డ్రమ్స్ కొడుతూ, పాలస్తీనా అనుకూల నినాదాలు చేస్తూ, కిలోమీటర్ దూరంలోని బ్యాక్స్ ఆర్ట్స్ మ్యూజియం వద్దకు చేరారు. మ్యూజియం భవనంలోకి వెళ్లాల్సిందిగా నిర్వాహకులు పిలుపునివ్వడంతో, వందల సంఖ్యలో ప్రదర్శనకారులు, ప్రజలు పరుగులు తీశారు. వారిని అడ్డుకోవడానికి మ్యూజియం సెక్యూరిటీ సిబ్బంది ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. కొంత మంది ప్రదర్శనకారులు మ్యూజియం హాల్‌లో బైఠాయించారు. కొంత మంది భారీ పోస్టర్లను ప్రదర్శించారు. 'స్వతంత్ర పాలస్తీనా' అంటూ నినాదాలు చేశారు. ప్లకార్డులతో ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు. అయితే, న్యూయార్క్ పోలీసులు లోనికి వెళ్లి, ప్రదర్శన చేస్తున్న వారిని చెదరగొట్టారు. అదుపులోకి తీసుకున్నారని ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు. అధికారికంగా ఇంత వరకూ ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

## చైనాతో యుద్ధం తప్పదేమో!

### అమెరికా రక్షణ మంత్రి ఆస్టిన్ అనుమానం

### అనివార్యమేమీ కాదని వ్యాఖ్య



**సింగపూర్:** ఆసియా పసిఫిక్ ప్రాంతంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉద్రిక్తతలు, మారుతున్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే, చైనాతో యుద్ధం తప్పదేమోనన్న అనుమానం కలుగుతున్నదని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ అన్నారు. అయితే, ఇది అనివార్యమేమీ కాదని, చర్చల ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని కూడా ఆయన వ్యాఖ్యానించారు. చైనా రక్షణ మంత్రి డాంగ్ జున్‌తో సుమారు గంట సేపు ముఖాముఖి చర్చలు జరిపిన తర్వాత ఆస్టిన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 2022లో యుఎస్ హౌస్ స్పీకర్ నాన్సీ పెలోసీ తైవాన్‌ను సందర్శించిన తర్వాత, అమెరికా, చైనా సైనిక ఒప్పందాలు విచ్ఛిన్నమయ్యాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో చైనా ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నదని అమెరికా ఆరోపణ. ఫిలిప్పీన్స్ ఉనికి ప్రశ్నార్థంగా మారుతున్నదని, తైవాన్ స్వాతంత్ర్యాన్ని కొల్లగొడుతున్నదని చైనాపై అమెరికా మండిపడుతున్నది. తైవాన్ తమ దేశంలోని భాగమేనని చైనా చిరకాలంగా చేస్తున్న వాదనను అమెరికా అంగీకరించడం లేదు. ఇలావుంటే, సింగపూర్‌లో షాంగ్రి లా డిఫెన్స్ ఫోరమ్‌లో పాల్గొన్న ఆస్టిన్ పలు అంశాలను ప్రస్తావించారు. దక్షిణ చైనా సముద్రంపై పూర్తి ఆధిపత్యాన్ని సాధించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఉద్రిక్తతలకు కారణమవుతున్నదని ఆస్టిన్ అన్నారు. చైనాతో యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయని అంటూ, ఇది పరిష్కరించలేని అంశమేమీ కాదని కూడా వ్యాఖ్యానించారు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడమే ఉత్తమ మార్గమని అన్నారు.

## తిహాడ్ జెలుకు కేజ్రీవాల్

**(మొదటి పేజీ తరువాయి)**

బయటకు వస్తానో తనకు తెలియదని, తనను జైల్లో ఏం చేస్తారో తెలియదని అంతకుముందు ఢిల్లీ ఆప్ కార్యాలయం వద్ద పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో వ్యాఖ్యానించారు. భగత్‌సింగ్ ఉరికంబం ఎక్కాడని, తాను కూడా ఉరికంబం ఎక్కేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం 21 రోజుల బెయిల్ ఇచ్చిన సుప్రీం కోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. తనకు బెయిల్ లభించిన 21 రోజుల సమయంలో ఏ ఒక్క క్షణాన్ని తాను వృథా చేయలేదని, కేవలం ఆప్‌కే కాకుండా ఇతర పార్టీల కోసం ప్రచారం చేసినట్లు తెలిపారు. అంతకుముందు కేజ్రీవాల్ తన నివాసంలో తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం భార్య సునితా కేజ్రీవాల్, ఆప్ నేతలు అతీశీ, సౌరభ్ భరద్వాజ్, కైలాష్ గహ్లోత్ సహా ఇతర ముఖ్య నేతలతో కలిసి రాజ్‌ఘాట్‌కు వెళ్ళి మహాత్మాగాంధీ సమాధికి నివాళులు అర్పించారు. తర్వాత కన్నాట్ ప్లేస్ ప్రాంతంలోని హనుమాన్ మందిరాన్ని తన భార్యతో కలిసి సందర్శించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తర్వాత పార్టీ కార్యాలయానికి వెళ్లి నాయకులను, కార్యకర్తలను కలుసుకున్నారు. అక్కడి నుంచి తిహాడ్ జైలుకు వెళ్లారు.

## త్యాగాలు అనేకం

**(మొదటి పేజీ తరువాయి)**

త్యాగాలతో విముక్తి లభించిందని అన్నారు. ఆ తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాల పేరిట తెలంగాణను కలిపి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పాటు చేసినప్పటికీ 1956 నుంచి ఈ ప్రాంత ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కొనసాగితూ వచ్చిందని తెలిపారు. ఇదే క్రమంలో 1969లో తొలిదశ ఉద్యమం మొదలై 2009 నాటికి మలిదశ ఉద్యమం తీవ్రస్థాయికి చేరుకోవడంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందన్నారు.

## సమరశీల పోరాటాలు

**(మొదటి పేజీ తరువాయి)**

కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షంగా ఉంటూనే ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు సాగించాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, ఎస్.ఛాయాదేవి, ప్రజాసంఘాల నాయకులు కలకొండ కాంతయ్య (వ్యవసాయ కార్మిక సంఘం), పల్లె నర్సింహ్మా, లక్ష్మీ నారాయణ (ప్రజానాట్యమండలి), బి.వెంకటేశం (ఎఐటియు), కె.ధర్మేంద్ర (ఎఐవైఎఫ్), పుట్ట లక్ష్మ ణ్ (ఎఐఎస్ఎఫ్) తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన అందించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ఎన్.బాలమల్లేష్, ఇ.టి.నర్సింహ్మా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, ఎన్.జ్యోతి, పాలమాకుల జంగయ్య, డి.జి.సాయిలుగౌడ్, సీనియర్ నాయకులు ఉజ్జని రత్నాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ ఉద్యమంలో సిపిఐ ఒకే మాట, ఒకే బాట : నారాయణ**

ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ యావత్తు తెలంగాణ ప్రజలు అనేక త్యాగాలతో ఆత్మ బలిదానాలతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోగా అనంతరం అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా వారిని అవమానపరుస్తూ పరిపాలన కొనసాగించడం వల్లనే మాజీ సిఎం కెసిఆర్ ప్రభుత్వానికి 10 ఏళ్లకే నూరేళ్లు నిండాయన్నారు. నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సాగిన ఉద్యమంలో కాంగ్రెస్, బిజెపి, టిడిపితో సహా అన్ని పార్టీలు ప్రాంతాల వారిగా వీడిపోయి తలో మాట మాట్లాడితే జాతీయ పార్టీ అయినా సిపిఐ మాత్రం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఒకే మాట, ఒకే బాటలో కొనసాగిందన్నారు. ఈ ప్రాంత ప్రజల త్యాగాలతో సిద్ధించిన తెలంగాణలో కెసిఆర్‌కు పట్టం కడితే 17 మందితో మంత్రివర్గంలో తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన 12 మందికి మంత్రి పదవులు కట్టబెట్టి ఆ ప్రాంతం ప్రజలను పూర్తిగా అవమానించారన్నారు. 10ఏళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా అన్ని వర్గాలకు కలుపుకుని ప్రజాపాలనను అందిస్తుందని ఆశిస్తున్నామని, అలా జరగనట్లయితే గత బిఆర్ఎస్ పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని ఆయన హెచ్చరించారు.

# మానవ కంప్యూటర్ కేథరిన్‌కు నివాళి



**న్యూయార్క్:** అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ 'నాసా' అంతరిక్ష పరిశోధనలు ముమ్మరం చేసిన తరుణంలో, ప్రముఖ గణిత శాస్త్రవేత్త, 'మానవ కంప్యూటర్' కేథరిన్ జాన్సన్‌ను ప్రత్యేకంగా గుర్తుచేసుకుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన 'ఒరియన్' వ్యోమ నౌక ప్రయోగానికి సిద్ధమైన సందర్భంగా, పలువురు శాస్త్రవేత్తలు, ప్రముఖులు ఆమెకు నివాళులర్పించారు. 1918, ఆగస్టు 26న జన్మించిన ఆమె గణిత శాస్త్ర ప్రావీణ్యత ఎన్నో సంక్లిష్టమైన సందర్భాల్లో నాసాకు దిశానిర్దేశనం చేసింది. 'హిడెన్ ఫిగర్స్' అనే సినిమాలో తారాజీ పి. హెన్సన్ పాత్రను పోషించిన కేథరిన్ అసాధారణ ప్రతిభాసంపత్తిగల గణిత శాస్త్రవేత్తల్లో ఒకరిగా పేరు సంపాదించుకుంది. నల్లజాతి పట్ల అమెరికాలో తీవ్రమైన వ్యతిరేక ఉన్న కాలంలో, ఆమె సమస్యలను అధిగమించింది. అసాధారణ ప్రతిభతో అమెరికా కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చేసింది. నాసా అంతరిక్ష పరిశోధనల్లో ఆమె కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు వేలాది మంది మహిళలు నాసాలో పని చేస్తున్నారంటే, అందుకు కారణం కేథరిన్. ఆమె చూపిన మార్గంలోనే నేడు ఎంతో మంది ముందడుగు వేస్తున్నారు. మానవ అంతరిక్షయానానికి ఆమె చేసిన అసమానమైన కృషిని నాసా ప్రపంచానికి గుర్తు చేసింది. యువ ఆఫ్రికన్‌అమెరికన్ మహిళలకు ఆమె ఒక రోల్ మోడల్. 1953లో నాసాకు చెందిన లాంగ్లీ రీసెర్చ్ సెంటర్‌లో సైంటిస్టుగా తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. ఆమె బంధువులలో ఒకరు నేషనల్ అడ్వైజరీ కమిటీలో ఆల్‌బ్లాక్ వెస్ట్ ఏరియా కంప్యూటింగ్ విభాగంలో ఓపెన్ పొజిషన్ల గురించి ఆమెకు చెప్పారు. ఏరోనాటిక్స్' లాంగ్లీ ప్రయోగశాల. కేథరిన్ చేసినట్లుగానే వెస్ట్ వర్జీనియా నుండి వచ్చిన డోరతీ వాఘన్ ల్యాబ్‌కు నాయకత్వం వహించారు. ఆమె ఫ్లైట్ టెస్ట్ డేటాను విశ్లేషించేది. అమెరికా మొట్టమొదటి మానవ అంతరిక్షయానం, ఫ్రీడమ్ 7, కోసం పథ విశ్లేషణను కూడా పూర్తి చేసింది. సెలెక్టెడ్ ఎర్త్ పొజిషన్‌పై ఉపగ్రహాన్ని ఉంచడం కోసం బర్న్‌అవుట్‌లో అజిముత్ యాంగిల్ డిటర్మినేషన్ పేపర్‌కు ఆమె సహ రచయితగా సేవలు అందించింది. ఇది క్రాఫ్ట్ ల్యాండింగ్ స్థానం పేర్కొనబడిన కక్ష్య అంతరిక్ష ప్రయాణాన్ని వివరించే సమీకరణాలను వివరించింది. ఫ్లైట్ రీసెర్చ్ డివిజన్‌లో పరిశోధన నివేదిక కోసం ఒక మహిళ రచయిత్రి క్రెడిట్‌ను పొందడం అదే మొదటిసారి. తన ప్రతిభాపాటవాలతో నాసాలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న కేథరిన్ 2020 ఫిబ్రవరి 24న, 101 సంవత్సరాల వయసులో కన్నుమూసింది. అరుదైన గణిత శాస్త్రవేత్తల్లో ఒకరిగా నిలిచిన కేథరిన్ సిద్ధాంతాలు, లెక్కించే విధానాలు ఇప్పటికీ నాసాకు మార్గదర్శకం చేస్తునే ఉన్నాయి.

## ఏక్షణంలోనైనా సునీతా విలియమ్స్ అంతరిక్ష యాత్ర



**వాషింగ్టన్ డిసి:** భారత సంతతికి చెందిన అమెరికన్ సునీతా విలియమ్స్ మూడవ అంతరిక్ష యాత్రి మరోసారి వాయిదా పడింది. కొత్తగా సిద్ధం చేసిన 'ఒరియన్' వ్యోమ నౌక బయలుదేరడానికి కేవలం మూడు నిమిషాలా, 51 సెకన్ల ముందు ఈ ప్రయోగాన్ని వాయిదా వేస్తున్నట్టు నాసా ప్రకటించింది. అయితే, ఆ యాత్ర ఏ క్షణంలోనైనా కొనసాగే అవకాశం ఉంది. స్వల్ప యాంత్రిక లోపం కారణంగా ఈ యాత్రను వాయిదా వేసిన నాసా, భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత, ప్రయోగాన్ని పూర్తి చేసే అవకాశం ఉంది. బుచ్ విల్మోర్‌తో కలిసి సునీతా విలియమ్స్ అంతరిక్ష యానం చేయనున్నది. ఇప్పటికే రెండు పర్యాయాలు ఈ యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన ఆమె, మరోసారి ప్రయోగానికి సిద్ధంగా ఉంది. తాజా ప్రయాణం కోసం కొత్త బోయింగ్ స్టార్‌లైనర్‌లో ఆమె కూర్చుంది. వాహనం బయలుదేరే సమయం కూడా ఆసన్నమైంది. అయితే, లిఫ్ట్‌అప్‌కు కొన్ని నిమిషాల ముందు అనూహ్యంగా వాయిదా పడింది. నాసా కొత్త లిఫ్ట్‌టైమ్‌ను అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ, ఎక్కువ ఆలస్యం ఉండదని సమాచారం. 59 ఏళ్ల సునీతా విలియమ్స్ ఈ యాత్రపై స్పందిస్తూ, తొలుత కొంత భయాందోళనకు గురైనట్టు చెప్పిందది. అయితే, కొద్ది సేపటికే మానసికంగా, శారీరకంగా ప్రయాణానికి సిద్ధమయ్యానని పేర్కొంది. కొత్త అంతరిక్ష నౌకలో ప్రయాణించడం గొప్ప అనుభూతినిస్తుందని ఆమె అన్నారు. కాగా, కొత్త స్పేస్ షటిల్, మొదటి ప్రయోగంలోనే, అంతరిక్ష యానం చేస్తున్న తొలి మహిళగా ఆమె రికార్డును సృష్టించనుంది.

## ఇమ్మిగ్రేషన్‌పై కెనడా కట్టడి

**టోరంటో:** కెనడా ఇమ్మిగ్రేషన్‌ను కట్టడి చేస్తున్నది. ఈ దిశగా పలు చర్యలు చేపట్టింది. అయితే, కెనడియన్ వ్యాపార యజమానుల్లో 33 శాతం మంది వలసదారులే ఉన్నారు. కాబట్టి, కెనడా చర్యలు ఎంత వరకూ ఉపయోగపడతాయన్నది అనుమానంగానే ఉంది. ఉదారవాద, సానుకూల నివాస విధానాలు, పౌరసత్వ ప్రక్రియకు కెనడా ప్రసిద్ధి. దీనితో వివిధ దేశాల నుంచి వేలాది మంది కెనడాకు వలస వెళ్లారు. ఈ సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, స్థానికుల నుంచి ప్రతిఘటన ఎదురవుతున్నది. కెనడా పౌరసత్వం పొందిన వారిలో అత్యధికులు భారతీయులే కావడం గమనార్హం. దేశ జనాభా క్రమంగా మైనారిటీలోకి జారిపోయే ప్రమాదం ఉందని గ్రహించిన కెనడా దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. ఇమ్మిగ్రేషన్ విధానాన్ని కట్టుదిట్టం చేసింది. వలసదారుల ప్రవాహాన్ని అరికట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నది. కానీ, కెనడియన్ ప్రభుత్వ నివేదిక ప్రకారం అక్కడి వ్యాపార యజమానులలో 33 శాతం మంది వలసదారులు ఉన్నారు. వీరంతా కెనడాలో ఉద్యోగాలను సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్‌ను కట్టడి చేస్తే, సమస్యలు తలెత్తుతాయన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది.



## శాంతి కోసం ఇజ్రాయెల్‌పై పెరుగుతున్న ఒత్తిడి




**గా**జాలో కాల్పుల విరమణ కోసం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రతిపాదించిన ఇజ్రాయిల్ శాంతి ప్రణాళికను ఆమోదించాలని ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతాన్యహూపై దేశీయంగా, అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. శాంతి ప్రణాళికను ఆమోదించాలని ఇజ్రాయిల్ బంధీల కుటుంబాలు శనివారం రాత్రి టెల్ అవీవ్‌లో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించాయి.

**వారు ఉపసంహరిస్తే...మేము మద్దతిస్తాం : ప్రత్యర్థి పార్టీలు**

ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజామిన్ నెతాన్యాహూ దిముఖంగా ఉన్నప్పటికీ,0 ప్రధాన ప్రత్యర్థి బెన్నీ గంట్జ్ మాత్రం ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించారు. తదుపరి చర్యలకు వీలుగా తక్షణమే క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయాలని నెతాన్యహూ, రక్షణ మంత్రి యోయేవ్ గల్లంట్‌లను కోరాలని వార్ క్యాబినెట్‌లో ఉన్న తమ పార్టీ చెందిన ఇద్దరు మంత్రులను బన్నీ గంట్జ్ కోరారు. జూన్ 8వ తేదీలోగా యుద్ధాన్ని అధిమించే ఏదైనా ప్రణాళిక లేకపోతే తమ పార్టీ క్యాబినెట్ తప్పుకుంటుందని గతంలోనే ఆయన ప్రకటించారు. ప్రతిపక్ష నాయకుడు యాయిర్ లాపిడ్ సైతం తాజా ప్రణాళికు మద్దతు పలికారు. అతి వాద, అతి జాతీయవాద పార్టీలు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటే, తాము మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. ఐక్యరాజ్య సమితి సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుంటారెస్ సైతం తాజా శాంతి ప్రణాళికను అంగీకరించగా, ఇజ్రాయిల్ సమర్థకులైన యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ దేశాలు కూడా దానికి సమ్మతించాయి.

**ఏమిటీ శాంతి ప్రణాళిక ప్రతిపాదన?**

అమెరికా అధ్యక్షులు బైడెన్ శాంతి ప్రతిపాదన వెల్లడించినప్పుడు హాజరైన జర్నలిస్టుల ప్రకారం ఈ నూతన ప్రణాళిక దాదాపుగా గతంలో హమాస్ అంగీకరించిన ప్రణాళిక తరహాలోనే ఉంది. ఇది అమలు చేస్తే కాల్పుల విరమణకు ఉపకరిస్తుందని చెబుతున్నారు. ఇప్పటికే 36 వేల మంది పాలస్తీనీయులు యుద్ధంలో మరణించారని, మిగిలిన వారికి ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదన మూడు దశలు ఉంటుంది. మొదటి దశలో ఆరు వారాల పాటు కాల్పుల విరమణ ప్రకటించి గాజాలోని జనసాంద్రత కలిగిన ప్రదేశాల నుండి ఇజ్రాయిల్ సైనిక బలగాలను ఉపసంహరించాలి. దాని తరువాత రెండవ దశలో ఇజ్రాయిల్ బంధీలను, పాలస్తీనా ఖైదీలను పరస్పరం మార్పిడి చేసుకోవాలి. దీంతో పాటుగా కరువు ముంగిట నిలిచిన గాజా స్ట్రిప్‌లో మానవవత్వ సహాయాన్ని అనుమతించడంతో పాటు, ఇజ్రాయిల్ దాడుల్లో గాయపడిన 82 వేల మందికి చికిత్స చేయాలి. మూడవ దశలో శాశ్వత కాల్పుల విరమణను పాటిస్తూ పునర్నిర్మాణ పనులను చేపట్టాలని, అందులో భాగంగా ఇజ్రాయిల్ దాడులలో దెబ్బతిన్న లేదా ధ్వంసమైన 60 శాతం క్లినిక్‌లు, పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, మత సంబంధమైన భవనాల రిపేర్లు చేపట్టాలి. ఈ ప్రణాళికకు ఇజ్రాయిల్ రాజకీయ నాయకులు, బంధీల కుటుంబాలు, అంతర్జాతీయ సమూహాల నుండి మద్దతు లభిస్తోంది. ఇజ్రాయిల్ సృష్టిస్తున్న మారణహోమంతో ఇప్పటికే పది లక్షల మంది గాజా నుండి రఫా నగరానికి వెళ్ళిపోయారని, గడిచిన వారంలో రెండు సంఘటనల్లో 66 మంది నిర్వాసితులు హతమయ్యారు. ఇంధనం కొరత, అత్యవసర పరికరాల సరఫరాలో అంతరాయంతో ఆరోగ్య రక్షణ విభాగం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నదని ఐక్యరాజ్య సమితి తెలియజేసింది.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో నవీన్ కుమార్‌రెడ్డి విజయం

### నైతిక విజయం కాంగ్రెస్‌దే: మంత్రి జూపల్లి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి/హైదరాబాద్:** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసన మండలి నియోజకవర్గ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ నవీన్ కుమార్ రెడ్డి విజయం సాధించారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఆదివారంనాడు ఎమ్మెల్సీ కౌంటింగ్ జరిగింది. మొత్తం 1437 ఓట్లు పోల్ అవ్వగా, అందులో 21 చెల్లని ఓట్లు తీసివేయగా, మిగిలిన 1,416 ఓట్లు చెల్లినవిగా నిర్ధారించారు. అందులో 709 ఓట్లు కోటాగా నిర్ణయించి మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. వాటిలో బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డికి 762 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డికి 653 ఓట్లు , స్వతంత్ర అభ్యర్థి సుదర్శన్ గౌడ్ కు ఒక ఓటు వచ్చింది. గెలుపొందిన నవీన్ కుమార్‌రెడ్డికి రిటర్నింగ్ అధికారి జి.రవినాయక్ ఎన్నిక పత్రం అందచేశారు. కౌంటింగ్‌కు పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించారు. గతంలో టిఆర్ఎస్ తరఫున గెలిచిన ఈ స్థానం నుంచి ఎమ్మెల్సీగా కసిరెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.

**నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదే:** మంత్రి జూపల్లి

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. సచివాలయం మీడియా పాయింట్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. సాంకేతికంగా బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలిచారన్నారు. ఈ సందర్భంగా ఆయన నవీన్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ అభ్యర్థి కేవలం 111 ఓట్లతో గెలుపొందారని, మొత్తం 1,437 ఓట్లు పోలవగా




300 కు పైగా ఓట్లున్న కాంగ్రెస్ పార్టీ బలం 652 ఓట్లకు పెరిగిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్‌కు 763, కాంగ్రెస్‌కు 652 ఓట్లు వచ్చాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ, బిజెపి స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు పార్లమెంట్ ఎన్నికల ప్రజా తీర్పును చూసిన తర్వాత మాట్లడాలని హితవుపలికారు. మరో 48 గంటల్లో ఎవరు భూస్థాపితం అవుతారో తేలుతుందని పేర్కొన్నారు.

## ఆ ముగ్గురు మహిళలు

**(మొదటి పేజీ తరువాయి)**

లోక్ సభలో ఆమోదించడంలో అత్యంత కీలకమైన బాధ్యతను పోషించారని సిఎం కొనియాడారు. ఆనాడు బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్ లోక్‌సభలో ప్రతిపక్ష నాయకురాలిగా సంపూర్ణ సహకారం అందించారని, తెలంగాణ బిల్లు ఆమోదించటంలో, రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో తన సంపూర్ణ సహకారాన్ని అందించారని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ముగ్గురు మహిళా నేతలు చేసిన త్యాగాలు, అందించిన సహకారాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని సిఎం అన్నారు. తెలంగాణ నలుమూలల నుండి తరలివచ్చిన వేలాదిమంది సాక్షిగా సోనియాగాంధీకి, మీరా కుమారి, సుష్మాస్వరాజ్‌కు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, తెలంగాణ చరిత్ర పుటల్లో వారి త్యాగానికి, వారు తీసుకున్న గొప్ప నిర్ణయాలకు ప్రత్యేక స్థానం ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## భూజాలపైనే పాలన

**(మొదటి పేజీ తరువాయి)**

చేశారు. నూతన ఉద్యమ పంథాను ఆవిష్కరించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్రజల కోసం, ప్రజల హక్కుల కోసం పని చేయాలని, తెలంగాణ ప్రజల ప్రయోజనాల పరిరక్షణే బిఆర్ఎస్ ప్రథమ కర్తవ్యమన్నారు. అలాగే ముల్కీ నిబంధనల అంశం చాలా ఏళ్లు న్యాయపోరాటంగా మారిందని, ముల్కీ నిబంధనలు సమంజసమే అని సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తు చేశారు.

ఉమ్మడి ఎపిలో తెలంగాణ వారిని సిఎం కానియ్యలేదని, ఒక వేళ అయినా ఏదో ఒక గొడవ పెట్టి దించేసేవారన్నారు. వ్యూహం లేకపోవడం వల్లే 1969లో ఉద్యమం విఫలమైందని, 1999లోనే మలిదశ ఉద్యమం ప్రారంభమైందని వివరించారు. బిఆర్ఎస్ అంటే మహావృక్షమని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని, కొంత నైరాశ్యంలో ఉన్నప్పటికీ బస్సుయాత్రతో మళ్లీ అదే గర్జన కనిపించిందన్నారు. రాజకీయం నిరంతర ప్రవాహమని,అధికారంలో ఉంటేనే రాజకీయం కాదని, ప్రజల కోసం పనిచేయడమే మన కర్తవ్యమని చెప్పారు. త్వరలోనే బిఆర్ఎస్ వార్షికోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

**ఎగ్జిట్‌పోల్స్ ఒక గ్యాంబ్లింగ్ :**

ఎగ్జిట్‌పోల్ ఒక గ్యాంబ్లింగ్ అని, ఒక్కోటి ఒక్కోలా లెక్కలు చెబుతున్నాయని కెసిఆర్ అన్నారు. రాజకీయ ఫలితాలు వస్తుంటాయి పోతుంటాయి, గెలుపు, ఓటమి ఎలా ఉన్నా ప్రజాక్షేత్రంలో పని చేస్తూనే ఉండాలన్నారు. బిఆర్ఎస్‌కు 11 సీట్లు వచ్చినంత మాత్రాన పొంగిపోయేది లేదని,మూడు వచ్చినా కుంగిపోయేదిలేదని స్పష్టం చేశారు. సిఎం సొంత జిల్లా మహబూబ్‌నగర్ ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలిచిందన్నారు.

తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన కెటిఆర్

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు ఆవిష్కరించారు. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు.

## బానిసత్వాన్ని భరించదు

**(మొదటి పేజీ తరువాయి)**

స్కౌట్స్ అండ్ గైడ్స్, విద్యార్థులు కవాతు ద్వారా అందించిన గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు. వివిధ విభాగాల్లో ప్రతిభను కనబర్చిన పోలీస్, హోంగార్డ్, విపత్తుల నిర్వహణలో సేవలందించిన అధికారులు, సిబ్బందికి సిఎం రేవంత్‌రెడ్డి మెడల్స్ బహూకరించారు. ప్రముఖ కవి అందెశ్రీ రచించిన ''జయ జయహే తెలంగాణ గీతాన్ని'' ముఖ్యమంత్రి జాతికి అంకితం చేశారు.

సభనుద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'జై తెలంగాణ' నినాదంతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. నాలుగు కోట్ల ప్రజల హృదయాలు ఆనందంతో ఉప్పొంగే పర్వదినమన్నారు. రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నామన్నారు. స్వేచ్ఛ తెలంగాణ ప్రజల జీవనశైలిలో భాగమని, ప్రేమను పంచడం, పెత్తనాన్ని ప్రశ్నించడం మనస్తత్వమన్నారు. ఆకలినైనా భరిస్తాం కానీ, స్వేచ్ఛను హరిస్తే సహించబోమని స్పష్టం చేశారు. మహాకవి దాశరథి చెప్పినట్టు 'తెలంగాణ అమాయకపు నెరజాణే కానీ.. అన్యాయం జరిగితే తిరగబడే నైజం' కూడా మనకు ఉందన్నారు. తెలంగాణ జీవనశైలినే స్వేచ్ఛ అని, ఇక్కడి ప్రజలు బానిసత్వాన్ని భరించబొరన్నారు.

తెలంగాణ అంటేనే ధిక్కారం, తెలంగాణ అంటనే పోరాటమన్నారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో ధిక్కారం, పోరాటం ప్రతిబింబించాలని, వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలకు అనుగుణంగా రాష్ట్ర నూతన చిహ్నాన్ని రూపొందిస్తున్నామని సిఎం వెల్లడించారు. తెలంగాణ యువత కోరుకున్నట్లుగా టిఎస్ స్థానంలో టిజి ఏర్పాటు చేశామన్నారు.

**రాష్ట్ర ఆర్థిక పునరుజ్జీవనం సాధించడానికి కృషి**

రాష్ట్ర ఆర్థిక పునరుజ్జీవనం సాధించడం కోసం కృషి చేస్తున్నామని సిఎం తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసమై ఉందని, రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నదని వివరించారు. రాష్ట్ర సంపద పెంచి, పేదలకు పంచడానికి ఆర్థిక పునరుజ్జీవనం జరగాల్సిన అవసరం ఉన్నదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను నెరవేర్చిన ఆ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, యుపిఏ ఛైర్ పర్సన్ సోనియాగాంధీ, స్పీకర్ మీరా కుమార్, సుష్మస్వరాజ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**మూడు జోన్‌లుగా తెలంగాణ విభజన**

తెలంగాణలో మొదటిసారి ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జరుపుకుంటోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తోందన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రాన్ని మూడు జోన్‌లుగా విభజించనున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణ, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్ రోడ్డు ప్రాంతాన్ని సబ్ అర్బన్, రీజినల్ రింగ్ రోడ్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు గ్రామీణ తెలంగాణగా మూడు జోన్లుగా విభజిస్తున్నట్లు చెప్పారు. మూడు జోన్లలో అభివృద్ధి ప్రణాళికలను త్వరలో ప్రకటిస్తామన్నారు. తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి సాంస్కృతిక, ఆర్థిక పునరుజ్జీవనం కీలక అంశాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల స్వేచ్ఛపై దాడి జరిగిందని, సామాజిక న్యాయం మేడిపండు చందమైందన్నారు. ప్రజల సంపద గుప్పెడు మంది చేతుల్లోకి వెళ్లిందని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు విధ్వంసానికి గురయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోసం ఎన్నికైన ప్రజా ప్రభుత్వం జరుపుకుంటున్న మొదటి ఆవిర్భావ దినోత్సవమని రేవంత్ రెడ్డి అన్నారు.

**బిడ్డ ఇంట్లో శుభకార్యానికి తల్లికి హోదా కావాలా?**

తెలంగాణ ప్రదాత సోనియా గాంధీని ఈ ఉత్సవాలకు మంత్రివర్గం ఆహ్వానించిందని రేవంత్ రెడ్డి చెప్పారు. ఏ హోదాలో సోనియాగాంధీని ఆహ్వానించారని కొందరు అడుగుతున్నారని, బిడ్డ ఇంట్లో శుభకార్యానికి తల్లికి హోదా కావాలా? అని ప్రశ్నించారు. తల్లిని ఆహ్వానించేందుకు బిడ్డకు ఒకరి అనుమతి అవసరమా? ఏ హోదాలో, ఏ పదవిలో ఉన్నారని మహాత్మాగాంధీని జాతిపితగా గుర్తించుకున్నామని, తెలంగాణ చరిత్ర ఉన్నంతవరకూ ఈ సమాజం సోనియా గాంధీని తల్లిగానే గౌరవిస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డతో సోనియాగాంధీది రాజకీయ బంధం కాదని, తెలంగాణతో సోనియాగాంధీకి ఉన్నది పేగు బంధం అని అన్నారు.

**రాష్ట్ర గీతంగా 'జయ జయహే తెలంగాణ'**

తెలంగాణ ఏర్పడి పదేళ్లయినా రాష్ట్ర గీతం లేదని, ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర గీతంగా ఉండాలని అంతా అనుకున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర అధికారికంగా గీతంగా సగర్వంగా ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. జాతి చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉండేది చిహ్నంలోనే అని అన్నారు. సగటు గ్రామీణ మహిళా రూపమే తెలంగాణ తల్లి రూపంగా ఉండాలని, తెలంగాణ తల్లి కష్టజీవి, కరుణామూర్తి ఈ రూపురేఖలతో తెలంగాణ తల్లి రూపానికి పునరుజ్జీవనం ఉండాలన్నారు.

**పాలకులం కాదు సేవకులం..**

ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేర్చడంలో ఎక్కడ ఉన్నామనేది సమీక్షించుకోవాల్సిన సందర్భమిదని రేవంత్ రెడ్డి అన్నారు. దానికంటే ముందు దశాబ్దిఉత్సవం ఒక మైలురాయిగా అభివర్ణించారు. తాము పాలకులం కాదని, సేవకులం అని నిరూపించామన్నారు. ప్రగతిభవన్ మహాత్మా జ్యోతిబాపూలే భవన్‌గా పేరుమార్చి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. జ్యోతిబాపూలే భవన్‌లో మంగళ, శుక్రవారాల్లో, సచివాలయాల్లోకి సామాన్యుడు రాగలిగే పరిస్థితి తీసుకొచ్చామని, ఇందిరాపార్కు వద్ద ధర్నాకు అనుమతి, మీడియాకు స్వేచ్ఛను కల్పించామని, ప్రతిపక్షానికి గౌరవం ఇచ్చామని తెలిపారు. తమ నిర్ణయాలను, లోటుపాట్ల సమీక్షకు అవకాశమిస్తున్నామని, తప్పులు జరిగితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.

అధికారం రాగానే ఆడపడుచులకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.10లక్షలకు పెంచుతూ అమల్లోకి తెచ్చామని సిఎం తెలిపారు.

**అమరవీరులకు సిఎం రేవంత్‌రెడ్డి ఘన నివాళి**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఆదివారం గన్‌పార్క్ అమరవీరుల స్తూపం వద్ద పుష్ప గుచ్ఛాలు సమర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్న ప్రభాకర్, దామోదర రాజనర్సింహా, జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమరులకు నివాళ్లు అర్పించారు.

## అమరులకు నివాళి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం నిరంతరం పాటుపడుతుందని సంఘం వ్యవస్థాపకులు పిడమర్తి రవి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థల సాధనకు కృషి చేస్తామని, ఇందుకు తెలంగాణ ఉద్యమకారుల సంఘం అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేసినట్టు పిడమర్తి రవి ఆదివారం ప్రకటించారు. అడ్‌హక్ కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ గౌడ్ , ఎండి రహీం, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ గజ్జల మల్లేష్, ఎండి పాషా, సుప్పరి కుమార్, కుమార్ సాగర్ ,కిరణ్ గౌడ్ ,సందీప్ ,ఇన్నూరు ఉపేందర్, భూక్య రామ్ నాయక్, రమేష్ గౌడ్, రామచంద్ర యాదవ్, దిలీప్ ,బీసగొని శ్రీనివాస్ గౌడ్ ,ప్రగతి భూపాల్ తదితరులతో కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం పిడమర్తి రవి గన్‌పార్క్ వద్ద ఉన్న తెలంగాణ అమరుల స్థూపం వద్ద అమరులకు నివాళ్లు అర్పించారు.

## ఘరానా మోసం..
## ఆర్‌టిసికి రూ.20 కోట్లు కుచ్చు టోపి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రకటనల పేరుతో ఆర్‌టిసికి రూ.20 కోట్ల పంగనామాలు పెట్టిన ఒక యాడ్ ఏజెన్సీ ఉదంతం తాజాగా వెలుగు చూసింది. అధికారులు ఈ విషయం గ్రహించెలోపే యాడ్ ఎజెన్సీ నిర్వహిస్తున్న దంపతులు పరారయ్యారు. జూబ్లీబస్ స్టేషన్‌లో చోటుచేసుకున్న ఈ కుంభకోణానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.హిమాయత్‌నగర్‌కు చెందిన చేబ్రోలు మృదుల, సునీల్ దంపతులు. వీరు 'గో రూరల్ ఇండియా' అనే యాడ్ ఎజెన్సీని నిర్వహిస్తున్నారు. ఈ యాడ్ ఎజెన్సీకి చేబ్రోలు మృదుల ప్రొప్రైటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుండగా టిఎస్‌ఆర్‌టిసి జూలై 10, 2015నాడు బస్సులపై ప్రకటనలను ప్రదర్శించడానికి ప్రాంతాల వారిగా ప్రకటనల కాంట్రాక్ట్ నియామకానికి టెండర్లను ఆహ్వానిస్తూ దిన పత్రికలలో ప్రకటన జారీ చేసింది. ఈ కమర్షియల్ టెండర్లలో ప్రతి బస్సుకు ప్రకటనల నిమిత్తం ప్రతి నెల రూ.3276 చొప్పున చెల్లించేందుకు టెండర్‌ను గో రూరల్ ఇండియా యాడ్ ఎజెన్సీ దక్కించుకుంది. జూబ్లీబస్ స్టేషన్‌ను నడిచే ఆర్‌టిసికి చెందిన బస్సులతో పాటు.. అద్దె బస్సులపై ఈ యాడ్ ఎజెన్సీకి ప్రకటనల హక్కు దక్కింది. ఆ తరువాత ఆర్‌టిసి బస్సులపై ఆయా కంపెనీలు, సినిమా ప్రకటనలను సదరు యాడ్ ఎజెన్సీ ముద్రించింది. ప్రకటనలు ఇచ్చి న ఆయా కంపెనీలు ప్రకటనలకు అయ్యే ఖర్చును గో రూరల్ ఇండియా యాడ్ ఎజెన్సీ ప్రొప్రైటర్ అయిన చేబ్రోలు మృదులకు చెల్లించారు. ఇలా ఈ యాడ్ ఎజెన్సీ ఐదు సంవత్సరాల వరకు ప్రకటనలు ఇచ్చిన వారి నుంచి డబ్బులు వసూలు చేసింది. కానీ ఆ డబ్బులను సదరు యాడ్ ఎజెన్సీ ఆర్‌టిసికి మాత్రం చెల్లించలేదు. ఇలా ఆర్‌టిసి బస్సులపై గో రూరల్ ఇండియా సెప్టెంబర్ 12, 2015 నుంచి సెప్టెంబర్ 11, 2020 వరకు ప్రకటలను గు మ్మరించి డబ్బులు వసూలు చేసుకుంది. అప్పటికే వీరు ఆర్‌టిసికి గో రూరల్ ఇండియా బకాయి రూ.10,97,38,359, లైసెన్స్ రుసుము కింద మరో రూ.8,69,26,209 మరియు పొడిగించిన వ్యవధికి సంబంధించి మరో రూ.2,69,12,180 ఆర్‌టిసికి బాకీ పడ్డారు. సుమారు రూ.20 కోట్ల బ కాయి డబ్బులు వెంటనే చెల్లించాలని ఆర్‌టిసి అధికారులు గో రూరల్ ఇండియాకు పలుమార్లు విజ్ఞప్తి చేయగా ఆ సంస్థకు చెందిన సునీల్ ఆర్‌టిసి కార్పొరేషన్ పేరుపై రూ.5లోల చెక్కు ఇచ్చాడు. ఇదికాస్తా చెక్‌బౌన్స్ అ య్యింది. పలుమార్లు సదరు యాడ్ ఏజెన్సీ నిర్వాహకులను సంప్రదించాలని ఆర్‌టిసి అధికారులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. టిఎస్ ఆర్‌టిసిని మో సం చేయాలనే దురుద్దేశంతో, టెర్రలో పాల్గొని, అత్యధిక బిడ్డర్‌గా కాంట్రాక్ట్ పెందారు. బస్సులపై వేసిన ప్రకటనలపై వచ్చిన డబ్బును గో రూరల్ ఇండి యా తీసుకుని ఆర్‌టిసికి కట్టాల్సిన టెండర్ అమౌంట్ కట్టలేదని తేలింది. ఆర్‌టిసిని మోసం చేయడానికి మృదుల, సునీల్ దంపతులు కుట్రకు పాల్పడినట్లు గ్రహించారు. ఈ మేరకు జూబ్లీబస్ స్టేషన్ ఆర్‌టిసి అధికారి ఎం.భాస్కర్‌రెడ్డి హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సదరు మోసానికి పాల్పడిన దంపతులు పరారీలో ఉన్నారు.

## సేల్స్‌మన్ చేతివాటం..



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఫ్యాన్‌లు సరఫరా చేసే కంపెనీలో సేల్స్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఒక వ్యక్తి రూ.75 లక్షల చేతివాటం ప్రదర్శించి పారిపోయిన ఉదంతం ఇది. సదరు కంపెనీకి యాజమాన్యం ఫిర్యాదు మేరకు సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నా యి. సికింద్రాబాద్ కార్ఖానకు చెందిన రాహుల్‌జైన్ హైదర్‌బస్తీలో 'పిఎస్‌ఆర్ ఎలక్ట్రిక్ ఎల్‌ఎల్‌పి' కంపెనీ పేరుతో స్విచ్ గేర్లు, వైర్లు, ఫ్యాన్‌లను హోల్‌సెల్ వ్యా పారం నిర్వహిస్తున్నాడు. ఇతని కంపెనీలో ముఖేష్‌కుమార్ సింగ్ 2021 నుంచి సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నాడు. కంపెనీకి కస్టమర్ల ఇచ్చే ఆర్డర్‌లను ఇతగాడు డెలివరీ చేస్తాడు. బిల్లులు మాత్రం 60 రోజులలో వసూలు చే సి కంపెనీకి చెల్లిస్తాడు. అయితే ఆయా జిల్లాలు, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలకు కంపెనీ నుంచి డెలివరీ అయిన సామాగ్రికి సంబంధించిన బి ల్లులను ఇతగాడు వసూలు చేసుకుని సొంతానికి వాడేసుకున్నాడు. సమయానికి బిల్లులు రాకపోవడంతో యజమాని రాహుల్‌జైన్ వాకబ్ చేశాడు. వస్తువులు సరఫరా అయిన ఆయా కస్టమర్లకు ఫోన్ చేయగా తాము బిల్లులను ముఖేష్‌కుమార్‌సింగ్ ఇచ్చామని చెప్పారు. ఈ విషయం తెలియగానే కంపెనీలో పనిచేస్తున్న ముఖేష్‌కుమార్ సింగ్ పరారయ్యాడు. ఈ మేరకు కంపెనీ యాజమాని సిసిఎస్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముగిసిన టెట్ పరీక్షలు

**82.5 శాతం హాజరు**

**ఈనెల 12న ఫలితాలు**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** టిజి టెట్ పరీక్షలు ఆదివారంతో ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా 82.58 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ నెల 12న ఫలితాలను వెల్లడించనున్నారు. మార్చి 15న టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేయగా, మార్చి 27 నుంచి ఏప్రిల్ 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు. మే 20 నుంచి 22 వరకు, మే 24 నుంచి 28 వరకు, అలాగే ఆదివారంతో టెట్ పరీక్షలు ముగిశాయి. ఒక ఆదివారం రోజు జరిగిన పరీక్షలో 86.03 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా 2,86,381 మంది దరఖాస్తు చేసుకోగా, ఇందులో 2,36,487 మంది పరీక్షకు హాజరయ్యారు.



దాశథి కృష్ణమా చార్యులు | సురవరం ప్రతాపరెడ్డి | రావి నారాయణ రెడ్డి | బద్దం ఎల్లారెడ్డి | మఖ్దూం మొహిమొద్దీన్ | కాళోజీ నారాయణ రావు | గద్దర్ | చంద్ర రాజేశ్వరరావు | ప్రొఫెసర్ జయశంకర్ | పుచ్చలపల్లి సుందరయ్య

## తెలంగాణ నిర్మాణానికి రాళ్ళెత్తిన
# త్యాగధనులెవ్వరు ?



కూనంనేని సాంబశివరావు,
ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

**నా** తెలంగాణ
''కోటి తెలుగుల బంగారు కొండ క్రింద
పరుచుకున్నట్టి సరస్సు లోపల వసించి
ప్రొద్దుపొద్దున అందాల పూవులు పూయు
నా తెలంగాణ కమ్మాతవల్లి
వెయ్యి స్థంభాల గుడి నుండి చేయి సాచి
ఎల్లోర గృహలందు పల్లవించి
శిల్పిఉలి ముక్కులో వికసించినట్టి
నా తెలంగాణ, కోటి పుణ్యాల జాణ
మూగబోయిన కోటి తమ్ముల గళాల
పాట పలికించి కవితా జన్మము గూర్చి
నా కలానికి బలమిచ్చి నడిపినటిలు
నా తెలంగాణ కోటి రతనాల వీణ''

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో దాశరథి పై పలుకులను స్మరించుకుందాం. తెలంగాణ పుట్టుక చరిత్ర మననం చేసుకుందాం. తెలంగాణ నిర్మాణం ఒక్క రోజులోనో, ఒక్క సంవత్సరంలోనో జరుగలేదు. వందల సంవత్సరాల చరిత్ర, కోట్లాది మంది శ్రమ జీవుల చెమటతో, వేల మంది వీరుల రక్త ధారలతో, బలి దానాలతో, కవులు, కళాకారుల, సామాజిక ఉద్యమకారుల మేధస్సుతో బీజాలు వేసుకున్న ఆనాటి తెలంగాణ, నేటి ఆధునిక తెలంగాణగా రూపు దిద్దుకుంది. బమ్మెర పోతన, పాల్కురికి సోమనాథుడు, గోన బుద్ధారెడ్డి, దాశరథి సోదరులు, కాళోజీ, గద్దర్‌లు తెలంగాణ భాషకు, యాసకు సొగసులద్దిన కలం యోధులు. తెలంగాణ ప్రథమ వైతాళికులు సురవరం ప్రతాపరెడ్డి, నవ వైతాళికుడు ప్రొఫెసర్ జయశంకర్‌లు తెలంగాణకు వన్నె తెచ్చినవారు. ఒక్కమాటలో చెప్పాలంటే తెలంగాణాకు వున్న విశిష్టత గొంగళి భూజాన వేసుకొని డప్పు కొట్టడమైన, కాలుకు గజ్జెకట్టి చిందువేయడమైన, గొల్ల సుద్దులైన, జానపదాలైన, జంగం కథలైన, జమిడిక కథలైన, పైకాని పాటలైన తెలంగాణ భాషా, యాషా ఏమైనా కానీ అది ఏ రాష్ట్రం పోటీ పడలేని విశిష్టత తెలంగాణాది.

తెలంగాణాయే తెలుగు

కర్నూలు జిల్లాలో శ్రీశైలం, తూర్పు గోదావరి జిల్లాలోని ద్రాక్షారామం, కరీంనగర్ జిల్లాలోని కాళేశ్వరం అనే మూడు శివలింగ క్షేత్రాల మధ్య నెలకొన్న త్రిలింగదేశమే తెలంగాణగా చరిత్ర లో పిలవబడింది. ఈ తెలంగాణ నుంచే ''తెలుగు'' అనే పదం జనియించింది. శాతవాహనులు, కాకతీయులు, మహ్మదీయులు, కోస్తా, రాయలసీమ ప్రాంతాలు ఒకనాడు త్రిలింగ దేశంలోనే ఉండేవన్నది చారిత్రక సత్యం. విభిన్న భాషలు సంస్కృతుల కలయిక తెలంగాణ. విశ్వమానవుల విశ్వవేదిక హైదరాబాద్. ''సౌత్ ఆఫ్ నార్త్ మరియు నార్త్ ఆఫ్ సౌత్''గా ఘనతకెక్కిన విశ్వనగరం మన భాగ్యనగరం. గంగ, జమున తెహజీబుల సంస్కృతితో కూడిన ప్రజాదేవాలయం మన తెలంగాణ.

పోరాటాల మోదుగుపువ్వులు తెలంగాణ

కదనాన శత్రువుల కుత్తుకలకవలీల నుత్తరించిన బలోన్మత్తులేలిన నేల వీరులకు కాణాచిరా! తెలంగాణ ధీరులకు మొగసాలరా!... అంటూ రావెల్లి వెంకట చిన రామారావు పేర్కొన్న విధంగా తెలంగాణ పేరు విన్నా, తెలంగాణ గడ్డ మీద నడయాడినా వీర గాథలతో కూడిన పవిత్ర భావనతో మనసు పులకించే తల్లి తెలంగాణ. అనేక మంది వీరులనుగన్న వీర మాత, ప్రతి చెట్టూ, పుట్టా, ప్రతి గడ్డా వీరుల గాథలను వినిపిస్తాయి. అస్థిత్వం కోసం ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు, మరెన్నో వేల వేల బలిదానాలు చేసిన ఘన చరిత ఈ మట్టిది. పనిలో, పోరాటంలో ఆడా మగ భేదం లేని గడ్డ మన తెలంగాణ. కత్తి పట్టినా, కదం తొక్కినా పురుషులకు మహిళలు సరిసాటి అని చరిత్ర నిరూపిస్తోంది. కాకతీయ రాజ్యంలో రాణి రుద్రమ దేవీ అంతర్గత శత్రువులతోనైనా, చోరులైనా, ఎవరైన కదనరంగంలో కదంతొక్కిన రాణి. భూమి కోసం, భూమి పుత్రుల హక్కు కోసం కల్లాకపటం తెలియని తమ జాతి కోసం పోరు సల్పి ప్రాణాలు అర్పించి దేవతలై కోట్లాది మందితో పూజలు అందుకుంటున్న వీర వనితలు సమ్మక్క సారలమ్మ లు పుట్టిన గడ్డ తెలంగాణ. ఫ్యూడల్ దొరలకు తలెత్తి ఎదురు నిలిచిన వీరవనిత చాకలి అయిలమ్మ తెలంగాణ బిడ్డే. జల్ జమీన్ నినాదంతో పోరుకు ఊపిరి లూదిన వీర పుత్రుడు కొమురం భీమ్ కు జన్మనిచ్చిన వీరమాత తెలంగాణ. తెలంగాణ వీరత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గండరగండుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య.

మహత్తర తెలంగాణ సాయుధ పోరాటం

తెలంగాణకు పర్యాయపదం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. తన గడ్డ కోసం, తన పుట్టిన భూమి కోసం, భుక్తి కోసం, తన బతుకును బతికించుకునేందుకు వెట్టి చాకిరి విముక్తి కోసం, బానిస సంకెళ్ళు తెంచుకునేందుకు మట్టిమనుషులు నడిపిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ విప్లవాల చరిత్రకే మకుటాయమానం. ఆ పోరాటానికి నాయకత్వం వహించిన రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్, చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్యలు చిరస్మరణీయులు. అన్యాయ, అక్రమాలపై నిరంకుశ దోపిడీపై, పోరు సలిపి తొలి అమరుడుగా నిలిచిన బందగీ, ముష్కరులైన రజాకారుల క్రూర దాడిలో హతమైన కలం యోధుడు షోయబుల్లాఖాన్, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలో ఒకరైన మఖ్దూం ముస్లింలే కావడం తెలంగాణ చరిత్రకే గర్వకారణం. ఆనాటి వీర తెలంగాణ పోరాటంలో నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు చిందించిన రక్తతర్పణతో ఈ నేల పునీతమైంది. ఈనాటి పోరు తెలంగాణలో 1200 మంది విద్యార్థి యువకుల బలి దానంతో తెలంగాణ రాష్ట్రం సాక్షాత్కారమైంది. ఆనాటి వీర తెలంగాణ పోరాటంలోనూ, ఈనాటి ప్రత్యేక రాష్ట్ర సాధన పోరు తెలంగాణ ఉద్యమంలోనూ కమ్యూనిస్టుల పాత్ర చరిత్ర లో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది.

1948 సెప్టెంబర్ 17 న తొలిసారిగా తెలంగాణకు స్వాతంత్ర్యం ప్రకటించబడింది. ఆ తదుపరి1956 లో తెలంగాణకు రక్షణలతో కూడిన పెద్ద మనుషుల ఒప్పందం జరిగి సమైక్య ఆంధ్రప్రదేశ్ అవతరించింది. కానీ పెద్ద మనుషుల ఒప్పందం ఆదిలోనే ఉల్లంఘనకు గురైంది. అన్యాయం జరిగింది. తదుపరి అనేక ఉద్యమాలు జరిగాయి. అంతిమంగా 2014 జూన్ 2 న తెలంగాణ ప్రజల స్వరాష్ట్రం సాధించుకోవడం జరిగింది.

ఘనమైన పాత్ర పోషించిన కమ్యూనిస్టు పార్టీ

విశాలాంధ్రను కోరిన సిపిఐ స్థితప్రజ్ఞతతో, వాస్తవ ధకృథంతో తెలంగాణ రాష్ట్రం కొరకు తీర్మానం చేసిన మొదటి జాతీయ పార్టీ. తెలంగాణ సాధనలో సిపిఐ జాతీయ నాయకులైన ఎ.బి.బర్ధన్, గురుదాస్ దాస్ గుప్తా, సుధాకర్ రెడ్డి, కె.నారాయణ, డి. రాజాల చొరవ కృషి అమోఘం. ఆనాడు ఎంఎల్‌ఏగా కూనంనేని సాంబశివరావు (వ్యాసరచయిత) తెలంగాణ ఆస్తి బయ్యారం గనులను కాపాడేందుకు శాసనసభలో, బయట విస్తత పోరాటం చేయడం జరిగింది. ఉద్యమ ప్రభావం లేదనుకున్న ఖమ్మం జిల్లాలో 600 కిలోమీటర్ల పాదయాత్ర వేలాదిమందితో నిర్వహించడం, జైలులో ఉండి కూడా తెలంగాణ సాధన కొరకు 6 రోజులు ఆమరణ నిరాహార దీక్ష నిర్వహించడం వెనుక కమ్యూనిస్ట్ పార్టీ పాత్ర ఉండడమే కాక తెలంగాణ రాష్ట్ర పాత్రలో తన వంతు పాత్రను నిర్వహించడం జరిగింది. ఇక విద్యార్థి, యువజన నాయకులు స్టాలిన్ వలీ ఉల్లా ఖాద్రీలు సైతం తెలంగాణ ఉద్యమ రణక్షేత్రాలైన ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలలో విజృంభించారు. వారిపై వందకు పైగా కేసులు పెట్టారంటే వారి పోరాటపటిమనుకు అర్థం చేసుకోవచ్చు.






మాయమైన తెలంగాణం

సాధించుకున్న తెలంగాణలో పది సంవత్సరాల కాలంలో ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉద్యమం ద్వారా ఏర్పడిన తెలంగాణలో ఉద్యమ స్ఫూర్తి కోల్పోయిన పరిస్థితికి నెట్టబడ్డాం. ఉద్యమంతో ఏర్పడిన రాష్ట్రంలో మిగిలిన రాష్ట్రాల భిన్నమైన పరిపాలన కనబడాలి. అది లేకపోగా రాజకీయ మోసాలు, కుట్రలు, కుతంత్రాలు, నిర్బంధాలు పదేళ్ళ కాలంలో చూశాం. ధిక్కారస్వరమైన తెలంగాణలో నోరు నొక్కివేయబడి మూగ తెలంగాణగా మార్చడం అర్థం కాని వైరుధ్యం. యాస, భాష, అమాయకత్వం, తిరుగుబాటు, పౌరుషం, పరాక్రమం, నిజాయితీల్లో తెలంగాణ ప్రత్యేకతను సంతరించుకుంది. అటువంటి పవిత్రమైన గడ్డను 10 సంవత్సరాలు తమ స్వార్థంతో పాలకులు తూట్లు పొడిచారు. మరోవైపు బిజెపి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయక నిట్టనిలువున మోసం చేసింది.

దశాబ్ది ఉత్సవాల సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా సిరులు కురిపించే తెలంగాణను ప్రజల తెలంగాణగా మార్చుకుందాం. దేశానికి ఆదర్శంగా తెలంగాణ పునర్‌నిర్మాణం చేసుకుందాం. కుట్రలు, కుహనా ఆలోచనలకు తావులేని, స్వేచ్ఛ, సమానత్వ, స్వాతంత్ర్యాలు విలసిల్లే, వికసించే కోట్లాది మంది భావాల కాణాచిగా మలుచుకుందాం.







## హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా
# ప్రకటిస్తే తీవ్ర ప్రతిఘటన

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇటి నరసింహ్ హెచ్చరిక**

**ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు**

**జాతీయ జండాను ఎగురవేసిన సిపిఐ సీనియర్ నాయకురాలు ప్రేమ్ పావని**



**ప్రజాపక్షం / హైదరాబాద్:** అరవై ఏళ్లుగా అనేక అలుపెరగని పోరాటాలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దెబ్బ తీసే విధంగా హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ హెచ్చరించారు. రాష్ట్రానికి ఆదాయాన్ని ఇచ్చే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటిస్తే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు ఆర్థికంగా, సామాజికంగా, అభివృద్ధిపరంగా దెబ్బతింటాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి అధ్యక్షత వహించగా, ఈ.టి.నరసింహ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిపిఐ నాయకురాలు పి.ప్రేమ్ పావని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ.టి.నరసింహ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం దశాబ్దకాల పాలనలో తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరలేదని, ప్రజా స్వామ్యాన్ని కాలరాసిందని, కనిపించకుండా నియంతృత్వ పాలన కొనసాగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి తెలంగాణ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ, హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. అలాంటి కుటిల ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ప్రజలు బిజెపిని భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నేరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై వత్తడి తీసుకువస్తామని, ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందని ఈ.టి. నరసింహ తెలిపారు. పి.ప్రేమ్ పావని మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, నాటి పోరాటయోధుల ఆశయాలను నెరవేర్చే విధంగా, సాంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఉండాలని కోరారు. ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్, కార్యవర్గ సభ్యులు నిర్లేకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్, నేతలు షంషుద్దీన్, గ్యార నరేష్, ఒమర్ ఖాన్, సిహెచ్.జంగయ్య, ఎస్‌కె.లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో భారీ వర్షాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్** : రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. అయితే నైరుతి రుతుపవనాలు ఏపిలోకి ప్రవేశించాయి. మే 30వ తేదీన కేరళను తాకిన రుతుపవనాలు కర్ణాటక మీదుగా, ఆదివారం రాయలసీమలోకి విస్తరించాయి.

**ఒక్కసారిగా మారిన వాతావరణం:** హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది. ఆసిఫాబాద్, మందమర్రి, ధర్మపురి, కమలాపూర్, కరీంనగర్, చెన్నూరు, పెద్దపల్లి, సిర్పూర్, కాగజ్ నగర్, షాద్‌నగర్, మోత్కూరు, భువనగిరిలోనూ వర్షం కురిసింది. బజార్ హత్నూర్, ఇచ్చోడ, నేరడిగొండ తదితర మండలాల్లో వర్షం కురిసింది. మంచిర్యాల జిల్లాలో ఒక్క సారిగా వాతావరణం మారింది. పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. మధ్యాహ్నం దాకా భానుడు ప్రతాపం చూపించాడు. సాయంత్రం వరకు మొత్తం చల్లబడింది. అకాశం మేఘావృతమైంది. వర్ష సూచన కనిపిస్తోంది. భాగ్యనగరాన్ని కారుమబ్బులు కమ్మేశాయి. నల్లటి దట్టమైన మేఘాలు నగర వ్యాప్తంగా ముసురుకున్నాయి. ఈ నేపథ్యంలోనే వాతావరణ శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన చేసింది. నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. పలుచోట్ల మేఘాలు కమ్మేసి వర్షం కురిసింది. మల్కాజిగిరి, నేరేడ్‌మెంట్, ఉప్పల్, రామంతాపూర్, చిలుకానగర్,మేడిపల్లి, బోడుప్పల్, ఫీర్జాదిగూడ ప్రాంతాల్లో వర్షం కురిసింది.

# సాహితీ విహారి

## తెలంగాణ ఉద్యమానికి పాటే

# ఆయుధం.. ఇంధనం

'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగాణమా..' అంటూ గద్దర్ నోట జాలు వారిన పాట పోరాట భావాలకు రెక్కలు తొడిగింది. తెలంగాణ ఉద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించింది. 'మా నీళ్ళు మాకేనని కత్తుల కోలాటమా.. కన్నీటి గానమా', 'మా భూములు మకేనని మరల బడ్డ గానమ.. తిరగ బడ్డ రాగమా' అని దశాబ్దాలపాటు తెలంగాణలో నెలకొన్న దుస్థితిని వివరించింది. 'విడిపోయిన బంధమా.. చెదిరిపోయిన స్నేహమా' అంటూ ఆంధ్రులతో కలిసి బతకలేమని తేల్చిచెప్పింది. 'పుడితొక్కటి సత్తెరెండు రాజిగ ఓరి రాజిగ.. ఎత్తుర తెలంగాణ జెండ రాజిగ ఓరి రాజిగ' అన్న గూడ అంజయ్య పాట విప్లవాల బాట నడిచేందుకు ఊతమైంది. 'సేను వాయె.. సెలక వాయె.. బతుకు వాయె.. మెతుకు వాయె..' అని ఆంధ్ర వలసపాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటింది. 'యాసవాయె.. భాష వాయె.. పండుగపబ్బాలు వాయె..' అంటూ ఆంధ్ర ప్రాంత సాంస్కృతిక పెత్తందారీ తీరును కళ్లకుకట్టింది. 'సింగరేణి సిరులువాయె.. రామగుండ మెలుగువాయె..' అని దోపిడీని ఎండగట్టింది. 'సదువుకున్న కొలువు లేదు... ప్రమోషన్ల పేరులేదు.. అరె నీళ్లు దోసి.. నిధులు దోసి.. వాడు నింద ముంచి ముండ మోపె రాజిగ ఒరి రాజిగ' అంటూ ప్రజా కళాకారులు గజ్జ కట్టి, చిందులేసి, పాడిన ఈ పాట లక్షలాది గుండెల్లో ఉద్యమ కాంక్షను, పోరాట జ్వాలను ప్రజ్వలింప చేసింది. నిజానికి, కల్లోల కలహాల సమాజాలు.. ఆధిపత్య భావజాలాలు.. అన్యాయాల, అక్రమాల ధోరణులు పెరిగిన ప్రతిసారీ ఉద్యమం పుట్టుకొస్తుంది. ఆ ఉద్యమానికి ఊపిరిలూదే ప్రధాన శక్తిగా పాట ఆవిర్భవిస్తుంది. ప్రజల కలలను, ఆకాంక్షలను ప్రతిబింబిస్తుంది. వారిలో ధిక్కారతత్వాన్ని రగిలిస్తుంది. స్ఫూర్తిదాయకమైన మార్గదర్శకం చేస్తుంది. ప్రజా ఉద్యమ పాటల్లోని ప్రతి పదం బాధితులను తట్టిలేపుతుంది. ఒక తాటి పైకి చేరుస్తుంది. పౌర హక్కుల నుంచి మహిళా శక్తి వరకు, ప్రతి పోరాటానికీ పాటలు ఆజ్యం పోశాయి. న్యాయం కోసం నిలబడ్డాయి. శాంతిని ఆకాంక్షించాయి. ఒక సందేశం బలంగా ప్రజల్లోకి వెళ్లాలన్నా... ఒక పోరాటంతో ప్రజలు మమేకం కావాలన్నా పాటలను మించిన మార్గం లేదు. పాటలు చావులేని నిజాలతో, అబద్ధాలను బహిర్గతం చేస్తాయి. పాటలు ఆశలు నింపుతాయి. ఓదార్పునిస్తాయి. పోరాట శక్తిని ప్రసాదిస్తాయి. హృదయాంతరాలను కదిలిస్తాయి. ఎంతటి బలవంతుడినైనా ఢీకొనే ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. ఒక పాట కొన్ని వేలు, లక్షల గొంతుక... హదయాల స్పందన... ఆశాజ్యోతి... నిరంతరం జ్వలించే కాంతి.. క్రాంతి. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం వెనుక ఒక ఉద్యమం ఉంది. అలుపులేని పోరాటం ఉంది. సార్థకతను కోరుకున్న కల ఉంది. ఈ లక్షణాలను రగిలించే ఇంధనంలా 'పాట' ఉంది. పొలాల్లో, కర్మాగారాల్లో చెమట చుక్కలు చిందించేవారే, పోరు బాట పట్టడానికి సూర్ఫిదాయకంగా నిలిచింది. ఎంతో మంది రచయితలు.. మరెందరో గాయనీగాయకులు... అందరినీ ఒకటి చేసిన చైతన్యమే పాట. అణచివేతకు గురైన ప్రతి ఒక్కరినీ తట్టిలేపిన ఉదాత్త శక్తే పాట. అన్యాయాన్ని ఎదిరించి, అణచివేతను ధిక్కరించి, బతుకు విలువను వివరించింది. స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం సామాన్యుడిని పోరుబాటను పట్టించింది. ఒక పాట ప్రజలను ఎంతలా ఉర్రూతలూగిస్తుందో, అంతకు రెట్టింపు స్థాయిలో పోరాటాలకు ప్రేరణనిస్తుంది. పాట ఒక



శక్తివంతమైన ఆయుధం. ప్రజలకు బలాన్ని, ధైర్యాన్ని, స్ఫూర్తిని ఇచ్చే కేతనం. పాటలతోనే తెలంగాణ ప్రజల ఆకాంక్ష గొంతుకలు నలు దిశలా వినిపించాయి. స్వేచ్ఛకై నినదించాయి. తెలంగాణ ప్రజలది అస్తిత్వ పోరాటం.. హక్కుల కోసం ఆరాటం.. బానిసత్వం నుంచి విముక్తి దిశగా ప్రయాణం. అవమానాలకు, అవహేళనలకు ప్రజలు ఇచ్చిన సమాధానం. ప్రతి తెలంగాణ పౌరుడు ఒక వీరుడై.. శూరుడై.. త్యాగాల ధీరుడై పోరుబాట పట్టడంలో పాటల పాత్ర అనిర్వచనీయం. నందిని సిధారెడ్డి 'నాగేటి సాల్లల్ల నా తెలంగాణ.. నా తెలంగాణ' అని ఎలుగెత్తి చాటారు. 'పారేటి నీల్లల్ల పానాదులల.. పూసేటి పూవుల్ల పూనాసలలా.. కొంగు సాపిననేల నా తెలంగాణ, నా తెలంగాణ... పాలుతాపిన తల్లి నా తెలంగాణ, నా తెలంగాణ' అని ఈ నేల గొప్పతనాన్ని, అణువణువునా వ్యాపించిన ఈ గాలి కమ్మదనాన్ని ఆవిష్కరించినప్పుడు పొంగిపోని గుండెలే, 'ఆరుగాలం చెమట నా తెలంగాణ, నా తెలంగాణ..ఆకలి దప్పుల మంట నా తెలంగాణ, నా తెలంగాణ' అనే చరణాలు విన్నప్పుడు రగిలిపోయాయి. దోపిడీకి వ్యతిరేకంగా అడుగులను కదిలించాయి. 'ఊరుగాచే తల్లి ఉరిమీదుడంగా.. బువ్వలేని తల్లి బోనమొండింది... సేనుకొచ్చిన పురుగు సెరిగి పోసిందా' అంటూ తెలంగాణ ముఖ చిత్రాన్ని వివరించినప్పుడు ప్రతి తెలంగాణ బిడ్డ ఆవేదనతో చలించిపోయాడు. ఆంధ్ర పాలకుల దోపిడిపై దండెత్తడానికి సిద్ధమయ్యాడు. త్యాగాల బాటను ముద్దాడాడు.

'కళలకే పుట్టుక నా తెలంగాణ, నా తెలంగాణ.. పాటగాచిన పట్టు నా తెలంగాణ, నా తెలంగాణ' అనుకుంటూ, గత వైభవాన్ని కాపాడుకోవడానికి కదన రంగంలోకి దూకాడు. 'రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా... రక్త బంధం విలువ నీకు తెలియదురా, నుదుటి రాతలు రాసే ఓ దేవ దేవా.. తల్లి మనసేమిటో నీవు ఎరుగవురా' అంటూ సాగే మిట్టపల్లి సురేందర్ అమర వీరుల తల్లి హృదయవేదనను ఆవిష్కరించారు. 'తెలిసుంటె చెట్టంత నా కొడుకును.. తెలిసుంటె చెట్టంత నా కొడుకును.. తిరిగి తెచ్చియ్యగలవా నీ మహిమలో' అని దేవుడ్ని సైతం నిలదీసిన వైనం హృదయాలను ద్రవింప చేస్తుంది. 'ఆడజన్మల వున్న అర్థాన్ని వెతికాను, అమ్మా అనే పిలుపుకై అల్లాడిపోయాను, చిననోట నా కొడుకు అమ్మని పలికితే.. ఆడజన్మని నేను గెలిచెననుకున్నాను.. పురిటినొప్పుల బాధ ఈశ్వరా...నీ పార్వతిని అడగరా శంకరా.. తల్లిగా పార్వతికి ఒక నీతినా.. ఈ తల్లి గుండెల మీద చితిమంటలా' అనే అమరవీరుని తల్లి ప్రశ్న దేవుడ్ని మాత్రమేకాదు.. ప్రతి తెలంగాణవాదినీ వెంటాడుతుంది. తెలంగాణ హృదయాలను తట్టిలేపిన ఇలాంటి పాటలు ఎన్నో. ప్రతి పాటా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి దన్నుగా నిలిచింది. ప్రపంచ చరిత్రలోనే ఒక సుదీర్ఘ ఉద్యమానికి బాటలు వేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే, పాట లేని ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఊహించలేం. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు నడిపించిన రాజకీయ చైతన్య పోరాటాలు ఒక ఒత్తు.. కలానికి, గొంతులకు పదును పెట్టిన రచయితలు, గాయకుల కృషి మరో ఎత్తు. ఉద్యమ కాలంలో ప్రతి పాటా పల్లెపల్లెకూ చేరింది. ప్రతి ఇంటి గడపను పలకరించింది. ప్రతి మనిషినీ నిద్ర లేపింది. తెలంగాణ ఉద్యమంవైపు వడివడిగా అడుగులు వేయించింది. లక్ష్యం దిశగా పరుగులు తీయించింది. అడ్డంకులను అధిగమించే శక్తిని, త్యాగాలకు వెనుకాడని తత్వాన్ని అణువణువునా నింపింది. ఉద్యమ గమనాన్ని ఉరకలేయించింది. సభ లేదా సమావేశం... దేనికైనా పాటతోనే గుర్తింపు. పోరాటాలు ఏవీ పాట లేకుండా ప్రజలను ఆకర్షించలేదు. రక్తికట్ట లేదు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లలేదు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలు తృణప్రాయమన్న విద్యార్థులను గుర్తు చేసుకుంటూ దరువు ఎల్లన్న రాసిన 'వీరులార వందనం.. విద్యార్థి అమరులారా వందనం' పాటతో ప్రతి ఒక్కరూ అమరులకు నివాళులర్పించారు. ఆత్మ బలిదానాలు వద్దని. పోరాటాలతోనే లక్ష్యాన్ని సాధించాలని కోరుతూ మిత్ర రాసిన 'ఎందుకు రాలిపోతావురా నువ్వు ఎందుకు కాలిపోతావు రా' అని రాసిన పాట ఎంతో మంది విద్యార్థుల్లో ఆలోచనను పెంచింది. ప్రాణాలు అర్పించి కాదు... పోరాడే అనుకున్నది సాధించాలనే పట్టుదలను పెంచింది. అభినయ శ్రీనివాస్ 'ఉస్మానియా క్యాంపస్‌లో ఉదయించిన కిరణమా వీర తెలంగాణమా' విద్యార్థుల్లో తిరుగుబాటు తత్వానికి పునాదులు వేసింది. ఓ దేశపతి, ఓ సాయి చంద్, ఓ నేర్నాల కిషోర్, ఓ అంతడప్పుల నాగరాజు, ఓ తేలు విజయ, ఓ పల్లె నర్సింహ... ఎందరో రచయితలు, గాయకులు, కళాకారులు తెలంగాణ ఉద్యమాని పునాదులయ్యారు. గద్దర్, అందెశ్రీ, గోరటి వెంకన్న తదితరులు తెలంగాణ ఆత్మను పాటల్లోకి ఆవాహనం చేశారు. ఉద్యమాలను పాటలు సృష్టిస్తాయా లేక పాటల తీరుతెన్నులను ఉద్యమాలు నిర్దేశిస్తాయా అనే ప్రశ్న ఈనాటిది కాదు. ఎవరి దృష్టి కోణం వారిది. ఎవరి ఆలోచన వారిది. నిజానికి ఈరెండూ పరస్పర పూరకాలు. చెట్టపట్టాలేసుకొని నడిచే సమానకాలు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని పాటలు వివరించాయి. పాలకులు ప్రదర్శించిన వివక్షను పాటలు ప్రశ్నించాయి. సమస్యలను ప్రస్తావించాయి. పోరాట మార్గాలను సూచించాయి. ఉద్యమాలతో సంబంధం లేని పాటలు ఎన్నో ఉన్నాయి. కానీ, పాటలు లేని ఉద్యమాలు లేవు. తలంగాణ ఉద్యమంలోనూ పాటలు కీలక పాత్ర పోషించాయి. ఉద్యమానికి ఊపిరిలూదాయి. పోరు జోరు తగ్గకుండా, పక్కదారులు పట్టకుండా పాటలే ఒడిసిపట్టాయి. అందుకే, పాట లేని తెలంగాణ ఉద్యమం లేదు. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై ఎన్నో వ్యాసాలు, కథలు, నవలు వచ్చాయి. ఎంతో మందిని ఆకట్టుకున్నాయి. అయితే, పాట వెళ్లినంత బలంగా ప్రజల్లోకి వెళ్లలేదు. ప్రతి ఒక్కరినీ ఆలోచింప చేసిన పాట, తెలంగాణ ప్రజలందరినీ ఒకే తాటిపైకి తెచ్చింది. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రతి గుండెలోనూ పాదుగొలిపింది. వయసుతో తేడా లేకుండా అందరూ తెలంగాణ ఉద్యమ సమయంలో, పాటలతో మమేకమయ్యారు. స్త్రీ, పురుష భేదం లేకుండా ఉద్యమ బాట పట్టారు. ఆర్థిక అసమానతలుగానీ, ఉద్యోగ, నిరుద్యోగులనే తేడాగానీ లేకుండా తెలంగాణ మొత్తాన్ని జాగృతం చేసిన చైతన్య బావుటా పాట. లక్ష్యాన్ని చూపిన సిద్ధాంత దీపిక పాట. పోరాటాన్ని భుజాలకెత్తుకొని, గమ్యాన్ని చేర్చిన హంస వాహనం పాట. అందుకే, పాటకు అందలం.. పాదాభివందనం.

**సత్యశ్రీ**

## పెరుగు.. యోగట్.. తేడా ఏమిటి?

అమెరికా ప్రభావాన్ని సోషల్ మీడియా పెంచి పోషిస్తున్నది. ఈ మధ్య కాలంలో చాలా మంది పెరుగును యోగట్ అనేస్తున్నారు. రెండూ ఒకటేనని అనుకుంటారు గానీ, కాదు. లాక్టిక్ యాసిడ్ బ్యాక్టీరియా సహాయంతో పాలను పులియబెట్టడం ద్వారా పెరుగును తయారు చేస్తారు. ఈ బ్యాక్టీరియా పాలలో ఉండే గ్లోబులర్ ప్రొటీన్ అయిన కేసైన్‌తో చర్య జరుపుతుంది. బ్యాక్టీరియా ప్రతి చర్య సమయంలో శక్తిని ఉత్పత్తి చేస్తుంది. ఈ లాక్టిక్ ఆమ్లం పాలలో ఉండే గ్లోబులర్ ప్రొటీన్లతో చర్య జరిపి, వాటిని తగ్గించి, పెరుగు ఏర్పడటానికి కారణమవుతుంది. పెరుగు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడానికి, బిపిని తగ్గించడానికి, బరువు తగ్గడానికి బాగా ఉపయోగపడుతుంది. ఇది వృద్ధులు, యువకులలో మరింత సమర్థంగా పని చేస్తుంది. కాగా, లాక్టోబాసిల్లస్ బల్గారికస్, స్ట్రెప్టోకోకస్ థర్మోఫిలస్ అనే రెండు బ్యాక్టీరియా యొక్క ప్రత్యక్ష జాతులను ఉపయోగించి పాలను పులియబెట్టడం ద్వారా యోగట్ తయారు చేస్తారు. పాలలో ఉండే చక్కెరతో బ్యాక్టీరియా చర్య జరుపుతుంది. ప్రతిచర్య లాక్టిక్ ఆమ్లాన్ని ఉత్పత్తి చేస్తుంది, ఇది పాలలోని ప్రొటీన్తో చర్య జరిపి పెరుగును ఏర్పరుస్తుంది. పెరుగు సాధారణంగా కొంచం పలుచగా ఉంటుంది. తేలికపాటి రుచి ఉంటుంది. యోగట్ బాగా గట్టిగా ఉంటుంది. కిణ్వ ప్రక్రియను ఎక్కువగా నియంత్రిస్తారు కాబట్టి, దీని రుచు వేరుగా ఉంటుంది. కొత్త పదాలను వాడుతున్నామన్న ఉత్సాహం ఎలా ఉన్నా వాటి అర్థాలు తెలియకపోతే నవ్వులపాలు కావడం ఖాయం.



## తెలుగు సాహిత్యంలో మహోన్నత శిఖరం ఆరుద్ర

తెలుగు సాహిత్యంలో ఆరుద్రగా సుపరచితుడైన భాగవతుల సదాశివ శంకర శాస్త్రిది నిలువెత్తు రూపం. సినీ గీత రచయితగా, పరిశోధనక సాహితీవేత్తగా ఆయన ఎన్నో ఉన్నత శిఖరాలు అందుకున్నారు. 1925లో జన్మించిన ఆరుద్ర 1998 జూన్ 4న తుది శ్వాస విడిచేవరకూ కమ్యూనిస్టుగా బతికిన సాహితీ సముద్రుడు. 13 సంపుటాల 'సమగ్ర ఆంధ్ర సాహిత్యం' రచించి, భాషా సేవ చేసిన కృషీవలుడు. 'త్వమేవాహం', 'కూనలమ్మ పదాలు', 'సినీవాలి' వంటి కవితల నుంచి డిటెక్టివ్ కథల దాకా... ఆరుద్ర కలం ముద్ర పడని సాహిత్యం లేదు. 'ఛందస్సులతో అడ్డమైన చాకిరీ అందంగా చేయించుకోగల సంవిధాన విధాత ఆరుద్ర' అని మహాకవి శ్రీశ్రీ ప్రశంసించిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. సినీ గేయ రచయితగా స్థిరపడక ముందు రాయల్ వైమానిక దళంలో గుమాస్తాగా, ఆతర్వాత 'ఆనందవాణి' పత్రికకు సంపాదకుడిగా పని చేశారు. 1950లో కడారు నాగభూషణం, కన్నాంబల సంస్థ రాజేశ్వరి ఫిలిం కంపెనీలో చేరడంతో ఆరుద్ర సినీరంగ ప్రస్థానం మొదలైంది. సహాయ దర్శకునిగా, రచయితగా సినిమాకు కావాల్సిన హంగులన్నీ సమకూర్చడమే ఆరుద్ర పని. ఆ సంస్థ నిర్మించిన 'సౌదామిని' జానపద ద్విభాషా చిత్రం కోసం ఆరుద్ర 'చూలాలు సీతమ్మ కానలకు నడచే' అనే పాట రాశారు. కానీ, సంగీత దర్శకుడు ఎస్వి వెంకట్రామన్ కట్టిన బాణీకి అనుగుణంగా లేదని ఆ పాటను తిరిగి సముద్రాలతో రాయించారు. హెచ్‌ఎం రెడ్డి 'నిర్దోషి' సినిమాలో ఆరుద్ర రాసిన పాటను వాడుకున్నారు. కానీ అది శ్రీశ్రీ పాటగా చలామణి అయింది. అయితే, అందులో ఆశ్చర్యపడాల్సిన పని లేదు. శ్రీశ్రీకి సమీప బంధువు కావడం వల్లో లేక ఆలోచన తీరు ఒకే రకంగా ఉండడం వల్లో తెలియదుగానీ, ఆరుద్ర రాసిన ఎన్నో పాటలను శ్రీశ్రీ రాసినవిగా పొరబడతారు. 'గాంధీ పుట్టిన దేశమా ఇది.. నెహ్రూ కోరిన సంఘమా ఇది.. సామ్యవాదం, రామరాజ్యం సంభవించే కాలమా?' అంటూ సాగే పాటను ఖచ్చితంగా శ్రీశ్రీ రాశాడని వాదించే వారు చాలా మంది ఉన్నారు. ఆయనే 'నా జన్మ భూమి ఎంతో అందమైన దేశము.. నా ఇల్లు అందులోన కమ్మనీ ప్రదేశము' అంటూ దేశభక్తిని చాటుకున్నారు. పొగిడినా, తెగడినా తనకు తానే సాటి అనిపించుకున్నారు. ఆరంభంలో పలు అనువాద సినిమాలకు మాటలు, పాటలు రాసిన ఆరుద్ర, క్రమంగా తనదైన శైలితో రాణించారు. తెలుగు సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయనకు 'మసక మసక చీకటిలో.. మల్లె తోట వెనకాల' (దేవుడు చేసిన మనుషులు) అంటూ క్యాబరే పాట రాయడం తెలుసు.. 'మొదటి పెగ్గులో మజా.. వేడి ముద్దులో నిషా' (శ్రీమంతుడు) కూడా పరిచయమే. చరిత్ర కూడా ఆయన పాటల్లో ఒదిగిపోయేది. ఎమ్మెల్యే చిత్రంలో హైదరాబాద్‌పై రాసిన 'ఇదే నండి ఇదేనండి భాగ్యనగరము.. మూడు కోట్ల ఆంధ్రులకు ముఖ్యపట్టణం' పాట ఈ మహానగర వైభవాన్ని కళ్లకు కడుతుంది. అదే సినిమాలో 'నీ ఆశ అడియాస.. చేజారె మణిపూస.. బంతుకండా అమావాస్య.. లంబాడోళ్ల రాందాసా' అంటూ మంచి మనసున్న మనుషులకు ఎదురయ్యే కష్టాలను హృద్యంగా చెప్పారు. 'అత్తా ఒకింటి కోడలే' సినిమాలో ఎంతో సరదాగా 'పైలాపైలా పచ్చీసు, పరువంలోనే లేడీసు– మగాళ్లతోటి సమానమంటూ ఎక్కారండీ సైకిల్స్' అంటూ ఓ మంచి బీటున్న పాటను రాశారు. ఎడారిలో పూలుపూయించే లాహిరి... సందడి ఆయనకే సొంతం. 'బాలరాజు కథ' సినిమా కోసం బహుబలిపురం కట్టడాలను ఆరుద్ర మాదిరి అద్భుతంగా ఎవరు వర్ణించగలరు? భక్తి లేదా రక్తి... చరిత్ర లేదా చైతన్యం.. సందర్భం ఏదైనా, కలాన్ని కదిలించి, పదాలను పండించి, పాటలను సృష్టించగల మొనగాడు ఆరుద్ర. కేవలం సినీ రంగానికే ఆయన పరిమితం కాలేదు. వివిధ రకాల సాహితీ ప్రక్రియలను అవపోసన పట్టారు. పరిశోధన, విమర్శ, సునిశిత పరిశీలన వంటి లక్షణాలన్నీ కలబోస్తే ఆరుద్ర వంటి ఒక మహోన్నత సాహితీవేత్త అవుతారు. తన స్వస్థలమైన యలమంచిలిలో జీవితాన్ని ప్రారంభించి, స్వయంకృషి, అపార గ్రంథ పఠనాసక్తితో ఓ పరిశోధక సాహితీవేత్తగా ఎదిగారు. కమ్యూనిస్టు భావజాలాన్ని మనసు నిండి నింపుకున్న ఆరుద్ర ఆజన్మాంతం హేతువాదిగానే కొనసాగారు. ఎంతో మందికి ఆయన ఓ పరిశోధాత్మక గ్రంథం. పదాలుగానీ.. భావాలుగానీ... సాహిత్యంలో ఏ అనుమానం వచ్చినా తీర్చేవారు. ఆరుద్ర భార్య రామలక్ష్మి కూడా గొప్ప రచయిత్రి కావడంతో, ఆయన ఇల్లే ఓ సాహితీ మందిరంగా ఉండేది. తన 13వ ఏట 'నా కలలో' అనే కవితతో ప్రారంభమైన ఆరుద్ర సాహితీ ప్రస్థానం, భౌతికంగా మనకు దూరమయ్యే వరకూ కొనసాగింది. తెలంగాణతో ఆరుద్రకు ప్రత్యేక సంబంధం ఉంది. 1948లో రజాకార్ల సంబంధించిన వార్తా కథనానికి స్పందించి తెలంగాణ పేరుతో ఓ కావ్యాన్ని వ్రాసారు. శ్రీశ్రీ సూచన మేరకు దానికి 'త్వమేవాహం' అని పేరు ఖరారు చేశారు. 1960లో ఈ కావ్యాన్ని పరిచయం చేసిన కాటూరి వేంకటేశ్వరరావు పొరపాటున ఆ పేరును 'సినీవాలి'గా ప్రస్తావించారు. అందుకే ఆరుద్ర ఏకంగా 'సినీవాలి' కావ్యాన్ని రాసారు. సినీవాలి అంటే 'అమావాస్యనాటి అరుదైన చంద్రరేఖ' అని అర్థం అంటారు. తెలుగు సాహిత్య చరిత్రను మొదటి విడతగా 12 భాగాలుగా రాసిన ఆయన ఆ తర్వాత 'కుంఫిణి యుగం' నుంచి 'ఆధునిక యుగం' వరకూ మరో ఐదు సంపుటాలను రచించారు. అయితే, మొదటి దశలోని 12 భాగాలను 8కి కుదించడంతో, రెండో దశలోని 5 భాగాలు కలిపి మొత్తం 13 భాగాల సమగ్ర తెలుగు సాహిత్యం మన ముందుకు వచ్చింది. ఈ 'సమగ్రాంధ్ర సాహిత్యం' తెలుగు జాతికి ఆరుద్ర ఇచ్చిన కానుక. లెక్కలేనన్ని పాటలు, వ్యాసాలు, పరిశోధనాత్మ కథనాలు, విశ్లేషణలు, సమీక్షలు రాసిన ఆరుద్ర 'చదరంగం' ఆటకు సంబంధించి ఓ పుస్తకం రచించారు. ఒకటని ఏమిటి... ఆయన స్పృశించని రంగం లేదు. రాయని సాహితీ ప్రక్రియ లేదు. తెలుగు సాహితీ రంగంలో మహోన్నత శిఖరం ఆరుద్ర.



జూన్ 4న వర్ధంతి సందర్భంగా

## ఈ వారం కవితలు

### నా తెలంగాణ.. ఉద్యమాలకు చిరునామా!



సమరానికి తైలమై ఉద్యమానికూపిరై
వందల మంది పన్నెండొందల మంది..
ఆత్మార్పణ చేసినారు చరిత్రలో వెలిగినారు
తెచ్చుకున్న తెలంగాణ సాధించిందేమున్నది
అప్పుల కుప్ప దప్ప అభివృద్ధి ఎక్కడుంది

రెచ్చగొడితే ఉరికిపోయి ఉద్యమాల్లో
దుంకినారు
తెలంగాణ సాధనలో ముందుండి పోరినారు
తెలంగాణ ఆంధ్రంటు తన్నుకొని సచ్చినారు
తెలంగాణ వొస్తే మాకు ఉద్యోగాలొస్తయని
ఆశపడ్డ యువత నాడు తెగించి నడిచింది

వీరుడు శ్రీ కాంత చారి, కానిస్టేబుల్
కిష్టయ్య
సిరిపురం యాదయ్య, అమరుడు ఇషాంత్
రెడ్డి
మీగడ సాయికుమార్ యాదవ్,
వేణుగోపాల్ రెడ్డి
అణిచివేత, నిర్భందం, బానిసత్వ
బంధనాలు
ఎన్నాళ్ళని ఎన్నేళ్ళని ఉద్యమకారులంతా
కీలకంగా మారినారు ధూం ధాం
నడిపినారు

నీళ్ళు, నిధులు, నియమాలు ఉద్యమ
ఎజెండాగా
సాగిన పోరాటంలో సకల జనులు ఒక్కటై..

సైనికులై సాగినారు మిలియన్ మార్చ్
జరిపినారు
ప్రాణాలను సైతం తెలంగాణకు
ఆహుతిచ్చినారు
మంటల్లో కాలుతున్న ఆగలేదు తెలంగాణ
నినాదం

సాగరతీరంలోన మానవహారం నిర్వహించి
సకలజనుల సమ్మెలోన సబ్బండ వర్ణాలైన
ఉద్యోగులు,కార్మికులు,వృత్తినిపుణులంతా
యువజన విద్యార్థులు న్యాయవాదులంతా
పిడికిలిఎత్తి కదిలినారు ఉద్యమం చేసినారు

అలుపెరుగని జేఏసీ పోరాట శిఖరమై..
మలి దశ ఉద్యమం ప్రళయ సింధువైంది
అమరుల త్యాగాలే అక్షర సత్యం..
సాధించిన స్వరాష్ట్రం మీకే అంకితం
మీ ఆశయ దారిలోనే మేమంతా
పోరుతాము
తెలంగాణ అభివృద్ధికి పాలకుల ప్రశ్నిస్తం

**గడ్డమీది చంద్రమోహన్ గౌడ్**
9866510399

### తెలంగాణ కల్పతరువు

కష్టించి కనుగొన్న తెరువు
తెలంగాణ బహు స్వప్నాల తరువు
స్వర్గం నుంచి తెచ్చిన కల్పతరువు
విశ్వంలో నిలిపింది మన పరువు

మొక్కవోని సాగించిన దీక్షా బలం
చిరకాల ఆశయ సాధన ఫలం
ఎల్లరకు అందితేనే పుణ్యఫలం
పాలకులకు ప్రజావిశ్వాసం ప్రతి
ఫలం

తీర్చిదిద్దినట్టి నవ్య తెలంగాణ
సవరించిన సుస్వరాల వీణ
నవ పల్లవులు మ్రోహిస్తున్న వీణ
మహిమాన్విత మహతీ వీణ

సమరం కాని తెలంగాణ సమరంగా
సాగించిన అలుపెరుగని యుద్ధంగా
సబ్బండ వర్గాల చేయూత అండగా
నిలిచింది కొత్త రాష్ట్రమై సగర్వంగా



ప్రగతి అంటే ప్రభుత్వాలు ఆస్తుల
విలువ పెంచడం కాదు
ప్రజల నిజమైన కొనుగోలు శక్తి పెరగడం

పది సంవత్సరాల ప్రగతి
పల్లె నుండి పట్టణం దాక ప్రతి
పేదవాడికి అందితేనే
ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుంది
ప్రతి ఇంట్లో వెలుగులు నిండితే
తెలంగాణ కల్పతరువు అవుతుంది.

**పి.బక్కారెడ్డి**
9705315250

### తెలంగాణ సాధించినోళ్ళం

నీళ్ళు నియామకాలు నిధుల
పేరిట ప్రత్యేక తెలంగాణ సాధించినోళ్ళం
నీళ్ళు నియామకాలు నిధులలోనే
అవినీతి అక్రమాలు బంధుప్రీతి కుటుంబ
పాలన భూకబ్జాలు చేస్తూ తెలంగాణ సెంటి
మెంట్ తో
సెటిల్మెంట్ లు చేద్దాం
ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల వారీగా విడిపో
యిన ఆంధ్ర వాళ్ళకే కాంట్రాక్టులు
మంజూరు చేస్తూ
తెలంగాణ సాధించామని మజా చేద్దాం
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం
పోరాడిన అమరవీరుల త్యాగాలను మరిచి
పోయి తెలంగాణ సాధించామని మురిసి
పోదాం
ఉద్యోగ ప్రకటనలు జారీ చేసి
మనమే కోర్టులలో కేసులను ఏపిద్ధిం
కాదు కూడదు అంటే పరీక్ష పేపర్లు లీక్
చేపించి వాయిదాల మీద వాయిదాలు ఏస్తూ
పాయిధా లేకుండా చేస్తూ తెలంగాణ సాధిం
చామని సంబురాలు చేద్దాం
ఉబ్బి తబ్బిబ్బయి ఆనందపడుదాం
కేజీ నుండి పిజి ఉచిత విద్య పేరిట గురుకు
లాలు ప్రారంభిద్దాం
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను
గురుకులాల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాల
లను
మూసి వేస్తూ తెలంగాణ తెచ్చుకున్నామని
ప్రయివేటు విశ్వవిద్యాలయాలకు అనుమతి
ఇస్తూ విద్యను ప్రయివేటు పరం చేద్దాం
ఫ్రెండ్లీ పోలీసు ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూ
ప్రభుత్వ ఉద్యోగుల డి.ఏ
లను పి.ఆర్.సి ఆపేద్దాం
తెలంగాణ సాధించామని గొప్పగా చెప్పుకుందాం
తెలంగాణ రాష్ట్ర గీతం అధికారికంగా ప్రకటిం
చకున్న
తెలంగాణ భాష తెలంగాణ యాస తెలంగాణ
సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహా
రాలు కాపాడేది నేనే అంటూ బుకాయింపు
చేద్దాం
ప్రశ్నించే గొంతులను దేశ ద్రోహం కేసు
నమోదు చేసి జైల్లో వేద్దాం
ప్రతిపక్షం లేకుండా ఎత్తులు పై ఎత్తులు వేస్తు
జిమ్మిక్కులు చేద్దాం
కుల మతాల పట్టింపు లేదంటూనే
మనోడే అన్నా అంటూ ఎన్ని తప్పులు చేసిన
చూసి చూడనట్టు ఉందాం
మతాల పేరిట రిజర్వేషన్లు ఇష్టమొచ్చినట్లు
పెంచి హిందూ గాండ్లు బొందు గాండ్లు అని
తిడ్తూ
నేనే అసలైన హిందువుని ఫోజులిద్దాం
ఉన్నతోన్నత అధికారులను పోలీసులను తమ
గుప్పిట్లో బంధీ చేసి ఫోన్ టాంపరింగ్ చేస్తూ
తెలంగాణ సాధించామని మరిపిద్దాం మురి
పిద్దాం మై మరిచి పోయేలా చేద్దాం
ఉపాధ్యాయ ఉద్యోగ నాయకులకు నామినే
టేడ్ పదవులు ఇస్తు సమస్యల ప్రస్తావన
రాకుండా జాగ్రత్త పడుదాం
ఉచిత పథకాల పేరిట పెన్షన్ ల పేరిట స్కీం
లు పెట్టి స్కాం లు చేద్దాం
మద్యం కేసులో కోట్లకు కోట్లు సంపాదించి
చట్టాన్ని చుట్టంగా మార్చుకుందాం ఎవరైనా
ప్రశ్నిస్తే
తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించడా
నికి సిద్ధమైనామని తెలంగాణనే
తమ శ్వాసగా ధ్యాసగా ధ్యానంగా ధ్యేయంగా
లక్ష్యంగా బతుకుతున్నామని టాపిక్ ను డైవర్ట్
చేద్దాం
సచివాలయం కు రాకుండా ఫాంహౌస్ లోనే
ఉంటూ పరిపాలన చేద్దాం
పది జిల్లాల తెలంగాణను
33 జిల్లాలుగా మార్చి
317 పేరిట స్థానికులను స్థానికేతరులుగా
మార్చేద్దాం !
తెలంగాణ కోసం ఉద్యమాలు పోరాటాలు
చేసింది మనమే అంటూ ప్రజలను మభ్య
పెడ్తూ
గారడీ మాటలతో గందరగోళం చేద్దాం
తెలంగాణ యాసతో అందరిని ఆకర్షించి
మనల్ని విమర్శించేవారిపై దాడులు దౌర్జ
న్యాలు చేద్దాం!
పోలీసు కేసులను నమోదు చేపించి జైళ్లకు
పంపుదాం !!

**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,**
9290826988

### జోహార్.. తెలంగాణ అమరవీరులకు..

మల్లెల్లో మంచి మల్లెల్లో...
మంచి మంచి మల్లెల్లో... తెలంగాణ పల్లెల్లో...
కదిలింల్లో పోరు దారుల్లో...ఆశయ పొద్దుల
య్యిండ్లో...

సదువుల్లో వారి రాతల్లో రేపటిని కోరిరి సూపుల్లో
మాటల్లో వారి చేతల్లో నేలతల్లిని దాసిరి గుండెల్లో
రైతుల్లో పల్లె కూలీల్లో బాధలే సూసిరి
కండ్లల్లో...
యువతల్లో బడి పిల్లల్లో నిరాశ జూసే తండ్లా
టల్లో

కలిసిండ్లో వాళ్ళు కూసుండ్లో హక్కుల లెక్కలు
రాసిండ్లో
సూసిండ్లో రాష్ట్ర వాటాల్లో ఇన్నేళ్ళ మోసాన్ని
తీసిండ్లో
లేపిండ్లు వాళ్లు పిడికిళ్ళు మోసకారులంత
వణికిళ్ళు...
నిలదీసిండ్లు నినదించిండ్లు వలస సర్కారునె
దురించిండ్లు...

బారికేడ్లను దుంకిండ్లు ముళ్లకంచెలనే తెంపిండ్లు
తూటాలకెదురు నిలిచిండ్లు అగ్గిరవ్వలై
మండిండ్లు
ప్రాణాలే లెక్కజేయక సొంత రాష్ట్రమై
పుట్టిండ్లు...
మాగాణం మళ్ళీ గోస పడితే మరో పోరు
పూసే తంగేళ్ళు...

**అమృతరాజ్**

## పోరాటాలతోనే తెలంగాణ



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దిశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బండి జంగమ్మ ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి అమరులైనటువంటి త్యాగధనులవలనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ రాష్ట్రం రావడం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర కూడా ఉందని గుర్తు చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, మహిళ సమైక్య అధ్యక్షురాలు ఆరె పుష్ప, కార్యదర్శి మణికుంట్ల నరసమ్మ, కార్యవర్గ సభ్యురాలు మద్దూరు భాగ్యమ్మ, సాయినాథ్ పాల్గొన్నారు.

## సిపిఐ నాయకులు బ్రహ్మాచారి మృతి



ప్రజాపక్షం/భువనగిరి రూరల్: గత వారం రోజులుగా వీస్తున్న ఎండలకు శనివారం సాయంత్రం సిపిఐ సీనియర్ నాయకులు మారోజు బ్రహ్మాచారి వడదెబ్బకు గురై మృతి చెందారు. భువనగిరి పట్టణం అర్బన్ కాలనీ 16వ వార్డు కాలనీలో నివాసం ఉంటున్నారు. నిరుపేద కుటుంబం స్వర్ణకారుడు యాదగిరిగుట్ట మండలం దాతర్‌పల్లి జంగంపల్లి రాళ్ల జనగాం గ్రామాలలో పార్టీ నిర్మాణం కోసం కృషి చేశారని నాయకులు తెలిపారు. ఆయన మరణ వార్త తెలిసి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములుతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, ఏషాల అశోక్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, కోట శంకర్, చిక్కనరసయ్య తదితరులు వారి పార్థివదేహానికి ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు.

## ఓట్ల లెక్కింపులో అప్రమత్తత



ప్రజాపక్షం /నల్లగొండః ఈనెల 4 న జరగబోయే పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు.ఆదివారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్ లో పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ మొదటి రౌండ్ నుండి చివరి రౌండు వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నోడల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, ట్రైనర్ తోట సోమయ్య పాల్గొన్నారు.

## అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/మోటకొండూరు: మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డి గూడెంలో మానస విద్యామందిర్‌లో 2003/04 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించారు. పాఠశాల మాజీ కరస్పాండెంట్ సామ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ గురు శిష్యుల బంధం పాఠశాల స్థాయిలోనే బలంగా ఉంటుందని, 20 సంవత్సరాల క్రితం మా పాఠశాలలో చదివి వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో స్థిరపడి బాల్యంలో చదువు చెప్పిన గురువులను గౌరవించి సన్మానించడం ఆనందంగా వుందని అన్నారు. ఆనాటి గురువులు నిమ్మ శేఖర్‌రెడ్డి, సామ నిర్మల, నిమ్మ లత, రాజబోయిన శ్రీనివాస్(డిఎస్‌పి), గంద్ర నర్సింహులు (ఎస్‌ఐ), శ్రీకాంత్, నర్సింహా, మదార్, స్లీవరాజు, శ్రీనివాసులు, కృష్ణమాచారిలను పూర్వ విద్యార్థులు నరేశ్ , నాగరాజు, నరేందర్ రెడ్డి, చెంద్రపాల్ రెడ్డి స్వేత, మాధవి, వాణి, అలివేలు సుమలత, ఉపేందర్, ఉమ, సిద్ది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు వెంకటయ్య సేవలు అపూర్వం



ప్రజాపక్షం/ రామన్నపేట: ప్రజల కోసం అనునిత్యం పరితపిస్తూ ఎందరికో వెలుగులు నింపిన వీరుడు ఎర్రజెండా ముద్దుబిడ్డ, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ బడుగు వెంకటయ్య అని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహా అన్నారు. బడుగు వెంకటయ్య 18వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి అరుణాంజలి ఘటించారు. శివరాత్రి సమ్మయ్య, నాయకులు బాలగోని మల్లయ్య, ఉట్కూరి భగవంతు, రచ్చ యాదగిరి, గంగాపురం వెంకటయ్య, ఐలాపురం నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రాధాన్యం



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:మండల కేంద్రంలోని విష్ణు కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పదవ శాఖను ఆదివారం ఆ బ్యాంక్ చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సిఈవో సీతాశ్రీనివాస్ మాట్లాడుతూ తమ బ్యాంక్‌లో రూ. 1000కే బ్యాంక్ ఖాతా ఇవ్వబడుతుందని డెబిట్ కార్డు, యూపిఐ సేవలు, మొబైల్ బ్యాంకింక్, సేవింగ్ అకౌంట్, కరెంట్ అకౌంట్ సౌకర్యంలతో పాటు త్వరగా బంగారం పై రుణాలు ఇవ్వడం, ఉచితంగా నెఫ్ట్, ఆర్టిజిఎస్ సేవలను ఖాతాదారులకు అందిస్తామన్ని అన్నారు. బ్యాంక్ సందర్శనకు వచ్చిన ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డిలను బ్యాంక్ డైరెక్టర్ల బృందం బ్యాంక్ సేవలను వివరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సినియర్ మేనేజర్ రాచకొండ మధుసుధన్, కొండమల్లేపల్లి బ్రాంచ్ మేనేజర్ సతీష్ పులిజాల, ఇతర బ్రాంచ్ మేనేజర్లు కడవేరు రాజు, టిసిఎస్ రెడ్డి, పార్ధునాయక్, వనం భాగ్యశ్రీ, వర్కాల శివ, విష్ణు కాంప్లెక్స్ యజమాన్యం చిదేళ్ళ వెంకటేశ్వర్లు, పానుగంటి మల్లయ్య, సముద్రాల జ్ఞానేశ్వర్, వనపర్తి మురళి తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలతో తెలంగాణ పునీతం

సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు



ప్రజాపక్షం/ఖమ్మం : తెలంగాణతో కమ్యూనిస్టుల బంధం విడదీయలేనిదని కమ్యూనిస్టుల త్యాగాలతోనో, కన్నీటితోనో ఈనెల పునీతమైందని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. కమ్యూనిస్టుల త్యాగాలతోనే నిజాం రాజ్యం భారతదేశంలో అంతర్భగమైందని ఆరు దశాబ్దాల తర్వాత సిపిఐ మద్దతు పోరాటాలతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిందని ఆయన తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో పువ్వాడ నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణ రాష్ట్రానికి రాలేదని ఈ పరిస్థితుల్లో తెలంగాణ ప్రజల కష్టాలు, నష్టాలు అన్నింటికి మించి నిర్బాంధాలను చూసి సిపిఐ తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందన్నారు. నాలుగు వేల మంది అమరుల బలిదానం తర్వాత తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమైందని పువ్వాడ తెలిపారు. తెలంగాణ వెనకబాటు తనాన్ని సిపిఐ గుర్తించి ప్రత్యేక ప్యాకేజీ కోసం ఆందోళన నిర్వహించిందన్నారు. 2000 సంవత్సరం తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమానికి సిపిఐ మద్దతు ప్రకటించి ఆందోళనలో పాల్గొన్నదని పువ్వాడ తెలిపారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించిందన్నారు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు,జిల్లాకార్యవర్గ సభ్యులు శింగునర్సింహారావు,బిజి క్లైమెంట్, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు ఉన్నారు.

## కొత్త చట్టాలపై అవగాహన తప్పనిసరి : రాహుల్ హెగ్డే

ప్రజాపక్షం/సూర్యాపేట: పోలీస్ అధికారులు కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే అన్నారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్తచట్టాలపై అదనపు ప్రజాన్యాయవాది ఉపేందర్‌తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివిధ సెక్షన్ల గురించి పోలీస్ అధికారులకు అవగాహన కల్పించారు. సెక్షన్స్, చాప్టర్లు ప్రతి ఒక్కరికి క్లుప్తంగా వివరిస్తూ గత సెక్షన్లతో పోల్చినప్పుడే త్వరగా అవగతం అవుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ 2024 సంవత్సరం జులై 1 నుంచి కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ పోలీస్ అధికారులు ముందుకు సాగాలన్నారు. చట్టాలపై ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

## ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కమ్యూనిస్టులే కీలకం

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/ సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కమ్యూనిస్టుల పాత్ర కీలకమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో జాతీయ జెండా, పార్టీ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పని చేసిన సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించి భూమి, భుక్తి, విముక్తి కొరకు తిరుగులేని పోరాటం చేసిందన్నారు. ఈ పోరాటంలో 4500 మంది అమరులై 4లక్షల ఎకరాను పేదలకు పంపిణీ చేసిన ఘతన సిపిఐ పార్టీదన్నారు. 1969 లో, 1980లో జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కమ్యూనిస్టులు వీరోచిత పోరాటం చేశారని చెప్పారు. 2009లో వరంగల్ డిక్లరేషన్ ఇచ్చి ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో విడిపోకుండా ఉండేందుకు సిపిఐ పది వేల కోట్లు తెలంగాణ కేటాయించాలని కోరిందన్నారు. ఎంతో మంది యువకులు అమరత్వం పొందగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ దిగివచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, నాయకులు గోపగాని రవి, నిమ్మల ప్రభాకర్, ఎండి పాషా, దంతాల పద్మరేఖ, పెండ్ర కృష్ణ, దీకొండ శ్రీనివాస్, పున్నం రమేష్, మల్లికార్జున్, సైదులు, వెంకన్న, గోపి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు..

ప్రజాపక్షం/సంస్థాన్‌నారాయణపురం : తెలంగాణ రాష్ట్రం కోసం అమర వీరులు చేసిన ప్రాణ త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కోసం ఢిల్లీలో పోరాటం చేసి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మునుగోడు నియోజకవర్గ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, చౌటుప్పల్ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి నాయకులు నెట్టు శ్రీకాంత్ తదితరులు రాజగోపాల్ రెడ్డిని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమరుల, ప్రజల ఆకాంక్షలను విస్మరించిందని చెప్పారు. కెసిఆర్ కుటుంబంలో బంది అయిన తెలంగాణకు విముక్తి లభించిందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని ప్రజలు మెచ్చే పాలన చేస్తామని పేర్కొన్నారు.

## దేశంలో ఆత్మగౌరవ పోరాటాలు ప్రారంభించింది కమ్యూనిస్టులే



సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: దేశంలో తెలంగాణ రైతాంగ సాయు ధ పోరాటంతో పేద ప్రజల ఆత్మగౌరవ పోరాటాలను మొదలు పెట్టింది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జాతీయ జెండాను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు ఎగురవేశారు. అమరవీరుల సంస్మరణలో భాగంగా కామ్రేడ్ చింతలపూడి రాములు 40వ వర్ధంతి సందర్భంగా అమవీరుల స్థూపానికి, చింతలపూడి రాములు చిత్రపటానికి, సిపిఐ అమరుల చిత్రపటాలకునివాళులర్పించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన అమరుల సంస్మరణ సభలో గన్నా చంద్రశేఖర్ మాట్లాడారు. చింతలపూడి రాములు ఎర్రజెండా నీడన సిపిఐ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు. హుజూర్‌నగర్ సర్పంచ్‌గా, అభివృద్ధి ఆరంభకుడిగా ఎనలేని సేవలందించిన నాయకుడిగా చింతలపూడి రాములు కీర్తించబడ్డారన్నారు. ఎందరో పోరాటాల ప్రాణత్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని,ప్రజలఆకాంక్షలకు అనుగుణంగా సిపిఐ పనిచేస్తుందన్నారు.అనంతరంసిపిఐఅమరుల కుటుంబాల సభ్యులను సన్మానించారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్,దేవరం మల్లీశ్వరీ,ధూళిపాళ ధనుంజయనాయుడు, మండవ వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, జడ వెంకన్న, యల్లావుల రమేష్,జక్కుల రమేష్,ఇందిరాల వెంకటేశ్వర్లు, యల్లావుల ఉమా, సుందరి పద్మ, పిన్నాని సంపత్ వర్మ,పశ్య పిచ్చమ్మ, తదితరులున్నారు.

## మోదీ 'హ్యాట్రిక్'తో దేశానికి ప్రమాదం

సిపిఐనేత బాగం హేమంతరావు



ప్రజాపక్షం/ ఖమ్మం : 19వ లోక్‌సభకు సంబంధించి జరిగిన ఎన్నికల్లో మోడీ మరోసారి విజయం సాధిస్తే దేశానికిప్రమాదమని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి పెనుముప్పు పొంచి ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. టివి చౌదరి నాల్గవ వర్ధంతి సభను ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో నిర్వహించారు. సభకు ముందు టివి చౌదరి చిత్రపటానికి నివాళులర్పించారు. యర్రాబాబు అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం కమ్యూనిస్టు పార్టీ ప్రజా ఉద్యమాలలో పనిచేసిన టివి చౌదరి నిబద్ధతగల కమ్యూనిస్టు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్ణయాలను అమలు చేయడంలో చౌదరి ముందు వరుసలో ఉంటారనిహేమంతరావు తెలిపారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా కార్యదర్శిగా ప్రజా ఉద్యమాలకు విశిష్ట సేవలందించారని ఆయనకార్యదర్శిగా ఉన్నప్పుడు జిల్లాలో సిపిఐ అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందన్నారు. గిరిప్రసాద్, మహ్మద్ రజబ్ అలీ,పువ్వాడ నాగేశ్వరరావుల సహచర్యం టివి చౌదరిని అత్యుత్తమ కమ్యూనిస్టుగా తయారు చేసిందన్నారు. సంక్లిష్ట పరిస్థితుల్లో టివి చౌదరి లాంటి అమరవీరులను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా ఉద్యమాలను చేపట్టాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారికి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నివాళులర్పిస్తున్నామన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా ప్రసంగించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లోనూ తెలంగాణ ముందంజ



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సంధర్భంగా కరీంనగర్‌లోని వావిలాలపల్లిలో గల అల్ఫోర్స్ టైనిటాట్స్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్‌రెడ్డి మాట్లాడారు. అంతకు ముందు తెలంగాణ అమరులకు పుష్పాంజలి ఘటించి తెలంగాణ తల్లికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ధీటుగా అన్ని రంగాలలో ముందంజలో ఉండడమే కాకుండా శరవేగంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. అందుకు అధికారులు, ప్రజల సమన్వయమే కారణమన్నారు. సంక్షేమమే ధ్యేయండా అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు పయనిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ప్రజలకు ఒక గొప్ప వరమని, ఆర్థిక మూలాలను పటిష్టపరుచుకోవచ్చని, అభివృద్ధిని సాధించవచ్చని చెప్పారు. వేడుకలలో భాగంగా విధ్యార్థులు చేసిన జై తెలంగాణ, జైజై తెలంగాణ , తెలంగాణ అమరవీరులకు జోహారులు, జై తెలంగాణ తల్లి, జై జయశంకర్ సార్, నా తెలంగాణ కోటి రతనాల వీణ నినాదాలతో ప్రాంగణం మారు మ్రోగింది. ఇదిలా ఉండగా పాఠశాల ప్రిన్సిపాల్స్, కళాశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, తదితరులున్నారు.

## పార్లమెంట్ ఓట్ల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



ప్రజాపక్షం/యాదాద్రి : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనమంత్ కే.జెండగే తెలిపారు. ఆదివారం కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో ఆయన మీడియా సిబ్బందితో మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈనెల 4వ తేదీన అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, ఇబ్రహింపట్నం నియోజకవర్గం 343 పోలింగ్ కేంద్రాలకు గాను 20 ,18 రౌండ్లు, మునుగోడు సంబంధించి 317 పోలింగ్ కేంద్రాలకు గాను 18 , 18 రౌండ్లు, భువనగిరి సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 14 , 19 రౌండ్లు, నకిరేకల్ సంబంధించి 311 పోలింగ్ కేంద్రాలకు గాను 14 , 23 రౌండ్లు, తుంగతుర్తి సంబంధించి 326 పోలింగ్ కేంద్రాలకు గాను 18 , 19 రౌండ్లు, ఆలేరు సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలకు గాను 14 , 23 రౌండ్లు, జనగాం సంబంధించి 278 పోలింగ్ కేంద్రాలకు గాను 14 , 20 రౌండ్ల ద్వారా కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇవిఎం కౌంటింగ్ సంబంధించి ప్రతి టేపతి ఒక కౌంటింగ్ సూపర్వైజరు, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, మైక్రో అబ్జర్వర్తో కలిసి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రౌండ్ ప్రకారం రిజల్టు నమోదు చేస్తారని, పోస్టల్ బ్యాలెట్ సంబంధించి ప్రత్యేక హాల్ ఏర్పాటు చేయడం జరిగిందని, హోమ్ ఓటింగ్, విధులలో వున్న సిబ్బంది సంబంధించిన ఓట్లను 14 ద్వారా కౌంటింగ్ జరుగుతుందని, ఒక సూపర్వైజరు, ఇద్దరు అసిస్టెంట్లు, తహశీలుదారు స్థాయి ఎ.ఆర్.ఓ. ఉంటారని, 14 సంబంధించి ఎ.ఆర్.ఓ. లు ఉంటారని తెలిపారు. దీనితో పాటు సర్వీసు ఓటర్లకు సంబంధించి ఇటిపిబిఎస్ పద్దతిలో స్కానింగ్ ద్వారా కౌంటింగ్ నమోదు చేయబడుతుందని తెలిపారు. ఇద్దరు అబ్జర్వర్లు రాబర్ట్ సింగ్ క్షేత్రమయిమ్, ఎం.డి. ఎజబా హుస్సేన్ కౌంటింగ్ ప్రక్రియలను పరిశీలిస్తారని తెలిపారు.డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ అరోరా కాలేజీలో కౌంటింగ్ కోసం మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రం పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలియచేస్తూ కౌంటింగ్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## అమరుల మేలు మరువలేనిది



జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

ప్రజాపక్షం/ సూర్యాపేట కలెక్టరేట్: తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమంలో పాల్గొన్న వారిని అభినందిస్తూ ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ స్థూపం వద్ద జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డేతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో పాలుపంచుకున్న వారందరికి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకొని 11వ సంవత్సరంలో అడుగిడుతూ ఉత్సాహపూరిత వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 86498 మంది విద్యార్థులకు ఏక రూపదుస్తులు అందిస్తున్నామని, పాఠశాలల పునః ప్రారంభానికిముందేనోట్‌బుక్కులు, టెస్ట్ బుక్కులు పంపిణీచేయనున్నట్లుతెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ సిరిపురం, బాలభవన్, శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల గీతాలాపనకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ట్రైని ఎస్‌పి రాజీవ్‌మీనా, అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, బిఎస్ లత, జెడ్‌పి సిఈఓ అప్పారావు, ఆర్‌డిఓ మధుసూదనరాజు,డిఎఫ్‌ఓసతీష్‌కుమార్‌ఉన్నారు.

## అభివృద్ధి పథంలో భాగస్వాములమవుదాం

జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే



ప్రజాపక్షం/యాదాద్రి: అభివృద్ధి పథంలో మనందరం భాగస్వాములమవుదామని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు జాతీయ పతాకావిష్కరణ గావించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అంతకు ముందు భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరములు పూర్తి చేసుకొని పదకొండవ సంవత్సరములో అడుగుపెడుతున్న ఈ శుభ సందర్భమున జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు హాజరైన ప్రజా ప్రతినిధులు, జిల్లా న్యాయమూర్తులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారులు,తెలంగాణఉద్యమంలోఅసువులు బాసిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు, కార్మిక, కర్షక, విద్యార్థినీ విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీతెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు. స్వాతంత్ర్యానికి ముందు నుంచే తెలంగాణ పోరాటాల పురిటి గడ్డ. మన తెలంగాణ మహాకవి దాశరధి కీర్తించినట్లుగా నా తెలంగాణ కోటి రతనాల వీణ. ఎందరో త్యాగధనులు, ఎన్నో వనరులు, మరెంతో చారిత్రక సంపద మన వారసత్వం. జిల్లా పరిషత్ చైర్మన్ ఎ.సందీప్‌రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్షా లోమ్, రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూనాయక్, జడ్పిటిసిలు బీరు మల్లయ్య, కుడుదల నగేశ్ ఉన్నారు.

## స్వేచ్ఛాయుత పాలనే కోరుకుంటున్నారు



ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాలు లేని స్వేచ్ఛాయుత పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, అలాంటి తెలంగాణ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా అన్నా రు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో అయిన జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో నేటి తెలంగాణ రాష్ట్రం పోరాటంలో మృతి చెందిన అమరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో సాబీర్‌పాషా మాట్లాడారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి.వీరస్వామి, వాసిరెడ్డి మురళి, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, నాయకులు పిడుగు శ్రీనివాస్, యూసఫ్, ధర్మరాజు, నాయకులు నేరెళ్ల రమేష్,బ త్తుల సురేష్, భాగ్యలక్ష్మి , మేదిని లక్ష్మి , కాటూరి రాము, లక్ష్మి నారాయణ, పుణ్ణంసింగ్, మిర్యాల రాము పాల్గొన్నారు.

# అలుపెరగని పోరాటాల ఫలితమే తెలంగాణ

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : రాష్ట్ర సాధనలో ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరి, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ప్రగతి సాధిస్తుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాహుల్ రాజ్‌ను పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా అధికారులు పూల మాలలు వేసి అమర వీరులను శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించుకోవడం సంతోషకర విషయమని పేర్కొన్నారు. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ పదో వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని అధికారులను కలెక్టర్ కోరారు. ఈ వేడుకల్లో జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్,జిల్లా ఎస్పీ బాలస్వామి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ మహేందర్, డీఎస్పీ రాజేష్, ఆర్డీవో రమాదేవి, డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు విజయలక్ష్మి, బ్రహ్మాజీ, ఇందిర, గోవింద్, నాగరాజు తో పాటు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయంలో వేడుకలు

ప్రజాపక్షం/సిద్ధిపేట ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం సిద్ధిపేట డిసిసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షులు తుమకుంట నర్సారెడ్డితో కలిసి సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ జాతీయ జెంఢాను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టన అధ్యక్షులు అత్తు ఇమామ్,నాయకులు గంప మహేందర్ రావు,దర్పల్లి చంద్రం,గుర్రం శ్రీనివాస్ రెడ్డి బోమ్మల యాదగిరి, దాస అంజన్న, కలిమొద్దీన్, బుచ్చిరెడ్డి, ఆనంద్, కృష్ణ, లక్ష్మీ, మహిపాల్ రెడ్డి, సాంబమూర్తి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం హన్మకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తొలుత హన్మకొండ అధలత్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపానికి సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యాలయంపై జాతీయ జెండాను తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎందరో విద్యార్థి, యువకులు ప్రాణ త్యాగం చేశారని, వారి ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. గడిచిన పదేళ్లకాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన పార్టీలను, ప్రజాసంఘాలను గుర్తించాలని, తెలంగాణ కోసం ఉద్యమించిన వారికి, ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలకు సరైన న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్,కొట్టెపాక రవి,ఏశబోయిన శ్రీనివాస్,బాషబోయిన సంతోష్, కండె నర్సయ్య, బత్తిని సదానందం,అనిల్ కుమార్, పూర్ణ చందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్




ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకొని 11 వ వసంతంలోకి అడుడిడుతూ ఉత్సాహ పూరిత వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. రాష్ట్రా వతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జాతీయ పతాకావిష్కరణ గావించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర సాదన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికి అభినందనలు తెలుపుతూ ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి ఆశయాలు,ఆకాంక్షల మేరకు రాష్ట్రాని జిల్లాను అభివృద్ధి పథంలో పయనించుటలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అంతకు ముందు సమీకృత కలెక్టరేటట్ లోపల తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి వందన సమర్పణ చేసి అమరువీరుల స్థూపం వద్ద పూల మాలలు వేసి అమరువీరులకు శ్రాద్ధాంజలి ఘటించారు. కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో తివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. డిఆర్‌డిఓ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దా అనే నినాదంతో ఏర్పాటుచేసిన ప్రదర్శన శాలను తిలకించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతకకార్యక్రమాన్ని తిలకించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రూపేష్ ,ట్రైనీ మనోజ్ అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ మాధురి , జిల్లా అధికారులు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి పునరంకితం కావాలి

### హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్



ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పునరంకితం కావాలని హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కలెక్టర్ ఎగురవేసిన అనంతరం మాట్లాడారు. అంతకు ముందు హన్మలకొండ అదాలత సెంటర్‌లో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధా రాణి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. సబ్బండ వర్గాలు సమిష్టిగా, స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొన్నాయని గుర్తు చేశారు. నేడు సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్య పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా,వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజి వాకడే, అదనపు కలెక్టర్‌లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసి అభివృద్ధికి తోడ్పడాలి : కలెక్టర్



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లాలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అందరం సీనియర్, జూనియర్ అన్న తేడా లేకుండా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కలిసికట్టుగా అంకితభావంతో పని చేసి అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా విజ్ఞప్తి చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రం లోని అమర వీరుల స్థూపానికి, ప్రొఫసర్ జయశంకర్ జయశంకర్ విగ్రహానికి ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పోలీసులచే గౌరవ వందన స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదేండ్లు నిండాయని అన్నారు. జిల్లా అంతటా దశాబ్ది వేడుకలను వైభవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పించారు. ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దశ దిశలా వెలుగులు విరజిమ్ముతూ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజలకు జవాబు దారీగా ఉండే ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పామని, దీంతో ప్రజలు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ప్రజాస్వామిక శకం ఆరంభమైందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరులను స్మరించుకుందాం

## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ విచ్చేసి అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌కు పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించుకుంటూ, జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు. ఈ వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టోప్పో, ఎం.డేవిడ్, ఆర్డీవో ఎల్.అలివేలు, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు, ప్రజలు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: జిల్లా సమగ్రాభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ పిలుపునిచ్చారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఆధివారం ఘనంగా జరిగాయి. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వపరిపాలన, సుపరిపాలన కోసం తెలంగాణ ప్రజలు 60 ఏండ్లుగా చేసిన పోరాటం ఫలించి 2 జూన్ 2014న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ఆరు దశాబ్ధాల పాలు జరిగిన పోరాటంతో వచ్చిన తెలంగాణ అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకుంటు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జిల్లాలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదల సంక్షేమలే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పట్టభద్రుల, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడం కోసం అనేక కార్యక్రమాలు చేపట్లామని, దీనితో అదనంగా 6.6 శాతం ఓటింగ్ పెరిగిందన్నారు. ఇలా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేస్తూ ప్రజల్ని చైతన్యం చేస్తూ ముందుకు పోవడం జరుగుతుందన్నారు.



# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు కోల్పోయిన అమరుల త్యాగాలు వెలకట్టలేనివని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఇతర అధికారులతో కలిసి అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చం పెట్టి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. సబ్బండ వర్గాలు సమష్టిగా, స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొన్నాయని గుర్తు చేశారు. ఉద్యమ కారులెందరో తమ ప్రాణాలను సైతం రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని కొనియాడారు. కేసీఆర్ పది సంవత్సరాల పాలనలో రాష్ట్రంలోని ఏ వర్గానికీ న్యాయం జరగలేదన్నారు. నేడు సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్య పాలన సాగుతోందన్నారు. పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమరయ్య, పిప్పాల రాజేందర్, క్యాతరాజు సాంబమూర్తి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## తలక్రిందులుగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తహసీల్దార్



ప్రజాపక్షం/వేలేరు : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సంధర్భంగా ఆదివారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ హెచ్ కోమి ఆధ్వర్యంలో జాతీయ జెండ ఆవిష్కరణలో బాగంగా జతీయ జెండాను ఆవిష్కరించే సమయంలో జాతీయ జెండాను తలక్రిందులుగా తహాశీల్దార్ హెచ్ కోమి ఎగుర వేయగా వేలేరు ఎస్సై హరిత కూడా పాల్గొని జాతీయ జెండాకు వందన సమర్పనచేసే సమయంలో తహాశీల్దార్ కోమి జాతీయ జెండతలక్రిందులుగా ఉన్నవిషయం తెలుసుకొని మల్లీ జాతీయ జెండాను క్రిందకు దింపి యధావిధిగా ఎగురవేయడం జరిగింది ఈకార్యక్రమంలో తహాశీల్దార్ హెచ్ కోమి,డిప్యూటి తహాశీల్దార్ వేణుగోపాల్,ఆర్ఐ సమ్మయ్య,ఎస్సై హరిత,ఎఎస్సై భీంరెడ్డి, రెవెన్యూ సిబ్బంది ,పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ సాధన కోసం పోరాడాలి

## సిపిఐ రాష్ట్ర నాయకుడు తాటిపాముల వెంకట్రాములు



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : తెలంగాణ తొలి దశ, మలిదశ పోరాట అమర వీరులందించిన స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన కోసం చైతన్యంతో పోరాడాలని సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం వరంగల్ కొత్తవాడలో జాతీయ పతాకాన్ని వెంకట్రాములు ఆవిష్కరించి మాట్లాడారు. అనేక పోరాటాలు, అశేష త్యాగాలు, బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం సిద్దించిందన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులు తెలంగాణ ప్రజలను గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని వారు చిరస్మరణీయులన్నారు. త్యాగాలు ఒకరివి, భోగాలు మరొకరివిగా ఇంకెంతకాలం ఉండాలన్నారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, బడుగు, బలహీన వర్గాల ప్రయోజనాల రక్షణ కోసం, సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కుల గణన జరగాలని, జనాభా ప్రాతిపదికన వారి అభివృద్ధికి, సంక్షేమానికి నిధులు కేటాయించాలన్నారు. రాజ్యాధికారంలో న్యాయమైన వాటా లభించినప్పుడే సామాజిక న్యాయం సమకూరుతుందని అందుకోసం నిరంతరం అంకితభావంతో ఉద్యమాలు నిర్వహించాలని వెంకట్రాములు అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కానుగంటి మోహన్ రావు, లింగబత్తిని శంకర్, బాసబత్తిని శ్రీనివాస్, పల్నాటి సుధాకర్, బొద్దుల బిక్షపతి, జహంగీర్, కరుణాకర్, అయుబ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

### అమరుల త్యాగాల ఫలితమే..



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ ఏర్పాటు అని సిపిఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఆదివారం జనగామలోని సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వయించారు. జాతీయ జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయన్నారు. అనేక మంది బలిదానాల మూలంగా తెలంగాణ వచ్చిందని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కొంది వశమే అయ్యిందన్నారు. తెలంగాణ ఏర్పడిన దశాబ్దం అయినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. గత పాలకులు ప్రజా సమస్యలు పట్టించుకోకపోగా, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ప్రతి పేదవాడులు ఉండేందుకు ఇళ్లు ఉండాలని, ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో సిపిఐ పాత్ర ఎనలేనిదన్నారు. కమ్యూనిస్టు పార్టీ కీలకంగా పనిచేసిందని, ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. తెలంగాణ ప్రజల ఆశలు, అవకాశాలైన నీళ్లు, నిధులు, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు అందే వరకు పోరాడుతూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాతూరి సుగుణమ్మ, జిల్లా నాయకులు మంగళంపల్లి జనార్ధన్, చొప్పరి సోమయ్య, జి కృష్ణ పాల్గొన్నారు.

### ప్రజా ఆకాంక్షను నెరవేర్చాలి

### ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి రమేష్



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితమే నేడు స్వరాష్ట్రం ఏర్పడిందని అమరుల త్యాగాలు మరువలేనిదని ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి కొమురయ్య భవన్‌లో సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా సిపిఐ జిల్లా సమితి నాయకురాలు కొరిమి సుగుణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మోట పలుకుల రమేష్ మాట్లాడుతూ, నాడు తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో అనేకమంది అమరులయ్యారని నేడు మలిదశ ఉద్యమంలో అనేకమంది విద్యార్థుల బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఇలాంటి రాష్ట్రంలో ప్రజా ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు పరిపాలన కొనసాగించాలని కోరారు. ప్రజలు కోరుకున్న విధంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని, ప్రజా ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గంగసరపు శ్రీనివాస్,ఎం విజేందర్, బ్రాంచ్ నాయకులు నూకల చంద్రమౌళి, తాళ్ల పోశం, కొమరయ్య, ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, పి శ్రీనివాస్, ఎల్ శంకర్, ఎన్ రమేష్, నవీన్ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### 12 వందల మంది అమరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ

### సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

ప్రజాపక్షం/సిద్ధిపేట ప్రతినిధి : ఎంతో మంది పోరాటం వారి త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గువారెడ్డి భవనం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సంధర్భంగా జాతీయ జెండాను సిపిఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి 10 సంవత్సరాలు పూర్తయిందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సకల జనులు ఉద్యమించారని 12 వందల మంది అమరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వాటి త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్,కనుకుంట్ల శంకర్,నాయకులు జేరుపోతుల జనార్దన్,పిట్ల మల్లేశం,కర్నాల చంద్రం,వేల్పుల ప్రసన్నకుమార్,కనుకయ్య,రాజు,శ్రీనివాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం తాజుద్దీన్



ప్రజాపక్షం/సదాశివపేట : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ కార్యాలయం ముందు జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ఆకాంక్షలతో ఆ రోజు సకల జనం అంతా మా రాష్ట్రం మాకు కా వాలని ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తనత ప్రాణా లు సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రం కోసం పెద్ద ఎత్తున ఉద్యమించారు. ఈ ఉద్యమంలో దాదాపు 1200 మంది విద్యార్థు ఆత్మ బలిదానం చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి తలొగ్గిన అప్పటి యూపి ఏ ప్రభుత్వం దిక్కు తోచని స్థితిలో తెలంగాణ రాష్ట్రాన్ని 2014 జూన్ 2న ప్రకటించడం జరిగింది. మనకు రాష్ట్రం సిధించి నేటికి 10 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో సిపిఐ పార్టీ కార్యాలయం ఆద్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా జాతీయ జెండా ఎగరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి షఫి, సాదకలి ,ముస్తాఫా దత్తు, స్వామి శివకుమార్ యాకుబలి, మహిళ నాయకులు లక్ష్మి పూలమ్మ రైహిమా బేగం జ్యోతి శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ప్రగతి బాటలు వేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి మహబూబ్ ఖాన్

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రానికి ప్రగతి భాటలు వేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని సాయుధ పోరాటం నుండి మొదలుకొని నేటి వరకు పేదలకు భూములు పంచిన చరిత్ర సిపిఐ దేనని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సిపిఐ సంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం సిపిఐ పార్టీ ఎన్నో క్రియాశీల ఉద్యమాలు చేసిందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో సిపిఐ పాత్ర కీయాశీలమైనదని పేర్కొనానరు. వచ్చిన తెలంగాణా ప్రజలకు నీళ్లు నిదులు, నియామకాలు, అందించడంలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఒక భరోసా కల్పించాలని పేద వారికి ఇండ్ల స్థలాలు, విద్య వైద్యం, ఉపాది, ఉద్యోగ అవకాశాలు, కల్పించాలని, తాగునీరు, సాగునీరు, ప్రాజెక్టులను నిర్మించాలని పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి తెలంగాణ రైతాంగాన్ని కాపాడాలని ప్రస్తుత ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు రవి,శ్రీనివాస్, కృష్ణా , మహేష్, అజయ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆగం

### సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాల సభకు పెరుగు కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో తెలంగాణ సిద్ధించే వరకు సిపిఐ చేసిన పోరాటాలు మరువలేనివి అన్నారు. పోరాటాల ద్వారా సిపిఐ తెలంగాణ రావడంలో ప్రముఖ పాత్ర వహించిందని అన్నారు. సాధ్ధించిన తెలంగాణలో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పదేళ్లపాటు తెలంగాణ వనరులను దోచుకుని రాక్షస పాలన చేసిందని నాటి ముఖ్యమంత్రి ప్రజలను కలవకుండా కార్మికులను కలవకుండా ఒంటెద్దు పోకడలకు పోయి పరిపాలన కొనసాగించాడు అన్నారు. అందుకే సిపిఐ కాంగ్రెస్‌తో జత కలిసి బిఆర్ఎస్‌ను ఓడించిందన్నారు. నూతన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలకు మంచి పాలన అందించాలని, ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, కార్మికుల విద్యార్థుల ఉద్యోగస్తుల అన్ని వర్గాల ప్రజల సమస్యలను కాంగ్రెస్ పార్టీ పరిష్కరించాలన్నారు. లేనియెడల తెలంగాణ ప్రజల కోసం సిపిఐ పోరాటం సాగిస్తుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి, నల్లా శ్రావణ్, వెలుగు శ్రావణ్, మాలోతు రవీందర్, కేదాసు రమేష్, జలగం ప్రవీణ్, ఆబోతు అశోక్, వంకాయల పాటి చిరంజీవి పాల్గొన్నారు.

# వైభవంగా తెలంగాణ పదేండ్ల పండుగ


పరేడ్‌గ్రౌండ్‌లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి


పరేడ్‌గ్రౌండ్‌లో హాజరయిన మహిళలు


పరేడ్‌గ్రౌండ్ ఉత్సవాలకు హాజరైన చుక్కా రామయ్య


ట్యాంక్‌బండ్‌పై జరిగిన ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులు


హాజరయిన మంత్రులు


తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి






పరేడ్‌గ్రౌండ్‌లో కార్యక్రమాలను తిలకిస్తున్న సిఎం కుటుంబసభ్యులు


అసెంబ్లీలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న స్పీకర్ ప్రసాద్, హాజరైన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు




పరేడ్‌గ్రౌండ్‌లో ఉత్సవాలకు హాజరయిన కూనంనేని సాంబశివరావు, చాడ వెంకట్‌రెడ్డి


సెక్రటేరియట్‌లో జెండా ఆవిష్కరిస్తున్న సిఎస్ శాంతాకుమారి

గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, చాడ వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, పశ్య పద్మ, కలకుంట్ల కాంతయ్య తదితరులు








## అమరులకు సిపిఐ నాయకులు ఘననివాళి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా స్వరాష్ట్రం కోసం తృణప్రాయంగా తమ ప్రాణాలర్పించిన అమరులకు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద అదివారం సిపిఐ నాయకులు నివాళులర్పించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, ఎన్.బాలమల్లేష్, ఇటినర్సింహ్మా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజెసాయిల్‌గౌడ్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయకార్యదర్శులు కమతం యాదగిరి, స్టాలిన్, వ్యవసాయ సంఘం రాష్ట్రఅధ్యక్షులు కలకొండ కాంతయ్య నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

### ప్రజల ఆశలను వమ్ము చేసిన కెసిఆర్ : నారాయణ

మాజీ సిఎం కె.చంద్రశేఖరరావు రాష్ట్ర ప్రజల ఆశలన్నింటిని వమ్ము చేశారని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ సిఎం, బిఆర్‌ఎస్ అధ్యక్షులు కె.చంద్రశేఖరరావు పదేళ్ల ఏళ్లపాలనలో అహంభావంతో పాటు చోటుచేసుకున్న అవినీతే ఆయన ఓటమికి బాటలు వేసిందన్నారు, తెలంగాణ పేరుతో రాజకీయపార్టీ పెట్టిన కెసిఆర్ నీళ్లు, నిధులు, నియామకాలు అందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని గద్దెనెక్కిన ఆయన తన కుటుంబసభ్యులను మాత్రం బాగానే అభివృద్ధి చేసుకున్నారని నారాయణ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్ చిత్తుగా ఓడిపోయినా కనీస జ్ఞానోదయం కలగలేదన్నారు. ఏ ఒక్కరి వల్లనో తెలంగాణ రాలేదని, ఎంతోమంది విద్యార్థులు, ప్రజల ప్రాణత్యాగాలతోనే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందన్నారు.

## భావోద్వేగానికి గురైన అందెశ్రీ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక ల్లో ప్రముఖ కవి అందెశ్రీ భావోద్వేగానికి గురయ్యారు. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లోఆదివారం జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ గీతంగా అధికారికంగా ప్రకటించి జాతికి అంకితం చేశారు. సిఎం ప్రకటన అనంతరం తాను రచించిన పాట ప్రారంభం కాగానే వేదికపై ఉన్న అందెశ్రీ భావోద్వేగానికి గురయ్యారు. ఆయన కళ్ల నుంచి ఆనంద బాష్పాలు రాలాయి. పాట ప్రదర్శితమౌతున్న సమయంలో ఆయన పులకించిపోయారు. దశాబ్దం కింద రాసిన తన పాట అధికార గీతంగా ప్రకటించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల సాకారం కావడానికి ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు నివాళి అర్పిస్తూ జై తెలంగాణ అని అందెశ్రీ నినదించారు.

# ఘనంగా అవతరణ దినోత్సవం

**రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**
**ప్రభుత్వ, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించిన నేతలు**
**పండుగ వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ధి ఉత్సవాలు**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా వైభవంగా జరిగాయి. వాడవాడల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. రాష్ట రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్‌లో వేడుకలు ఘనంగా జరుగగా, సాయంత్రం ట్యాంక్‌బండ్ వేదికగా ఉత్సవాలు కనుల పండవగా జరిగాయి. అవతరణ దినోత్సవ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల రాష్ట్ర, జిల్లా కార్యాలయాలు ప్రజా సంఘాలు కాలనీల అసోసియేషన్ల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నాటి తెలంగాణ ఉద్యమ ఘట్టాలను, నాడు ముళ్ల కంచెలతో నిషేధిత ప్రాంతంగా తలపించిన గన్‌పార్క్ పరిసరాలను గుర్తు చేసుకుంటూ ఉద్వేగానికి గురయ్యారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో జిల్లాల వారిగా ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఆవిర్భావ దినోత్సవలో భాగంగా రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జాతీయ జెండాను ఎగురవేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టరెట్‌లో జిలా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధుంభవన్‌లో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ జెండాను ఎగురవేశారు. నాంపల్లిలోని బిజెపి కార్యాలయంలో బిజెపి ఓబిసి జాతీయ అధ్యక్షులు ఎంపి డాక్టర్ లక్ష్మ ణ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా తెలంగాణ జన సమితి కార్యాలయంలో అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, బిఆర్‌ఎస్ రాష్ట్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో కార్యనిర్వహక అధ్యక్షులు మాజీ మంత్రి కె.తారక రామారావులు, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**రాజ్‌భవన్‌లో ఘనంగా వేడుకలు:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఆదివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ సిపి రాధాకృష్ణన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ గవర్నర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**అసెంబ్లీలో జెండాను ఆవిష్కరించిన స్పీకర్:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం శాసనసభ అవరణలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొన్నం ప్రభాకర్, పలువురు ఎంఎల్‌ఎలు , ఉన్నతా అధికారులు పాల్గొన్నారు.

**శాసన మండలిలో:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం శాసనమండలిలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు, ఎమ్మెల్సీలు, పలు వురు అధికారులు పాల్గొన్నారు.

**గాంధీ భవన్‌లో:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయం గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యనిర్వహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి రాష్ట్ర ఇంఛార్జ్ దీపాదాస్ మున్షి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు, రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్, రోహిత్ చౌదరీ, మాజీ ఎంపి వి. హనుమంతరావు, మాజీ మంత్రి గీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మరింత ఉన్నత శిఖరాలకు చేరాలి

వెంకయ్యానాయుడు



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యానాయుడు శుభాకాంక్షలు తెలిపారు. భిన్న సంస్కృతులను, భిన్న ప్రాంతాల ప్రజలతో మినీ భారత్ లాగా విలసిల్లే తెలంగాణ భిన్నత్వంలో ఏకత్వానికి, సౌభ్రాతృత్వానికి గొప్ప ప్రతీక అన్ని అన్నారు. భారత అభివృద్ధి పయనంలో రాష్ట్రం మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని మనసారా ఆకాంక్షిస్తున్నాన్నానని తెలిపారు.

## నిరంకుశపాలన నుంచి విముక్తి పొందాం..

**ఇక తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలి: కోదండరామ్**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సుధీర్ఘ పోరాట ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ తన కుటుంబ ఆస్తిగా చూశారని టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ విమర్శించారు. నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందామని, ఇక కీలకమైన తెలంగాణ రాష్ట్ర పురోగతికి అందరూ కలిసి ప్రయత్నించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని టిజెఎస్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని కోదండరామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రసాధనలో ప్రజల భాగస్వామ్యం, అమరుల త్యాగాలను చూసేందుకు కూడా కెసిఆర్ నిరాకరించారన్నారు. నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన సందర్భంగా తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలు జరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. అందరూ సమిష్టిగా నిలబడి, సంఘటితంగా తెలంగాణ అభివృద్ధికి తమవంతు పాత్రను పోషించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఏం చేయాలనే అంశంపై ప్రణాళికను రూపొందించి, వాటిని ప్రభుత్వం ముందు పెట్టాలని, ఆ ప్రణాళికలు అమలయ్యేలా చూడాలన్నారు. తెలంగాణ అభివృద్ధి అందరి సమిష్టి ప్రయత్నాలతోనే సాధ్యమని, ఇందుకు నిరంతరం ప్రయత్నించాలని కోరారు. నిరుద్యోగ సమస్య నుంచి అనేక అంశాలపై తాము గత ప్రభుత్వానికి అనేక విషయాలను, ప్రతిపాదనలు చేసినా పట్టించుకోలేదని, నిరంకుశంగా వ్యవహారించారని దుయ్యబట్టారు. తెలంగాణ అవతరణ ఉత్సవాలకు గత ప్రభుత్వం ఎవ్వరినీ దగ్గరకు రానివ్వలేదని, ప్రస్తుతం జరుగుతున్న ఉత్సవాలలో భాగస్వామ్యం కల్పించడం ఒక ప్రత్యేక అంశమని తెలిపారు. కార్యక్రమంలో టిజెఎస్ నాయకులు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వర్‌రావు, పల్లె వినయ్‌కుమార్, ఎం.నర్సయ్యగౌడ్, డాక్టర్ శంకర్ పాల్గొన్నారు. అంతకుముందు గన్‌ఫార్క్ వద్ద ఉన్న తెలంగాణ అమరుల స్థూపం వద్ద కోదండరామ్ నివాళ్లు అర్పించారు.



## పోస్టల్ బ్యాలెట్లే లెక్కించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌కు ఇండియా కూటమి నాయకులు అభిషేక్ మ నుసింఘ్వీ(కాంగ్రెస్), డి.రాజా(సిపిఐ), సీతారాం ఏచూరి (సిపిఐ(ఎం)) వినతిపత్రం సమర్పించారు.

**స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వండి...**

కౌంటింగ్‌కు సంబంధించిన అవలంభించాల్సిన విధానాలపై ఎన్నికల సంఘం స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేయాలని ఇండియా కూటమి కోరింది . ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి ఇండియా కూటమికి చెందిన 13 పార్టీల నాయకులు లేఖ రాశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా వివిధ పార్టీలు నియమించిన కౌంటింగ్ ఏజెంట్‌లు లేవనెత్తిన అభ్యంతరాలపై అధికారులు ఎన్నికల సంఘం ఆదేశాలు, లేదా మార్గదర్శకాలకు సంబంధించిన కాపీలు చూపించాలని కోరుతున్నారని ఇసి దృష్టికి తీసుకెళ్ళారు. కౌంటింగ్ సందర్భంగా వివిధ ఇసిఐ మాన్యువల్‌లను ప్రతి కౌంటింగ్ టేంటింగ్ వద్దకు వెంట తీసుకెళ్ళడం అసాధ్యమని తెలిపారు. ఎన్నికల సంఘం వెలువరించిన ఎన్నికల మ్యాన్యువల్‌లను, ఆదేశాలను, సర్క్యులర్‌లను తాము సంపూర్ణంగా పరిశీలించామని, వాటిలో కొన్ని అంశాలపై స్పష్టత లేదని పేర్కొన్నారు. ఉదాహరణకు కంట్రోల్ యూనిట్‌ల సురక్షిత రవాణను సిసిటివిల ద్వారా పర్యవేక్షించాలని, కంట్రోల్ యూనిట్‌లో అప్పటి తేదీ, సమయం పరిశీలించాలని, ప్రారంభ, ముగింపు సమయం, ఓటింగ్ తేదీకి సంబంధించి కౌంటింగ్ ఏజెంట్‌లతో ఆమోదం తీసుకోవడం వంటివి అనుబంధం ఎ లో లేవని తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్‌లు లెక్కింపు సందర్భంగా ఏ స్లిప్పులు, ట్యాగ్‌లు, వివరాలను పరిశీలించాలి, వీటిలో ఏవేవి కౌంటింగ్ సిబ్బంది చూపించాలి, అనే అంశాలపై సరైన మార్గదర్శకాలు లేవన్నారు. మొత్తం పోలైన ఓట్లు, మొత్తం అభ్యర్థుల పేర్లు, పార్టీలు,వారికి లభించిన ఓట్లు వంటి వివరాలు కౌంటింగ్ ఏజెంట్‌లకు సరిగా చూపిండచం లేదని, ఒకవేళ అడిగితే దానికి సంబంధించిన రూల్ చూపించాలని కౌంటింగ్ సిబ్బంది కోరుతున్నారని వివరించారు. గతంలో ఒక ఇవిఎంకు సంబంధించిన ఫలితాలను మరో ఇవిఎంకు ప్రకటించి అవతవకలకు కారణమైన సంఘటనలు ఉన్నాయనానరు. కాబట్టి కౌంటింగ్ ఏజెంట్లు అందరూ ఒక ఇవిఎంలోని ఫలితాలను సంపూర్ణంగా నమోదు చేసిన తరువాతనే మరో ఇవిఎం కౌంటింగ్ చేపట్టే విధంగా ఇసి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇసికి లేఖ రాసిన వారిలో మల్లిఖార్జున ఖర్గే (కాంగ్రెస్), శరద్ పవార్ (ఎన్‌సిపి), డి.రాజా(సిపిఐ), సీతారామ్ ఏచూరి (సిపిఐ(ఎం)), దీపాంకర్ భట్టాచార్య (సిపిఐ(ఎంఎల్)), అఖిలేశ్ యాదవ్ (ఎస్‌పి), అరవింద్ కేజ్రీవాల్ (ఆప్), టి.ఆర్.బాలు(డిఎంకె), ఫరూఖ్ అబ్దుల్లా (ఎన్‌సి), తేజస్వీ యాదవ్ (ఆర్‌జెడి), కల్పనా సోరెన్ (జెఎంఎం), అనిత్ దేశాయి(శివసేన (యుబిటి), ముఖేశ్ సహాని (విఐపి)లు ఉన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com



హైదరాబాద్ : రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీర్‌పేట్‌లోని హెచ్‌ఎండిఏ ప్రధాన కార్యాలయంలో కమిషనర్, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిషోర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎండిఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ ఆమ్రపాలి, ప్రధాన అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





హైదరాబాద్ : తెలంగాణ ఆబ్కారి భవన్‌లో పదవ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎక్సైజ్ కమిషనర్ ఇ. శ్రీధర్ జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమంతో జిల్లాకు విడదీయరాని అనుబంధం

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమంతో జిల్లాకు విడదీయరాని అనుబంధం ఉందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. ఆదివారం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం ప్రాంగణంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలకే పెద్ద పీటవేస్తుందన్నారు. పాలనలో పారదర్శకతతో పాటు ప్రజలకు జవాబుదారిగా ఉండే వాతావరణాన్ని నెలకొల్పుతుందన్నారు. అంకిత భావంతో,నీతి నిజాయితీ, నిస్వార్ధంగా పారదర్శకంగా పని చేస్తూ జిల్లా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని జిల్లా అధికారులకు కలెక్టర్ పిలుపునిచ్చారు.

**అధికారులపై కలెక్టర్ అసహనం...** తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో కలెక్టర్ శశాంక ప్రసంగిస్తున్న సమయంలో తరచూ మైక్ మొరాయించడం, నిర్ధేశిత సమయానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయకపోవడంపై అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని మధ్యలోనే ముగించేశారు. దీంతో ప్రదర్శనలకు వచ్చిన విద్యార్థులు నిరాశకు గురయ్యారు. దీనంతటికీ కారణమైన అధికారి నుంచి కలెక్టర్ సంజాయిషి కోరినట్లు తెలిసింది. అంతకు ముందు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో అమర వీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ శశాంక పూలమాల వేసి నివాళులర్పించారు. వేడుకల్లో రాచకొండ డిసిపి అరవింద్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, ఇబ్రహీంపట్నం ఆర్‌డిఓ అనంతరెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎర్రబెల్లి వెంకటేశ్వర్‌రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

### కట్టుదిట్టమైన భద్రత మధ్య ఓట్ల లెక్కింపు

కట్టుదిట్టమైన భద్రత మధ్య పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. ఆదివారం ఆయన 'ప్రజాపక్షం' ప్రతినిధితో మాట్లాడుతూ కౌంటింగ్‌కు నిర్వహనకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా 24గంటల ముందు నుండి మొదటి, రెండవ ర్యాండమైజేషన్‌ను నిర్వహించి కౌంటింగ్‌లో అపోహాలకు తావులేకుండా మూడు గంటల ముందు మూడవ ర్యాండమైజేషన్‌లో అధికారులకు ఏ అధికారి ఉండాలనేది కేటాయించడం జరుగుతుందన్నారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని, ఇందు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని వివరించారు. కౌంటింగ్ కేంద్రం చుట్టూ మూడంచెల పోలీసు భద్రత ఉంటుందని, సిసి కెమెరాల నిఘా మధ్య ఓట్ల లెక్కింపు కొనసాగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు తో పాటే ఇవిఎంలలోని ఓట్ల లెక్కింపు జరుగుతుందని, అందుకు అనుగుణంగా వేరువేరుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికల అధికారి చెప్పారు. చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామ శివారులోని బండారి శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగనుందన్నారు.

### ఓట్ల లెక్కింపులో 777 మంది సిబ్బంది

చేవెళ్ల పార్లమెంటు ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో మొత్తం 777 మంది సిబ్బంది పాల్గొనున్నారని కలెక్టర్ తెలిపారు. వీరిలో కౌంటింగ్ సూపర్ వైజర్స్ 227 మంది ఉండగా, కౌంటింగ్ అసిస్టెంట్స్ 273, మైక్రో అబ్జర్వర్లు 277 మంది ఉన్నారన్నారు. వీరంతా జూన్4న ఉదయం ఆరు గంటలకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకుంటారని రిటర్నింగ్ అధికారి శశాంక తెలిపారు.

# అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

**ప్రజాపక్షం/షాబాద్ :** అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీంభరత్ అన్నారు. ఆదివారం షాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయాశాఖ అధికారులు జెండ పండగ జరుపుకున్నారు. కార్యక్రమంలో శేఖర్, తమ్మలి రవీందర్, కుమ్మరి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



### సిపిఐ ఆధ్వర్యంలో వేడుకలు

**తుర్కయంజాల్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం తుర్కయంజల్ మున్సిపాలిటి సిపిఐ నాయకులు కాటంరాజు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పల్లపు శివకుమార్, వట్టి విజయ,పి కృష్ణ, శ్రీను, శ్రీకాంత్, నరసింహ పాల్గొన్నారు.

**నార్సింగి:** మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలతో పాటు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో జెండా ఎగరవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం జరుపుకున్నారు. నార్సింగి మున్సిపాలిటీలోమున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ జెండావిష్కరణ చేయగా. మణికొండ మున్సిపల్‌లో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ జండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాల విజయబాబు, మణికొండ మున్సిపల్ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి, నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, కౌన్సిలర్స్ దుర్గేష్ యాదవ్,శివారెడ్డి ,లక్ష్మి ప్రవళిక కిరణ్, లంకలా పద్మ వీరారెడ్డి, కుత్తడి నరేష్, సునీత గణేష్, యాదమ్మ, నార్సింగి మున్సిపల్ డిఈ నరసింహారాజు, మణికొండ మున్సిపల్ డిఈ దివ్యజ్యోతి, ఎఇ శ్రీనివాస్ మేనేజర్ యోగేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ అగ్రభాగాన నిలవాలి



**రంగారెడ్డి ప్రతినిధి:** ప్రజా ప్రభుత్వంలో దశాబ్ధి ఉత్సవాలు జరుపుకోవడం అనందంగా ఉందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాంపల్లిలోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జాతీయ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో మన తెలంగాణ అగ్రభాగాన నిలవాలి నిలవాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన, విద్యార్థి, మహిళా సంఘాల, నాయకులు పాల్గొన్నారు.

**అబ్దులాపూర్‌మెట్:** తెలంగాణ రాష్ట్ర వేడుకలు పెద్ద అంబర్‌పేట్ మన్సిపాలిటీ పరిధిలో ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకలు చైర్‌పర్సన్ చేవుల స్వప్న అధ్యక్షత నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ రవీంద్రర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ చామ సంపూర్ణరెడ్డి, కౌన్సిలర్ వడ్డెపల్లి విద్యావతి, పసుల రాజేందర్, దండెం కృష్ణరెడ్డి, చెవుల హరిశంకర్, కోఆప్షన్ సభ్యులు చర్లపల్లి శంకరయ్య, డిఇఇ శివానందం, మేనేజర్ కిరణ్, శానిటరి అధికారి దశరథ పాల్గొన్నారు.

**తట్టిఅన్నారంలో...** తట్టి అన్నారంలో మున్సిపాలిటీ వార్డు కార్యాలయంలో కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సింబంది పాల్గొన్నారు.

**యాచారం :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయలాలపై మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. తెలంగాణ అమర వీరులను స్మరించుకున్నారు. ఎంతో మంది అమర వీరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్టాన్ని సాదించుకున్నామని అందరు కొనియాడారు. యాచారం మండల ఎంపిడిఓ కార్యాలయంపై ఎంపిపి కొప్పు సుకన్యభాష, తహశీల్దారు కార్యాలయంపై తహశీల్దారు అయ్యప్ప,సహకారసంఘం కార్యాలంపై చైర్మన్ రాజేంధర్‌రెడ్డి, యాచారం పోలిస్‌స్టేషన్‌పై సిఐ శంకర్‌కుమార్, గ్రీన్ ఫార్మాసిటి పోలిస్టేషన్‌పై నర్సింహ్మా రాజు, వ్యవసాయ కార్యాలయంపై ఎఒ సంధిఫ్ , ట్రాన్స్‌కో కార్యాలయంపై ఎఈ సంధిఫ్, ఐకెపి కార్యాలంపై ఎపిఎం జెండాలను అవిష్కరించారు. అయా గ్రామ పంచాయతీ కార్యాలయాలపై మండల ప్రత్యేకాధికారులు జెండాలను ఎగుర వేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నరేంధర్‌రెడ్డి, ఎంపిఒ ఉమా రాణి, అర్ఐలు మరళి, రామకృష్ణ, సహకారసంఘం వైస్ చైర్మేన్ కారింగ్‌యాదయ్య , డెరెక్టర్లు మక్కపల్లి స్వరూప, మద్దెల శశికళ, మదుకర్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సిఈఒ నాగరాజు. గ్రామ పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు.

**కొత్తూరు:** ఎందరో అమరవీరుల త్యాగాలు, ఉద్యమ కారుల పోరాటలతో ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని కొత్తూరు ఎంపిపి పిన్నింటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తూరు మండల పరిషత్ కార్యాలయంతోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. అదే విధంగా మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపిడిఓ అరుందతి, డిటి జంగయ్య, ఎస్‌బిపల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, ఎంపిటిసి ఇందూరి శ్రీనివాస్‌లు ఉన్నారు.

**షాద్‌నగర్:** సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలోని లాల్‌పహాడ్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగయ్య మాట్లాడుతూ సకల జనుల పోరాటాల ఫలితం, అమర వీరుల త్యాగఫలమే ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ చౌదరిగూడ మండల కార్యదర్శి జిల్లెల వెంకట్‌రెడ్డి, కొందుర్గు మండల సహాయ కార్యదర్శి ఎ.చెన్నయ్య, చౌదరిగూడ మండల నాయకులు ఎం.కృష్ణ, బాలరాజ్, లింగమయ్య, లక్ష్మి , అనంత, యాదమ్మ, కొందుర్గు మండల నాయకులు సురేష్, యాదయ్య, భూపాల్, బికెఎంయు జిల్లా నాయకుడు రాములు పాల్గొన్నారు.









### పాత్రికేయుల పాత్ర గొప్పది

**షాద్‌నగర్:** తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని, ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గ్రహించాల్సిన అవసరం ఉందని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉద్యమంలో పాల్గొన్న గుడిపల్లి ప్రకాష్, మోహన్‌రెడ్డి, రంగనాథ్, ఖాజాపాషా, మన్సుర్ అలీఖాన్, భాస్కర్, రమేష్ (ప్రజాపక్షం)లతోపాటు వివిధ మండలాలకు చెందినజర్నలిస్టులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

### ఉద్యమ కారులకు ఘన సన్మానం

**షాద్‌నగర్:** తెలంగాణ ఉద్యమ కారులతోనే స్వరాష్ట్రం ఏర్పడిందని..సబ్బండ వర్గాలతో వైభవంగా తెలంగాణ దశాబ్దాల ఉత్సవాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించిందని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని షాద్‌నగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించడంతోపాటు జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం..ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం అంటూ గీతాలాపన చేశారు. ఫరూఖ్‌నగర్ ఎంపిడివో కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించడంతోపాటు తొలి, మలి దశ ఉద్యమ కారులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, భీష్వ కిష్టయ్య, కాంగ్రెస్ నేతలు శ్యాంసుందర్‌రెడ్డి, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, జడ్పిటిసి వెంకట్ రాంరెడ్డి, ఎంపిపి ఇద్రీస్ పాల్గొన్నారు.

### ఆకాంక్షలు నెరవేరాలి

**రాజేంద్రనగర్:** తెలంగాణ ఆకాంక్షలు నేరవేరినప్పుడే ఆనాటి పోరాటానికి, తెలంగాణకు అర్థం ఉంటుందని సిపిఐ రంగారెడ్డి కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాజేంద్ర నగర్ బుద్వేల్ రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యాలయంలో జాతీయ జెండాను అవిష్కరించి ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్, వనంపల్లి జైపాల్‌రెడ్డి,ఆఫీస్ కార్యదర్శి సత్యం,మున్సిఫల్ నాయకులు టీ.ఆనంద్, ఎల్లప్ప,వి.రాజు,జగదీష్,ఎన్.బాబు,సాయిలు,రాజు,పాండు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ :** బండ్లగూడ జాగీర్ మున్సిఫల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు మేయర్ లతా ప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, కమీషనర్ బి.శరత్ చంద్రతో కలిసి జాతీయ పతకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంతోష్ కుమారి, రాము, మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి,డిప్యూటీ ఇంజనీర్ డి.యాదయ్య, నాగరాజు పాల్గొన్నారు.







# ఉద్యమాలతోనే ప్రత్యేక రాష్ట్రసాధన



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** మీర్‌పేట మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ అమరవీరుల స్థూపం వద్ద మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. బాలాపూర్ చౌరస్తాలో మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఉద్యమాలు, బలిదానాలతోనే తెలంగాణ రాష్ట్రసాధన సాధ్యమయిందన్నారు. కార్యక్రమంలో మీర్‌పేట మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ ఎం.దుర్గాలాల్‌చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మీర్‌పేట బిఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి , కార్పొరేటర్లు మేకల విజయలక్ష్మి రవీందర్‌రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, రేఖా లక్ష్మణ్ ముదిరాజ్, సిద్దాల పద్మ అంజయ్య, సిద్దాల లార్డ్ బీరప్ప, అనిల్‌కుమార్‌యాదవ్, బొక్క రాజేందర్‌రెడ్డి, నాయకులు లతా శేఖర్, దిండు భూపేష్‌గౌడ్, శ్రీనునాయక్, శ్రీనివాస్‌గుప్త, గోపియాదవ్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

## సాహిత్య అకాడమీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ సంబరాలు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఏ జాతికైనా భాష, సాహిత్యము అత్యంత విలువైనవని, వాటిని కాపాడవలసిన బాధ్యత మనందరిదని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి అన్నారు. నేటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దమైన సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యాలయంలో కారదర్శి డా. నామోజు బాలాచారి కొత్తపల్లి జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో అకాడమీ సిబ్బంది సోమశిల తిరుపాల్, నవీన్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనలో ఆర్‌టిసి ఉద్యోగుల పాత్ర కీలకం : సజ్జనార్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణరాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా నిరుద్యోగులకు టిజిఎస్‌ఆర్‌టిసి శుభవార్త చెప్పింది. త్వరలోనే తెలంగాణ ఆర్‌టిసిలో 3 వేల ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ విసి.సజ్జనార్ వెల్లడించారు. తెలంగాణ అవతరణ దినోత్సవాల సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని బస్ భవన్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సజ్జనార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరులకు నివాళులర్పించారు. అనంతరం టిజిఎస్‌ఆర్‌టిసి భద్రతా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో భాగంగా 2011లో దేశ చరిత్రలోనే అతి పెద్ద సమ్మెగా నిలిచిన సకల జనుల సమ్మెలో ఆర్‌టిసి ఉద్యోగులు 'మేము సైతం' అంటూ 29 రోజులపాటు పాల్గొన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## హైదరాబాద్ అభివృద్ధిలో.. మెట్రో రైలు పాత్ర ఎంతో కీలకం

మెట్రో రైలు ఎండి ఎన్వీఎస్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గడిచిన పదేళ్లలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధించిందని మెట్రో రైలు ఎం.డి. ఎన్‌వివిఎస్ రెడ్డి తెలిపారు. అనేక రంగాల్లో వేగంగా దూసుకెళ్తూ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా రసూల్‌పురాలోని మెట్రో రైలు భవన్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. త్వరలోనే మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు సంబంధించి పనులు మొదలుపెట్టనున్నట్లు ఎన్‌వివిఎస్ రెడ్డి వెల్లడించారు.

## అమరవీరుల త్యాగ ఫలితం

జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితంగానే స్వరాష్ట్రం సిద్ధించిందని ఎం.డి. సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జలమండలిలో ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్ 2 స్వామి, ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌ను అభివృద్ధి చేద్దాం

గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేద్దామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ శ్రీలతరెడ్డి, కమిషనర్ రోనాల్డ్ రోస్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈఎన్‌సి జియోఉద్దీన్, ఈవిడిఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, సిఈ దేవానంద్, అదనపు కమిషనర్లు కె.శ్రీవాత్సవ, నళిని పద్మావతి, గీత రాధిక, సునంద, యాదగిరిరావు, సత్యనారాయణ, చీఫ్‌సిటీప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వరరెడ్డి, ఎస్టేట్ డైరెక్టర్ భాషా, చీఫ్ ఎంటమలాజిస్ట్ డాక్టర్ రాంబాబు, ఎసిపిలు శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మాడుగుల మండలం ఆర్కపల్లిగ్రామ, జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 2008–2009 సంవత్సర పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ ఆదివారం కురుమేడు గేటు దగ్గర గౌని చంద్రయ్య ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థులు అందరూ కుటుంబ సభ్యులతో కార్యక్రమం ఏర్పాటు చేశారు.



## ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి : ఈ నెల 4న జరగనున్న మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్‌కు కౌంటింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు ర్యాండమైజేషన్ నిర్వహించి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో అసెంబ్లీ సెగ్మెంట్‌లకు కేటాయించారు. ఆదివారం రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా సమక్షంలో ఎన్ఐసి సాఫ్ట్‌వేర్ రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించి 20 శాతం రిజర్వ్ కలిపి మహబూబ్‌నగర్ పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు కౌంటింగ్ కొరకు కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ , సూక్ష్మ పరిశీలకులను కేటాయించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏఆర్ఓ మోహన్ రావు, డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మెటిక్ అధికారి మూర్తి తదితరులు ఉన్నారు.

## గెస్ట్ హౌస్‌గా గవర్నమెంట్ ఆఫీస్

**ప్రజాపక్షం/మల్దకల్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రతిరోజు ఎంపీడీవో హరికృష్ణ , జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి గెస్ట్ హౌస్ గా మార్చుకున్నారని, బట్టలు ఉతుకోవడం, స్నానం చేయడం వంటివి చేస్తున్నారని అక్కడున్న ప్రజలు అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ప్రజాపక్షం రిపోర్టర్ ఆదివారం ఉదయం ఏడు గంటలకు వెళ్లి చూసేసరికి ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి పాయింట్, సెట్టు వేసుకుంటూ కనపడ్డాడు. అనంతరం నల్గొండ జిల్లా నుండి ఎంపీడీవో హరికృష్ణ మల్దకల్ ఎంపిడిఓ కార్యాలయానికి బదులుపై వచ్చారు. ఈ కార్యాలయాన్ని తన ఫామ్ హౌస్‌గా మార్చుకున్నారని తెలిపారు. తక్షణమే ఈ అధికారుల మీద జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




## సూదిమందు వికటించి గర్భిణి మృతి

### ఆస్పత్రి ఎదుట బంధువులధర్నా

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. పురిటినొప్పులతో వచ్చిన ఏడునెలల ఓగర్భిణి మహిళకు సూదిమందు ఇచ్చారు. ఆమందువికటించి గర్భిణిమహిళ మృతిచెందిన ఘటన ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని ప్రియాంక ఆస్పత్రిలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తాడూర్ మండలకేంద్రానికి చెందిన మహేందర్, పద్మ(36) వీరికి ఒకకు మార్తె ఉంది. అయితే రెండోసారి గర్భందాల్చి ఏడునెలలుకావడంతో నొప్పులు వస్తున్నాయని పట్టణంలోని ప్రియాంక ఆస్పత్రిలో ఆదివారం ఉదయం 7గంటలకు వెళ్లారు. ఆస్పత్రిలో డాక్టర్ లేకపోవడంతో అందులో పనిచేసే నర్సులు స్కానింగ్‌చేసి సూదులు ఇచ్చారు. కొద్దిసేపటికి పరిస్థితి విషమించడంతో జిల్లా ఆస్పత్రికి తీసుకువెళ్లాలంటూ బాధితులకు నర్సులు చెప్పారు. అంతలోనే గర్భిణీమహిళ మృతిచెందింది. దీంతో ఆస్పత్రివర్గాల నిర్లక్ష్యంతోనే మహిళ మృతిచెందిందని బంధువులు ఆస్పత్రిముందు బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. మృతికి కారణమైన ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## బిఆర్‌ఎస్ సంబరాలు

**ప్రజాపక్షం/వెల్దండ :** ఇటీవలే జరిగిన శాసనమండలి ఎన్నికలలో స్థానిక సంస్థల ఎంఎల్‌సి పదవికి కల్వకుర్తి ఎంఎల్‌ఎ కసిరెడ్డినారాయణరెడ్డి రాజీనామాచేయగా గత నెలల్లో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో ఎంఎల్‌సిగా గెలుపొందిన నవీన్‌రెడ్డి మండలకేంద్రంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై బిఆర్‌ఎస్‌శ్రేణులు ఘనంగా సంబరాలను నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా మాజీ వైస్‌ఎంపిపి వెంకటయ్యగౌడ్, సీనియర్ నాయకులు చల్లమధుసూదన్‌రెడ్డిల ఆధ్వర్యంలో బాణాసంచాపేల్చి అనంతరం సీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీవైస్‌ఎంపిపి వెంకటయ్యగౌడ్, సింగిల్‌విండోడైరెక్టర్ శేఖర్‌ముదిరాజ్, సీనియర్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, మాజీసర్పంచ్ తిరుమలరావు, పర్వతాలు, మాజీఉపసర్పంచ్ నిరంజన్, నర్సింహ్మాముదిరాజ్, హన్మంత్‌నాయక్, భీమయ్యగౌడ్, సోమయ్య, జంగయ్య, సౌజ్యానాయక్, కొండల్‌యాదవ్, పోలేరాజు, శ్రీను, లాలయ్య, అశోక్, జోగురవి పాల్గొన్నారు.

## పాఠశాల కరస్పాండెంట్‌పై హత్యాయత్నం

**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు మండల కేంద్రానికి సమీపంలో ఉన్న మాంటిసోరి పాఠశాల కరస్పాండెంట్ రాజేంద్రగౌడ్ పై శనివారం అర్థరాత్రి అత్యాయత్నం జరిగింది. తీవ్రంగా గాయపడ్డ రాజేంద్రగౌడ్‌ని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ హరి ప్రసాద్ రెడ్డి తెలియజేశారు.

పట్టపగలే చోరీ

## బంగారం, వెండి నగదు అపహరణ

**ప్రజాపక్షం / వీపనగండ్ల :** మండల కేంద్రమైన వీపనగండ్లలో పట్టపగలే ప్రధాన రోడ్డు పక్కనే ఉండే ఇంట్లో దొంగలు పడి బంగారం , వెండి , నగదును అపహరించకపోయిన ఘటన ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు చోటు చేసుకుంది. బాధితులు కనమోని సత్యనారాయణ రాదమ్మ దంపతులు ఉదయం 10 గంటలకు పిల్లలకు కొత్త బట్టలు తేవడానికి ఇంటికి తాళం వేసి ద్విచక్ర వాహనంపై వనపర్తికి బయలుదేరినట్లు బాధితులు తెలిపారు. కొద్ది దూరం వెళ్లే సరికి ఇంటి తలుపులు తెరుచుకొని ఉన్నాయని దొంగలు పడినట్లు ఫోన్ రావడంతో వెన్ను తిరిగి రావటం జరిగిందని తెలిపారు. ఇంటికి వేసిన తాళం విరగొట్టి ఉందని, బీరు పగలగొట్టి 8 తులాల బంగారు గొలుసులు, 12 తులాలా వెండి గొలుసులు, రూ. 56,500 నగదును తీసుకెళ్లినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ నందికర్ ఘనట స్థలాన్ని పరిశీలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఆదివారం రోజు ఉదయం స్థానిక పెట్రోల్ పంపు దగ్గర డిసిఎం, మోటార్ సైకిల్ ఢీ కొనగా అదే గ్రామానికి చెందిన ఆనంద్ సాగర్ (40) తీవ్రంగా గాయపడటంతో గ్రామస్తులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. వాహనాల వేగాన్ని ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించకపోతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నెలకొంటాయని, ప్రతి ఒక్కరు రహదారి నిబంధ లు పాటించాలని స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ హరిప్రసాద్ రెడ్డి అన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



### పోలీసు హెడ్క్వార్టర్స్ నందు

ప్రజాపక్షం /మహబూబ్‌నగర్ ప్రతినిధి : జోన్ 7 జోగులాంబ కార్యాలయం నందు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన జోన్ 7 జోగులాంబ డిఐజి ఎల్ .ఎస్ . చౌహాన్ , ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, ఐపీఎస్ చేశారు.

**సిపిఐ ఆధ్వర్యంలో ...**

వెంకటరామిరెడ్డి భవన్ సిపిఐ ఆఫీస్‌లో జెండా ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10 సంవత్సరాలు పూర్తయిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిందని నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 23 జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయాలని పోరాటం నిర్వహించిన పార్టీ సిపిఐ నే అని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు పి.సురేష్, పట్టణ కార్యదర్శి బిఆర్ విల్సన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాన్ భాష ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మ ణ్ పాలమూరు యూనివర్సిటీ జిల్లా అధ్యక్షులు లక్ష్మ ణ్ , పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి నాయకులు పవన్‌కుమార్ రెడ్డి, పట్టణ నాయకులు చింతకుంట గోపాల్ బండారి రాములు డ్యాం అంజి, ఐజ రమేష్ గుడ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

### జడ్చర్ల కోర్టులో ...

ప్రజాపక్షం/జడ్చర్ల : ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, జడ్చర్ల కోర్టులో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి లక్ష్మి అడిషనల్ కోర్టు జడ్జి ముద్దాసలి జడ్చర్ల అడ్వకేట్ అసోసియేషన్ బార్ ప్రెసిడెంట్ కే జంగయ్య తదితరుల ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాలొన్న కోర్టు సిబ్బందిని న్యాయమూర్తి లక్ష్మి, ముద్దాసలి ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలలో మహేశ్ కుమార్, హేమలత, శివకుమార్, కైకేయి, తదితరులు ఉన్నారు. సీనియర్ న్యాయవాదులు మాజీ బార్ అధ్యక్షులు వి.మహేశ్వర్ రెడ్డి, తిరుపతి మాలిక్ , షాకీర్, విశ్వేశ్వర్, లతో పాటు ప్రస్తుత బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు యాదిరెడ్డి, జనరల్ సెక్రెటరీ ఆర్. శ్రీనివాసులు గౌడ్, మరో కార్యదర్శి చల్లా రాములు, తదితర న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఎందరో అమరవీరుల త్యాగఫలితం

ప్రజాపక్షం/మల్దకల్‌: జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తాహసిల్దార్ జుబేర్ మొహిద్దిన్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగరవేసి, విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న, డిప్యూటీ తాహసిల్దార్ ఝాన్సీరాణి, సీనియర్ అసిస్టెంట్ అశోక్, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, శ్రీనివాసులు, పరుశరాములు, ఆర్ఐ మద్దిలేటి నాగిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ సాయి , తాహిసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### టిఆర్‌ఎస్ పోరాటాల ఫలితంగానే

అమరుల త్యాగాలు టిఆర్‌ఎస్ పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిందని ఎంపీపీ వై.రాజారెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపును పురస్కరించుకొని ఆదివారం జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఎంపీపీవో కార్యాలయంలో ,ఎంపీపీ రాజారెడ్డి ,వైస్ ఎంపీపీ వీరున్న చేతుల మీదుగా జాతీయ జెండా ఎగురవేసి ,విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాహసిల్దార్ జుబేర్ మొహిద్దిన్, ఎంపీడీవో హరికృష్ణ, టిఆర్‌ఎస్ నాయకులు మధు, నరేందర్, మాజీ కోఆప్షన్ నెంబర్ మహబూబ్ అలీ, తాహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### పోలీస్ స్టేషన్లో...

**ప్రజాపక్షం/రాజోలి :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జగదీశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పలు మండలాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె. రక్షిత మూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, డిసిఆర్‌బి, డిఎస్పీ కృష్ణ కిషోర్ , ఎస్బి ఇన్‌స్పెక్టర్ ముని, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, శ్రీనివాస్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఆర్ఐలు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**వీపనగండ్లలో .....**

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటై పది వసంతాలు కావడంతో ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా పదేళ్ల పండుగగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కల్వరాల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

**వనపర్తి టౌన్‌లో ....**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ , ఏఐటియూసి జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ న్కొ చెప్పారు. ఆదివారం వనపర్తి పట్టణం శ్వేతా నగర్ సిపిఐ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. జాతీయ జెండాను పట్టణ కార్యదర్శి రమేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె. నరేష్ , సురేష్ , కొండన్న, రాంబాబు, విష్ణు, చిన్న వెంకటేష్ , వెంకటమ్మ స్వామి, కుర్మయ్య, పాషా తదితరులు పాల్గొన్నారు.







**కొత్తకోటలో ....**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొత్తకోట మండలంలోని కనిమెట్ట గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రధాన కార్యదర్శి నాగరాజ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మ ణ్ , గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాదంరాణి పరమేష్ , తాజా మాజీ వార్డు మెంబర్లు వాకిటి గణం పరశురాములు, సురేష్ కుమార్ యాదవ్ , బాబు, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చిన్నంబావిలో ....**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు బాణాసంచాలతో భారీ స్లోగన్స్ తో వందేమాతరం గీతంతో స్టాటు చేస్తూ జనగణమన గీతంతో అంగరంగ వైభవంగా మండల కేదంంలో వేడుకలు జరిగాయి. జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి మండల కేంద్రంలో కాంగెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు.

### నాగర్‌కర్నూల్‌లో..

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ ప్రతినిధి :** పట్టణంలోని జిల్లాకోర్టు ఆవరణలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణదినోత్సవాన్ని జిల్లాకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు జాతీయజెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి మౌనిక, మొదటి ఆడిషనల్‌జూనియర్ సివిల్‌జడ్జి మమతారెడ్డి, నాగర్‌కర్నూల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, జనరల్ సెక్రటరీ పర్వత్‌రెడ్డి పాల్గొన్నారు.

**వెల్దండలో**

తెలంగాణరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంపై ఎంపిపి విజయ, తహసీల్దార్ కార్యాలయంలో రవికుమార్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ స్వరూప, సర్కిల్‌కార్యాలయంపై విష్ణువర్ధన్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రవి, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ ,వైస్‌చైర్మన్ ఎనుములరాజేందర్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో మంజుల, సెర్ప్ కార్యాలయంలో ఏపిఎం రాములునాయక్, విద్యుత్‌కార్యాలయంపై ఏఈ సూర్యంనాయక్ జాతీయజెండాలను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.





### ఉద్యమకారులను సన్మానించడం నాఅదృష్టం

### ఎంఎల్‌ఏ కసిరెడ్డినారాయణరెడ్డి

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** ఉద్యమకారులను సన్మానించడం నాఅదృష్టమని ఎంఎల్‌ఏ కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపందగ్గర తెలంగాణ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పివైస్‌చైర్మన్ బాలాజిసింగ్, తాలుకాజేఏసి చైర్మన్ కానుగుల జంగయ్య, 1969 ఉద్యమకారులు లెక్చరర్ బాలయ్య, సుధాకర్, చంద్రయ్య, వెల్దండ జేఏసి రజాక్, ఆమన్‌గల్ జేఏసి చైర్మన్ శివలింగం, వంగూరు జేఏసిచైర్మన్ రాజేందర్‌రెడ్డి, గోపాల్, సుదర్శన్‌రెడ్డి, రాములు, సుధాకర్ పాల్గొన్నారు.

### సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/వెల్దండ :** మండలకేంద్రంలోని శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి విజయ, విండోడైరెక్టర్ మట్టవెంకటయ్యగౌడ్, భూపతిరెడ్డి, ముదిగొండ రమేష్, ఎర్రశ్రీనుముదిరాజ్, కడురాంనాయక్, పత్యానాయక్, క్రిస్టల్, మట్టభరత్‌గౌడ్, పుల్లారావు, రాము, గజిని,శ్రీను పాల్గొన్నారు.



### తెలంగాణ ప్రపంచదృష్టిని ఆకర్షిస్తుంది

### జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్రప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తోంది. రైతుల సంక్షేమానికి వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలుచేస్తూ రైతుభరోసా, రైతులరుణమాఫి పథకాల అమలుతోపాటు వ్యవసాయ కమీషన్ ఏర్పాటుదిశగా ప్రయత్నాలు ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని పోలీస్‌పరేడ్ మైదానంలో ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి గైక్వాడ్‌రఘునాథ్‌వైభవ్, అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, ఎంఎల్‌ఏ రాజేష్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## అమెరికాలో ప్రభాకర్‌రావును కలిసిన హరీశ్ రావు

### కలువలేదని ప్రమాణం చేస్తారా? ..

### మంత్రి కోమటిరెడ్డి సవాల్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయటకు రావడంతో మాజీ మంత్రి హరీశ్ రావు అమెరికాకు వెళ్లి, దొంగచాటుగా ప్రభాకర్ రావుతో కలిసి వచ్చారని ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. ప్రభాకర్ రావు హైదరాబాద్‌కు రాకుండా అడ్డుకునేందుకే హరీశ్‌రావు అమెరికాకు వెళ్లారన్నారు. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు తర్వాత బిఆర్‌ఎస్‌లో ఎవ్వరూ ఉండబోరన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మే 26న ఎమిరేట్స్ ఫ్లైట్ నెంబర్ ఇకె 525లో హరీశ్‌రావును కెసిఆర్ అమెరికాకు పంపించారన్నారు. అమెరికాలో ప్రభాకర్ రావును తాను కలవలేదని హరీశ్‌రావు ప్రమాణం చేయడానికి సిద్ధమా? అని సవాల్ విసిరారు. హరీశ్‌రావు ఎవరికి చెప్పకుండా అమెరికాకు వెళ్లాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ప్రభాకర్ రావును వెంటనే వచ్చి పోలీసులకు లొంగిపోవాలని కెసిఆర్ చెప్పాలని, కెసిఆర్ కూడా తన తప్పు ఒప్పుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. తెలంగాణ ప్రజలపైన కెసిఆర్‌కు ఏమాత్రం ప్రేమ లేదన్నారు. మంత్రి పదవి రాలేదనే కారణంతోనే కెసిఆర్ తెలంగాణ ఉద్యమం చేపట్టారని, అమాయకులను రెచ్చగొట్టారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్‌తో భోజనం చేయాలంటే రూ. లక్ష రూపాయాలు వసూలు చేశారన్నారు. తెలంగాణ ప్రజలంతా సోనియాగాంధీకి రుణపడి ఉండాలని కెసిఆర్ చెప్పారని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి సోనియా గాంధీని కలిసి ఆమె కాళ్లు మొక్కారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి గుర్తు చేశారు. కెసిఆర్ అధికారంలోనికి వచ్చిన తర్వాత చేపలు, గొర్రెల పంపిణీ పేరుతో వేల కోట్ల రూపాయలను తిన్నారని ఆరోపించారు. ప్రపంచంలో వింత అని చెప్పిన మేడిగడ్డ మూడేళ్లలోనే కూలిపోయిందని, మేడిగడ్డ మరమ్మతులు చేపట్టినా గ్యారంటీ లేదని ఎన్‌డిఎస్‌ఎ నివేదిక స్పష్టం చేసిందని వివరించారు. బిఆర్‌ఎస్ చేసిన రైతు రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందని, వందల ఎకరాల ఉన్నవారికి కూడా రైతు బంధు వేశారన్నారు. 70వేల మంది టీచర్లు రిటైర్ అయినా డిఎస్సి నిర్వహించలేదని మండిపడ్డారు. ఆగస్టు 15 న రూ.2లక్షల రుణమాఫీ చేయబోతున్నాని పునరుద్ఘాటించారు.

## కలిసినట్టు రుజువు చేస్తే ముక్కునేలకు రాస్తా...

### రుజువు చేయకపోతే నువ్వు ముక్కనేలకు రాసి...

### బహిరంగ క్షమాపణ చెప్పాలి: హరీశ్ రావు ప్రతిసవాల్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తాను అమెరికాలో ప్రభాకర్ రావును ని కలిసినట్లు రుజువు చేస్తే అమరవీరుల స్థూపం ముందు ముక్కు నేలకు రాయడానికి సిద్ధమని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రుజువు చేయకపోతే మంత్రి వెంకట్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పి, అమరవీరుల స్థూపం ముందు ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి ఏ సమయం చెబితే ఆ సమయానికి తాను అమరవీరుల స్థూపం వద్దకు వస్తానన్నారు. మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యాలపై హరీశ్‌రావు ఆదివారం స్పందించారు. తాను తన కుటుంబ సభ్యులతో విదేశాలకు వెళ్ళిన మాట వాస్తవమని, అయితే తాను అమెరికా వెళ్లి, ప్రభాకర్ రావును కలిసినట్టు మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడారని, ఆయనకు మతిభ్రమించిందని, డాక్టరుకు చూపించుకోవడం మంచిదని సూచించారు. తాను ఏ దేశం వెళ్లాను, ఏ హోటల్‌లో ఉన్నానో వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని, తన పాస్‌పోర్ట్ సహా వివరాలతో బహిరంగ చర్చకు వస్తానని, కనీస జ్ఞానం లేకుండా పబ్లిసిటీ కోసం కోమటిరెడ్డి మాట్లాడటం చౌకబారుతనమని మండిపడ్డారు. కోమటిరెడ్డి తన వద్ద ఉన్న వివరాలతో రుజువు చేయాలని, ఆధారాలతో రావాలని డిమాండ్ చేశారు. టీవీల్లో బ్రేకింగ్ స్క్రోలింగ్‌ల కోసం చిల్లర వ్యాఖ్యలు చేయడాన్ని మానుకోని, ఇప్పటికైనా పాలనపై దృష్టి సారించాలని హరీశ్ రావు సూచించారు. నిరాధార నిందలు వేసి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనుకునే చౌకబారు ప్రయత్నాలు మానుకొని , హుందాతనాన్ని నిలపుకోవాలని ఆయన మంత్రి కోమటిరెడ్డికి సూచించారు.

## అమరవీరుల త్యాగాలను మరువలేం

**ప్రజాపక్షం/కోట్‌పల్లి :** తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చు కోవడంలో ఎంతో మంది ప్రాణాలను అర్పించడం తోనే తెలంగాణ రాష్ట్ర సిద్ధించిందని గుర్తు చేస్తు ఆది వారం అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటు అమర వీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్ళనర్పించారు. ముందుకు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ ఐ శ్రవంతి, తహసీల్దారు కార్యాలయంలో ఆశాజ్యోతి, ఎంపిడిఒ కార్యాలయం వద్ద డ్యానియెల్, బస్టాండ్ వద్ద ఆయా పార్టీలకు చెందిన నాయకులు జెండావిష్కరణ చేయగా.. ఆయా గ్రామ పంచాయతీల్లో స్థానిక నాయకులు పంచాయతీల వద్ద జెండాలను ఎగురవేశారు. మాజీ జడ్పీటీసీ అంజయ్య, మాజీ మాత్స్యశాక చైర్మన్ బందెయ్య, మాజీ ఉపసర్పంచ్ జంగం సంగయ్య, మాజీ ఎంపీటీసీ సమ్మయ్య, జబ్బర్, బిజేపి యువ నాయకులు ఎంపీటీసీ బందెయ్య, తలారి రాజు, తుమ్మలి రాజు, శివకుమార్, మొనాచారీ, బాస్కర్, రవి, రావిరాల రవి, గాజుల అనిల్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులుపాల్గొన్నారు.

## బంట్వారంలో భారీ వర్షం

వాగులో కొట్టుకుపోయిన కారు

**ప్రజాపక్షం/బంట్వారం :** రాత్రి కురిసిన భారీ వర్షానికి బంట్వారం మండల పరిధిలో ఉన్న నా గ్వారం గ్రామ శివారులు వాగులో కారు కొట్టుకుపోవడం జరిగింది. సమాచారం తెలుసుకున్నా పో లీసు సిబ్బంది అక్కడ చేరుకోని వాగులో కొట్టుకుపోయిన వారిని గాలించగా నాలుగురు వ్యక్తుల చెట్ల కోమ్మల సహయంలో ఒడ్డు చేరుకోని సురక్షితంగా చేరుకున్నారు. వారు పరిగి మండలని చెందిన నజీరబాద్ తాండా చెందిన వ్యక్తులుగా గుర్తించినట్లు సమాచారం. వాగులో కోట్టుపోయిన కారు కోసం గాలిస్తున్నట్లు బంట్వారం ఎస్ఐ శ్రీశైలం తెలిపారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం సకల జనుల పోరాటం, అమర వీరులు త్యాగ పలితమే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ అన్నారు. ఈసిఐఎల్‌లోని సిపిఐ కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న తోటపల్లి శంకర్ మాట్లాడుతూ నీళ్ల నిధులు, నియామకాల పేరిట జరిగిన మహోన్నత పోరాటమే ప్రత్యేక రాష్ట్ర సాధన అన్నారు. రాష్ట్ర సాధనలో సిపిఐ కీలక పాత్ర వహించిందన్నారు. పదేళ్ల పాటు పాలించిన గత ప్రభుత్వం చేసిన మోసాల ఫలితంగానే ఇటీవలి ఎన్నికల్లో ఓటమి పాలైందన్నారు. సిపిఐ కాప్రా మండల కార్యదర్శి ఎల్లయ్య, జిల్లా నాయకులు లక్ష్మణ్, కీసర మండల సహాయ కార్యదర్శి వి.రవి నాయక్, పార్టీ సీనియర్ నేతలు ఎం. అశోక్‌చారి, సూర శ్రీను, మహిళా సమైక్య నాయకురాలు మల్లిక, ఎఐటిసి నేతలు మహేష్, నాగేష్, కృష్ణ పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ ఘనంగా ఉత్సవాలు



**ప్రజాపక్షం/దుండిగల్:** తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించుకొని 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను మున్సిపల్ చైర్మన్ సుంకరి కృష్ణవేణి కృష్ణ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తృణప్రాయంగా త్యజించి అమరులైన తెలంగాణ ఉద్యమకారులందరి త్యాగాలకు చిహ్నంగా నిర్మించుకున్న పూలమాలలతో అలంకరించిన అమరవీరుల స్థూపం ముందు వినయంతో కృతజ్ఞతా భావంతో కార్యక్రమంలో భాగస్వాములైన వారంతా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించరు. కమిషనర్ సత్యనారాయణ రావు, తాసిల్దార్ మతిన్, వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు భరత్ కుమార్, మౌనిక విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ ఏఈ ప్రవీణ్ కుమార్,మేనేజర్ నర్సింలు మున్సిపల్‌సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో ఆవిర్భావ దినోత్సవం



**పజాపక్షం/నాగారం/దమ్మాయిగూడ:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.దమ్మాయిగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆవరణలో మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్‌గౌడ్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహర్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు,వైస్ చైర్మన్లు మల్లేష్ యాదవ్,మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో..



**ప్రజాపక్షం / మల్కాజిగిరి:** తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, పలు కూడళ్లలో పతావిష్కరణ చేసి, అమర వీరులకు నివాళులర్పించటం ద్వారా ఘనంగా నిర్వహించారు. వినాయక్‌నగర్ డివిజన్ చౌరాస్తాలో వినాయక్‌నగర్ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్ జాతీయ జెండా ఎగుర వేసిన కార్యక్రమంలో వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి , ఓబిసి జిల్లా అధ్యక్షుడు మంగేష్, వెంకటేష్, రాము యాదవ్, నరేష్, సాయి సురేష్, గోపాల్, శ్రీకాంత్, బజ్‌రంగ్, జగదీష్ చారి, అజయ్, మహేష్, రాజేష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు. మల్కాజిగిరిలో.... మల్కాజిగిరి చౌరాస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పతాకావిష్కరణ చేసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఉద్యమ కారులు రాందాస్, సంతోష్ ముదిరాజ్, మోతె సాయికుమార్, నయీమ్ ఖాన్, కొలుములు లక్ష్మణరావు, చంద్రశేఖర్, అరుణ్, ములుగు శీను, పార్థసారథి, లతా చంద్రశేఖర్, ఇస్తారి, శంకర్,కృష్ణంరాజు తదితర ఉద్యమకారులను సన్మానించారు. స్థానిక కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్‌కు చెందిన బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, ఎస్ఆర్ ప్రసాద్, శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్ కొండ గౌడ్, ఉమేష్ సింగ్, ప్రభావతి, బ్రహ్మయ్య, సుమలత యాదవ్, పుష్పలత, కనక లక్ష్మి , పిట్టల నాగరాజు, ఫరీద్, ఫారుక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వెస్ట్ శ్రీకృష్ణనగర్‌లో....తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వెస్ట్ శ్రీకృష్ణనగర్‌లో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ జాతీయ జెండా ఎగురవేసి అమరవీరులను స్మరించుకొంటూ వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బాలబాలికల నృత్య ప్రదర్శనలు, గానాలాపనలు పలువురిని ఆకట్టుకొన్నాయి. మల్కాజిగిరి చౌరాస్తాలో...మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి మల్కాజిగిరి చౌరాస్తాలో పతాకావిష్కరణ గావించి ఉద్యమ కారులను సన్మానించారు. రాచకొండ కమిషనరేట్‌లో...రాచకొండ కమిషనరేట్‌లో కమిషనర్ తరుణ్‌జోషి జాతీయ పతాకాన్ని అవిష్కరించారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసం సేవాభావంతో

# కదిలి రావాలి

మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** త్యాగధనుల కృషితో సాధించుకొన్న ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ సేవా భావంతో కదిలి రావాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం కోరారు. దేశంలోనే తెలంగాణాను అన్ని రంగాలలో అగ్ర స్థాయిలో నిలిచేలా ఎవరికి వారు తమ వంతు పాత్ర వహిస్తేనే సాధ్యమవుతుందన్నారు. తెలంగాణా రాష్ట్ర దశాబ్ద దినోత్సవాల్లో భాగంగా మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఆదివారం జాతీయ పతాకావిష్కరణ గావించి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాధించుకొని 10 ఏళ్లు పూర్తయి 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆయన జిల్లా ప్రజానీకానికి రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని ఎంతో మంది త్యాగధనుల కృషి కారణంగానే సాధ్యమైందని, పోరాట పటిమతో ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకోవటం మన బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లాలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆంకాక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ,నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతను ఇస్తూ సమగ్రాభివృద్ధికి, సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రభుత్వ పరంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ జిల్లా అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని జిల్లా కలెక్టర్ గౌతం సూచించారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పాటు తాజా పార్లమెంటు ఎన్నికలు సజావుగా, ప్రశాంతం వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించటంలో భాగస్వాములైన ప్రభుత్వ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, డిసిపి నిఖిత పంత్, జిల్లా అధికారులు పోలీసు సిబ్బంది, వివిధ ప్రభుత్వ విభాగ సిబ్బంది పాల్గొన్నారు. కీసరలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా కలెక్టర్ నివాళులర్పించారు.

## తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

సిపిఐ నేతలు ఏసురత్నం, ఎండి యూసుఫ్



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర భారత కమ్యునిస్టు పార్టీ నాయకులు ఏసురత్నం, ఎఐటియూసి నేత ఎండి యూసుఫ్‌లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా జగద్గిరిగుట్ట నుండి యాదగిరి గుట్ట దేవస్థానం వరకు పాదయాత్ర చేసిన జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర సిపిఐ నాయకులు ఏసురత్నం, ఎండి యూసుఫ్‌లు విచ్చేసి పాదయాత్ర చేసిన జర్నలిస్టులు నరేందర్ రాజు, శేషారెడ్డి, సాయిబాబా, దేవేందర్, యాకయ్యలను శాలువాలతో సన్మానించి అప్పటి శ్రయప్రయాసాలను గుర్తుచేసుకున్నారు. ఏసురత్నం, యూసుఫ్‌లు మాట్లాడుతూ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని అన్నారు. అన్ని వర్గాలు, విభాగాలు, అన్ని కులాలు, మతాలు కలిసి పోరాడినందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. దేనికోసమైతే తెలంగాణాను తెచ్చుకున్నామో అందుకు భిన్నంగా పది సంవత్సరాల పాటు రాష్ట్రం నడిచిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే సిపిఐ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం పాదయాత్ర చేసిన జర్నలిస్టు నేతలు నరేందర్ రాజు, శేషారెడ్డి, సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు సైతం కలానికి పదును పెట్టి పోరాడడంతో పాటు ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్నా జర్నలిస్టుల ఉద్యమ పటిమను గుర్తించలేరని, కనీసం భారత కమ్యునిస్టు పార్టీ అయినా తమ ఉద్యమ పటిమను గుర్తించి సన్మానించడం ఎంతో గౌరవంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ యువజన సభ్యులు గణేశ్, ప్రవీన్ లను సన్మానించారు. సిపిఐ నాయకులు రాములు, ప్రవీన్, హరినాథ్, దుర్గయ్య, వెంకటేశ్, భాస్కర్, సహదేవ రెడ్డి, సాయిలు, మహేశ్, స్వామి, వెంకట కృష్ణ, చంద్రయ్య, చారి, న ర్సింహ, బాలు, ప్రభాకర్, నర్సింహా రెడ్డి, భీమేష్, భాగ్యలక్ష్మి , సుశీల పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలు

వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** ఉమ్మడి శామీర్‌పేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తూంకుంట మున్సిపాలిటిలో చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. శామీర్‌పేట మండల కేంద్రంలో ఎంపిపి ఎల్లుబాయి బాబు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ యాదగిరిరెడ్డి, శామీర్‌పేట సొసైటిలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సిఐ శ్రీనాథ్, తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్ స్టేషన్‌లోసిఐ యాదయ్య, మూడుచింతలపల్లిలో తహశీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, మండల పరిషత్‌లో ఎంపిపి హారికమురళిగౌడ్, రైతు వేదికలో ఎఒ కృష్ణవేణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దమయంతి, ఆయా గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణి చేశారు. మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## కోళ్లఫారమ్ దుర్వాసనతో పొంచిఉన్న ముప్పు

కోళ్లఫారమ్ ఎదుట లక్ష్మాపూర్ యువకుల ఆందోళన



**ప్రజాపక్షం/శామీర్‌పేట:** కోళ్లఫారమ్ నుంచి వస్తున్న దుర్వాసనతో ఈగలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని లక్ష్మాపూర్ గ్రామ యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ రెవెన్యూ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర హెచరిస్ ఫౌల్ట్రీ ఫారమ్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. యువ నాయకుడు క్యాతం మధుకృష్ణ, మాజీ వార్డు సభ్యుడు ఎల్లగొని బాలేష్, సాయి శ్రీనివాస్‌చారీలు మాట్లాడుతూ కోళ్లఫారమ్‌లో చనిపోయిన వందలాది బాయిలర్ కోళ్లను ప్రతిరోజు కాల్చడంతో దుర్వాసన వస్తుందని ఆరోపించారు. గత కొద్ది రోజులుగా లక్ష్మాపూర్ గ్రామ పరిసరాల్లోకి దుర్వాసన రావడంతో వృద్ధులు అనారోగ్యం బారిన పడుతున్నారని చిన్నపిల్లలు అస్వస్థతకు గురైతున్నారని వాపోయారు. రాత్రయిందంటే చాలు ఇండ్లల్లో ఉండలేని పరిస్థితి ఉందని ముక్కుపుటాలదిరే దుర్వాసనతో అనారోగ్యం బారిన పడుతున్నామన్నారు. గతంలో కోళ్లఫారమ్ సూపర్‌వైజర్‌లకు ఇట్టి విషయమై పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. అప్పట్లోనే ఈ ప్రాంతంలో కోళ్లఫారమ్ పెట్టవద్దని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నిత్యం కోళ్లఫారమ్ నుంచి వస్తున్న దుర్వాసనతో ఊపిరి ఆడక ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని వాపోయారు. ఇప్పటికైన కోళ్లఫారమ్ యజమానులు స్పందించి దుర్వాసన, ఈగలు రాకుండా చూడాలని లేకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పెద్ద ఎత్తున దర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజి వార్డు సభ్యుడు బండి రవిందర్, యువకులు సింగం భాస్కర్, బొండ్ల మోహన్, ఎల్లగొని నవీన్‌కుమార్, బీమరి రాజేష్, సుజిత్‌పాల్, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనలో సిపిఐ పాత్ర వెల కట్టలేనిది

పార్టీ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణమూర్తి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** తెలంగాణా రాష్ట్ర సాధనలో సిపిఐ పార్టీ పాత్ర వెల కట్టలేనిదని పార్టీ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి అన్నారు. తెలంగాణా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మల్కాజిగిరి మండల పరిధిలోని వినాయకనగర్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొంగ ప్రభాకరరావుజెండా ఎగుర వేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర పెత్తందార్లకు వ్యతిరేకంగా జరిగిన ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాల పేరిట జరిగిన పోరాటంలో సకల జనులు, అమర వీరుల త్యాగాలతో జాతీయ స్థాయిలో సిపిఐ ఎనలేని కృషి చేసిన విషయాన్ని గుర్తు చేసారు. సిపిఐ మల్కాజిగిరి మండల కార్యదర్శి టి.యాదయ్య గౌడ్, మండల సహాయ కార్యదర్శులు కె. అశోక్ కుమార్, కాసర్ల నాగరాజు, పార్టీ నేతలు జె.వెంకట రమణ, యూసూఫ్, ఆర్.వెంకటేష్, బి.యాదగిరి, రాములు, అజీజ్, కొంగ పవన్ కుమార్, జి.రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో త్యాగమూర్తుల కృషి ఫలితమే ప్రత్యేక రాష్ట్ర



**ప్రజాపక్షం /వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా తాండూర్‌లోని భద్రేశ్వర చౌక్ వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ జిల్లా జిల్లా పార్టీ కార్యదర్శి విజయలక్ష్మీ పండిత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ దశాబ్ధాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా సబ్బండ వర్గాల ప్రజలు జెండా అజెండాలను పక్కన పెట్టి ఏకైక ఆకాంక్ష తెలంగాణను సాధించడం ఒకే నినాధం నీళ్లు, నిధులు, నియమకాలు మా తెలంగాణ మాకు కావాలి. ఊస్మానియా యూనివర్శిటీ ఈ ఉద్యమానికి దిక్సూచిగా మారి తెలంగాణ రాష్టాన్ని సాధించుకున్నారు. మేధావులు, కవులు, కళాకారులు తెలంగాణ సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి సురేష్, ఎఐటీయూసీ జిల్లా కార్యదర్శి రవీందర్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నసీమా బేగం,జగదాం, తాండూర్ పార్టీ కార్యదర్శి మునీర్హమ్మద్, లుక్మాన్,విజయ్, దస్తప్ప, రాణి, యాదప్ప, రామచందర్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు రుణపడి ఉంటాం



**ప్రజాపక్షం / కొడంగల్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కొడంగల్ నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ సమక్షంలో జాతీయ జేండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. నియోజకవర్గ ప్రత్యేక కార్యాలయం కడ కార్యాలయంలో ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో చైర్మెన్ కట్కం శివకుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఉషాశ్రీ, పశువైద్యశాలలో డాక్టర్ నోవా, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ భరత్‌రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో విజయ్‌కుమార్‌లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించి తెలంగాణ సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను మరోమారు గుర్తు చేసుకుంటు తెలంగాణ శుభాకాంక్షలు తెలిపారు.



**శామీర్‌పేట :** తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన సోనియా గాంధీకి ప్రతి ఒక్కరు రుణపడి ఉంటారని మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ ప్రసిడెంట్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్, వైస్ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని వీరారెడ్డి విగ్రహం వద్ద జెండాను ఎగురవేసి సోనియా గాం ధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, ఎంపిటిసిలు హన్మంతరెడ్డి, అఖిలేష్‌రెడ్డి, మాజి సర్పంచ్‌లు దోసకాయల వెంకటేష్, బాల్ నర్సింహా, మాజీండి జగన్నాథం, వంగ లక్ష్మారెడ్డి, విష్ణు గౌడ్, జైపాల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, వేణుగోపాల్‌రావు, కీసరి నర్సింలు, బస్వారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



**జగద్గిరిగుట్ట:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అయిన సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి వెంకటేశ్వర నగర్ లోని బాపూజీ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ ఎన్.ప్రభాకర్ రావు, జండా ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కూకట్‌పల్లి :** అమరుల త్యాగ ఫలితం, సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ ప్రతేక రాష్ట్రం సిద్ధించిందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్ బి.రాజీవ్ గాంధీసర్కిల్, రమ్య గ్రౌండ్, టెంపుల్ బస్ స్టాప్, బాలాజీ నగర్ గాంధీ విగ్రహం, బాలాజీ నగర్ విజయదుర్గ హోటల్ సమీపంలోని తదితర ప్రాంతాలలో శేరీ సతీష్ రెడ్డి, గాలి బాలాజీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో శేరీ సతీష్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి, గాలి బాలాజీ మాట్లాడుతూ, ఏఐసిసి జాతీయ నాయకురాలు సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని, ఆమె రుణం తీర్చుకోలేనీదన్నారు. టిపిసిసి గాలి బాలాజీ, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి, పొన్నం రజిత, సంధ్యమ్మ, బండి సుధా, ప్రకాష్, యూత్ కాంగ్రెస్ సునీల్ యాదవ్, మేకల మైకల్, పొడుగు అప్పారావు, ఫణీంద్ర, నితీష్ గౌడ్, నల్లికాంత్ ,లుంగీ రాజు, రాజేష్ గౌడ్, పిఆర్ నాయుడు, వనజ,అరవింద, సుందరి, కుమార్, రేణుక పద్మజ, రాజు ముదిరాజ్, పొన్నం సాయి గౌడ్ పాల్గొన్నారు.





**చర్లపల్లి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని చర్లపల్లి పారిశ్రామికవాడలోని నూతనంగా ఏర్పాటు చేసిని జయశంకర్ పార్కులో ఐలా చైర్మన్ జక్కా రోషిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.టిఎస్ఐఐసి ఐలా ప్రాంగణంలో కమిషనర్ తుల్జానాయక్, ఐలా చైర్మన్ రోషిరెడ్డితో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిఐఎ ప్రెసిడెంట్ కె గోవిందరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,హనుమాన్ ప్రసాద్,చంద్రశేఖర్‌రెడ్డి,వెంకట్రామిరెడ్డి, ప్రసాద్, విశ్వేశ్వరరావు, సత్యనారాయణ, రాము, రఘు, శంకరరావు,ర మణారావు, శివాజీ, రాజు, తాటి శ్రీనివాస్, దినేష్‌రెడ్డి, సురేష్,గుత్తా సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నాగారంలో ఆవిర్భావ వేడుకలు



**నాగారం:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సెరినిటీ పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అశువులు బాసిన అమర వీరులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన కార్యదర్శి నోముల వసంత,ఏఒ సుబ్బారావు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని నాగారంలో బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,పార్టీ ప్రెసిడెంట్ వేణుగోపాల్,రవీందర్‌రెడ్డి,జంగారెడ్డి,వెంకటేశ్వరావు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ

## భారత్‌తో మ్యాచ్ అంటే అందుకే భయం: బాబర్



భారత్‌పాకిస్థాన్ మధ్య మ్యాచ్ అంటే ప్రపంచమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంది. ఈ హైవోల్టేజ్ మ్యాచ్ను స్టేడియంలో వీక్షిండానికి టికెట్ల కోసం తీవ్రంగా పోటీపడుతుంటారు. ఇక నేరుగా చూడటానికి సాధ్యం కానీ అభిమానులంతా లైవ్ మ్యాచ్ చూస్తూ టీవీలు, ఫోనులకు అతుక్కుపోతుంటారు. భారత్‌పాక్ మ్యాచ్కు ఉన్న క్రేజ్ను ఐసీసీ కూడా క్యాష్ చేసుకుంటున్న విషయం తెలిసిందే.
టీ20 వరల్ కప్ లేదా వన్డే వరల్ కప్.. ఏదైనా సరే, ఒకే గ్రూప్లో భారత్, పాక్ ఉండాలే ఐసీసీ ప్లాన్ చేస్తుంటుంది. ప్రస్తుతం జరుగుతున్న టీ20 వరల్ కప్లోనూ ఇండియా, పాకిస్థాన్ గ్రూప్‌ఏలోనే ఉన్నాయి. జూన్ 9న జరగనున్న ఈ మ్యాచ్కు స్టేడియంలో డైమండ్ క్లబ్ విభాగంలోని ఒక్కో సీటు టికెట్ ధరను 20 వేల అమెరికా డాలర్లకు విక్రయిస్తున్నారు. అంటే సుమారు రూ.16.65 లక్షలు అన్నమాట. ఇక విజయం కోసంభారత్ పాకిస్థాన్ ఆటగాళ్ల చేసే పోరాటం మైదానంలో ఓ యుద్ధాన్ని తలపిస్తుంటుంది. అందుకే ప్రపంచకప్ ఫైనల్ కంటే భారత్‌పాక్ లీగ్ మ్యాచ్కే స్పెషల్ క్రేజ్ ఉంటుంది. అయితే భారత్‌పాకిస్తాన్ మ్యాచ్ అంటే ఆటగాళ్లపై అంచనాలు భారీగా పెరుగుతాయని, అదే కాస్త భయాన్ని కలిగిస్తుందని పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ పేర్కొన్నాడు. అయితే ఈ భయాందోళనలు ఎదుర్కోవడం కష్టమేమి కాదని, ఆటలో బేసిక్స్‌పై దృష్టిపెడితే సరిపోతుందని అన్నాడు. ''ఇతర మ్యాచ్ల కంటే భారత్‌పాకిస్థాన్ మ్యాచ్ గురించే ఎక్కువ చర్చ సాగుతుందని మాకు తెలుసు. ప్రపంచంలో మీరు ఎక్కడికి వెళ్లినా, తమ దేశానికి మద్దతు ఇస్తూ భారత్‌పాక్ పోరు గురించి మాట్లాడుకునే వ్యక్తులు ఎంతోమంది ఉంటారు. ప్రతి క్రికెట్ అభిమాని ఈ మ్యాచ్ కోసం ఎదురుచూస్తుంటాడు. దీనిపైనే ఎక్కువ దృష్టి పెడుతుంటాడు. అయితే మ్యా ఉన్న అంచనాలు, హైప్ కొంత భయాన్ని కలిగిస్తాయి''. ''ఒత్తిడిని ఎలా జయిస్తారనే దానిపై ఫలితం ఆధారపడి ఉంటుంది. బేసిక్స్ ఎక్కువ దృష్టిసారిస్తే ఆటగాళ్లకు ఎంతో సులభం అవుతుంది. భారత్‌పాకిస్థాన్ మ్యాచ్ అంటే విపరీతమైన ఒత్తిడితో కూడిన గేమ్. ఈ మ్యాచ్లో ప్రశాంతంగా ఉంటూ, కష్టాన్ని నమ్ముకుంటూ, నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఈజీగా ఉంటుంది'' అని బాబర్ అజామ్ అన్నాడు. 2021 టీ20 వరల్ కప్లో భారత్పై పాకిస్థాన్ విజయం సాధించింది. వరల్ కప్లో టీమిండియాపై పాక్ సాధించిన ఏకైక విజయం ఇదే. కాగా, గత టీ20 వరల్ కప్2022, వన్డే వరల్ కప్2023లో టీమిండియానే విజయఢంకా మోగించింది.

## కేకేఆర్కు షాకిచ్చిన గంభీర్.. కీలక ప్రకటన



టీమిండియా కొత్త కోచ్ పదవి ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ కొనసాగుతానే ఉంది. ఈ పదవికి బీసీసీఐ దర ఖాస్తుల కోరినప్పటి నుంచి రోజుకో కథ నాలు వెల్లువెత్తుతు న్నాయి. రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ బాధ్య తలు అందుకుంటాడని ప్రచారం జోరుగా సాగుతున్నప్పటికీ దానిపై స్పష్టమైన ఆధారాలు లేవు. కోచ్ పదవికి గంభీర్ అసలు అప్లై చేయలేదని కొన్నిరోజులు వార్తలు చక్కర్లు కొట్టాయి. కోల్కతా నైట్ రైడర్స్పై ప్రేమ, షారుక్ ఖ్పా ఉన్న అభిమానంతో గంభీర్ భారత కోచ్ పదవికి ఆసక్తి చూపట్లేదనే ప్రచారం సాగింది. ఐపీఎల్లో కేకేఆర్ మూడో విజయవంతమైన జట్టు. చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ తర్వాత అత్యధిక టైటిళ్లు సాధించిన జట్టు కోల్కతానే. సీఎస్కే, ముంబై చెరో అయిదు ట్రోఫీలు సాధించగా కేకేఆర్ మూడు సార్లు విజేతగా నిలిచింది. 2012, 2014లో గంభీర్ సారథ్యంలో ఛాంపియన్గా నిలిచింది. తాజాగా ఐపీఎల్ 2024 సీజన్లోనూ కేకేఆర్ టైటిల్ అందుకోవడంలో గంభీర్ది కీలక పాత్ర. మెంటార్గా జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. గంభీర్ తిరిగి కోల్కతా గూటికి చేరుకోవడంతో జట్టులో ఎంతో మార్పు చేసుకుంది. దీంతో గంభీర్ను సుదీర్ఘ కాలం ఫ్రాంచైజీతో కొనసాగించాలని షారుక్ ఖాన్ బ్లాంక్ చెక్ కూడా ఆఫర్ చేశాడని తెలిసింది. అయితే కేకేఆర్కు గుడ్ బై చెబుతున్నట్లు, భారత కోచ్ పదవి అందుకోనున్నట్లు గంభీర్ పరోక్షంగా హింట్ ఇచ్చాడు. 140 కోట్ల మంది భారతీయుల తరఫున ఆడే టీమిండియాకు కోచ్ బాధ్యతలు నిర్వర్తించడానికి మించిన మరో అరుదైన గౌరవం ఉండదని గంభీర్ తాజాగా పేర్కొన్నాడు. ''భారత జట్టు కోచ్గా ఉండటాన్ని ఇష్ట పడతా. జాతీయ జట్టుకు కోచ్గా బాధ్యతలు నిర్వర్తించడానికి మించిన మరో గొప్ప గౌరవం ఏదీ ఉండదు. ప్రపంచవ్యాప్తంగా 140 కోట్ల భారతీయుల తరఫున ప్రాతినిధ్యం వహించినట్లే'' అని గంభీర్ అన్నాడు. టీమిండియా కొత్త కోచ్ 2027 డిసెంబర్ 31 వరకు బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కోచ్గా ఎంపికైతే కేకేఆర్కు గంభీర్ 2027 వరకు గుడ్ బై చెప్పాల్సి వస్తుంది. ఎందుకంటే బీసీసీఐ నిబంధనల ప్రకారం భారత జట్టు కోచ్ ఏ ఫ్రాంచైజీకి సేవలు అందించరాదు.

## పోరాడిన పసికూన.. వెస్టిండీస్కు స్వల్ప లక్ష్యం

గయనా వేదికగా జరుగుతున్న మ్యాచ్లో ఆతిథ్య జట్టు వెస్టిండీస్కు పపువా న్యూ గినియా 137 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. సెసే బావూ (50; 43 బంతుల్లో, ఆరు ఫోర్లు, ఒక సిక్సర్), కిప్లిన్ (25 నాటౌట్; 17 బంతుల్లో, మూడు ఫోర్లు) పోరాడటంతో విండీస్ ముందు మోస్తారు లక్ష్యాన్నే ఉంచింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పపువా న్యూ గినియా నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 136 పరుగులు చేసింది. పపువా న్యూ గినియాకు పేలవారంభం దక్కింది. ఆదిలోనే కీలక వికెట్లు కోల్పోయింది. టోనీ (2; 5 బంతుల్లో), లెగా (1; 2 బంతుల్లో), అసాద్ వలా (21; 22 బంతుల్లో; 2 ఫోర్లు, 1 సిక్సర్) వరుసగా ఔటయ్యారు. దీంతో పవర్ప్లేలో ఆ జట్టు 34 పరుగులే సాధించింది. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన సెసే బావూ ఇన్నింగ్స్ చక్కదిద్దడానికి ప్రయత్నించాడు. నిలకడగా ఆడుతూ స్కోరుబోర్డు ముందుకు నడిపించాడు. కానీ మరో ఎండ్లో సహచరులు వరుసగా పెవిలియన్కు చేరారు. హిరి హిరి (2; 6 బంతుల్లో), చార్లెస్ అమిని (12; 14 బంతుల్లో) ఔటయ్యారు. దీంతో సెసే బావూ గేర్ మార్చి దూకుడు పెంచాడు. 42 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. అయితే ఆ తర్వాత వెంటనే వికెట్ చేజార్చుకున్నాడు. ఆఖర్లో కిప్లిన్ (25 నాటౌట్; 17 బంతుల్లో, మూడు ఫోర్లు), చాద్ సోపెర్ (10; 9 బంతుల్లో, 1 ఫోర్) బ్యా టుకు పనిచెప్పడంతో పపువా 136 పరుగులు చేసింది. పపువా న్యూ గినియా చివరి మూడు ఓవర్లలో 37 పరుగులు చేసింది. వెస్టిండీస్ బౌలర్లలో రసెల్, అల్జారీ జోసెఫ్ చెరో రెండు వికెట్లు తీశారు. హోస్సేన్, షెఫర్డ్, మోయెట్టీ తలో వికెట్ తీశారు. కాగా, ఈ మ్యాచ్కు అభిమానులు చాలా తక్కువగా వచ్చారు. స్టేడియంలో స్టాండ్స్ ఖాళీగా కనిపించాయి.



## ఉత్పలదేవిగా ఎవర్‌గ్రీన్ జాస్మిన్

టైటిల్ స్టోరీ గ్లింప్స్, క్వీన్ గారి శ్వాగ్ గ్లింప్స్తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన తర్వాత 'శ్వాగ్' మేకర్స్ ఎవర్గ్రీన్ బ్యూటీ మీరా జాస్మిన్ను ఉత్పలదేవిగా పరిచయం చేశారు. ఆమె రాణి కావాల్సింది. కానీ ఆమె హిడెడ్నెస్, కైండ్ నేచర్ కారణంగా సింహాసనాన్ని కోల్పోయింది. ఇది చాలా స్ట్రేంజ్ రీజన్? 'శ్వాగ్' వరల్ ఎంత ఎక్స్ ట్రార్డినరీ వుంటుందో దీనిబట్టి ఊహించుకోవచ్చు. క్యారెక్టర్ ఇంట్రడక్షన్ పోస్టర్లో మీరా జాస్మిన్ హెవీ జ్యువెలరీ డిజైనర్ వేర్లో రాణిలా కనిపిస్తుంది. ఆమె క్యారెక్టర్‌కు ఇది పెర్ఫెక్ట్ లుక్. కొంత బ్రేక్ తీసుకున్న మీరా జాస్మిన్ చాలా కాలం తర్వాత ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనుంది. శ్రీవిష్ణు, హసిత్ గోలి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వింజమర వంశంలో క్వీన్ రుక్మిణిదేవిగా రీతూ వర్మ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఔట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్గా రూపొందుతున్న శ్వాగ్ శ్రీవిష్ణు, హసిత్ గోలీల నుండి మరొక యూనిక్ అటెంప్ట్. ఈ చిత్రానికి వేదరామన్ శంకరన్ డీవోపీగా పని చేస్తుండగా, వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు, విప్లవ్ నిషాదం ఎడిటర్. జిఎం శేఖర్ ఆర్ట్ డైరెక్టర్. నందు మాస్టర్ స్టంట్స్ నిర్వహిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.

# రీల్



## కల్కి 2898 ఎడి ట్రైలర్‌కి ఆల్ సెట్..

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా యూనివర్సల్ నటుడు కమల్ హాసన్ అలాగే అమితాబ్ బచ్చన్‌లు కీలక పాత్రల్లో దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన భారీ సై ఫై ఫాంటసీ డ్రామా కల్కి 2898 ఎడి కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఇప్పుడు సాలిడ్ ప్రమోషన్స్ సినిమాకి నడుస్తున్నాయి. ఇక ఈ చిత్రం ట్రైలర్‌పై ఆ మధ్యనే బజ్ వచ్చిన సంగతి తెలిసిందే. అలా ఈ జూన్ మొదటి వారంలోనే ఉండొచ్చని టాక్ వచ్చింది. అయితే ఇప్పుడు ఈ ట్రైలర్ పనులు శరవేగంగా జరుగుతుండగా అన్ని పనులు కంప్లీట్ చేసుకొని ఈ చిత్రం ట్రైలర్ అనౌన్సమెంట్‌కి సిద్ధం అవుతుందట. దీనితో అతి త్వరలోనే ఈ ట్రైలర్ రానుంది అని చెప్పాలి. ట్రైలర్ ఈ 7న కానీ నెక్స్ట్ వీక్‌లో కానీ వస్తుంది అని బజ్ ఉంది. మరి దీనిపై అఫీషియల్ క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ భారీ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తుండగా వైజయంతి మూవీస్ వారు నిర్మాణం వహించారు.

## త్రిష పెళ్లిపై మళ్లీ రూమర్



హీరోయిన్ త్రిష ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వశిష్ట కలయికలో వస్తున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తోంది. ఐతే, మరోవైపు త్రిష పెళ్లి పై మళ్లీ పుకార్లు షికార్లు చేశాయి. తమిళ మీడియాలో త్రిష పెళ్లికి సంబంధించిన కొత్త రూమర్ వైరల్ అవుతుంది. త్రిష పెళ్లిపై వచ్చిన రూమర్ లో ఏ మాత్రం వాస్తవం లేదు అని తెలుస్తోంది. రీసెంట్ గా ఇచ్చిన ఇంటర్వ్యూలో కూడా త్రిష తన పెళ్లి గురించి మాట్లాడుతూ.. 'నా పెళ్లికి సంబంధించిన ఇప్పటికే చాలా వార్తలు ఎక్కువ అయిపోయాయి. త్వరలోనే నేను పెళ్లి చేసుకోబోతున్నట్లు రాస్తున్నారు. కానీ వాటిలో ఏ మాత్రం నిజం లేదు. నేను ప్రస్తుతం నా కెర్పీ దృష్టి పెట్టాను. ఒకవేళ పెళ్లి చేసుకుంటే చెప్పే చేసుకుంటాను' అని త్రిష చెప్పుకొచ్చింది. కాగా తెలుగు, తమిళ భాషల్లో వరుస సినిమాలతో టాప్ హీరోయిన్గా కొనసాగిన త్రిషకు ప్రస్తుతం మళ్లీ క్రేజ్ వచ్చింది. పొన్నియన్ సెల్వన్ సినిమాతో త్రిషకు ప్రస్తుతం వరుసగా అవకాశాలు వస్తున్నాయి.

## అధికార పార్టీల పట్టు

**గ్యాంగ్‌టక్ / ఇటానగర్ :** సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల శాసనసభలకు జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు మరోసారి అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. సిక్కింలో సిక్కిం క్రాంతికారి మోర్చ (ఎస్‌కెం), అరుణాచల్ ప్రదేశ్‌లో బిజెపి విజయం సాధించాయి. లోక్‌సభ తొలి దశ ఎన్నికలతో పాటు ఈ రెండు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు నిర్వహించగా, ఆదివారం కౌంటింగ్ జరిగింది.సిక్కింలో సిక్కిం క్రాంతికారి మోర్చ దాదాపు క్లీన్ స్వీప్ చేసింది. అసెంబ్లీలోని మొత్తం 32 స్థానాలలో ఒక్క స్థానం మినహా మిగతా 31 స్థానాలలో ఆ పార్టీ విజయం సాధించింది. ఒక చోట సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ గెలుపొందింది. ఇక అరుణాచల్ ప్రదేశ్‌లో బిజెపి మరోసారి అధికారం చేపట్టనుంది. మొత్తం 60 శాసనసభ స్థానాలు ఉన్న ఆ రాష్ట్రంలో బిజెపి పది సీట్లలో ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఎన్నికలు జరిగిన 50 స్థానాలలో 36 చోట్ల విజయం సాధించింది. ఏకగ్రీవంతో కలిపి 46 స్థానాలు సాధించిన బిజెపి అరుణాచల్ ప్రదేశ్‌లో మూడవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఇక మిగతా స్థానాలలో నేషనల్ పీపుల్స్ పార్టీ 5 నియోజకవర్గాలు, ఎన్‌సిపి మూడు చోట్ల, పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ ప్రదేశ్ రెండు స్థానాలు, కాంగ్రెస్ ఒక స్థానం, స్వతంత్రులు 3 చోట్ల విజయం సాధించారు. అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ, ఉప ముఖ్యమంత్రి చైనా మెయిన్‌లో అంతకుముందే ఏకగ్రీవంగా ఎంఎల్‌ఏలుగా ఎన్నికయ్యారు. కాగా, ప్రధాని మోదీ అరుణాచల్ ప్రదేశ్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ అద్భుతమైన రాష్ట్ర ప్రజలు అభివృద్ధి రాజకీయాలకు అసమాన తీర్పును ఇచ్చారని కొనియాడారు. బిజెపి పట్ల మరోసారి విశ్వాసం ఉంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**రికార్డు సృష్టించిన మాజీ సిఎం ఓటమి :** భారతదేశంలో అత్యధిక కాలం (24 సంవత్సరాల 165 రోజులు) ముఖ్యమంత్రి పదవిలో కొనసాగిన సిక్కిం మాజీ ముఖ్యమంత్రి, సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు పవన్ కుమార్ చామ్లింగ్ శాసనసభ ఎన్నికల్లో ఘోర పరాజయం పొందారు. ఆయన పోటీ చేసిన రెండు స్థానాలలో కూడా ఓటమి పాలయ్యారు. 2019 వరకు అధికారంలో ఉన్న ఆయన పార్టీకి కేవలం ఒక్క సీటే దక్కింది. సిక్కిం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, సిట్టింగ్ ఎంఎల్‌ఏ డిల్లీ రామ్ తాపా ఈసారి ఎస్‌కెఎం చేతిలో ఓటమి చవి చూశారు. సోరెంగ్ చాకుంగ్ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి పి.ఎస్.తమాంగ్ భారీ అధిక్యతతో విజయం సాధించారు.

**గురువును మించిన టీచర్ :** సిక్కింలో దాదాపు క్లీన్ స్వీప్ చేస్తూ సిక్కిం క్రాంతికారి మోర్చ(ఎస్‌కెఎం) అధినేత, ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ రెండసారి అధికార పగ్గాలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఆయనను అందరు గోలే అని పిలుచుకుంటారు. ఆయన తొలినాళ్ళలో పశ్చిమ బెంగాల్‌లోని డాలింగ్‌లో ప్రభుత్వ టీచర్‌గా పని చేశారు. తరువాత రాజకీయాలలో చేరి, సుదీర్ఘకాలం సిఎంగా పని చేసిన పవన్ కుమార్ చాంమ్లింగ్ సిక్కింగ్ డెమోక్రటిక్ ఫ్రంట్‌ను స్థాపించినప్పుడు గోలే అందులో కీలక సభ్యుడిగా ఉన్నారు. ఆయన కూడా ఐదు సార్లు ఎంఎల్‌ఏగా ఎన్నికై, 2009 వరకు చామ్లింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. 2009లో మంత్రి పదవి ఇవ్వకపోవడంతో చామ్లింగ్‌పై తిరుగుబాటు చేసి స్వంతంగా 2013లో ఎస్‌కెఎం పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. ఆ పార్టీ 2019లో , తాజాగా 2024లో వరుసగా రెండవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైకోర్టులో ఆదివారం జరిగిన వేడుకల్లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే.అనంతరం పోలీసు వందనం స్వీకరించారు.

## నేడు గ్రహాల కవాతు..



**న్యూఢిల్లీ:** మన సౌర కుటుంబంలోని గ్రహాలు అన్నీ ఒకే సరళరేఖలోకి వచ్చే అరుదైన కవాతు ఈనెల 3వ తేదీ, సోమవారం అలరించనుంది. గ్రహాల సమలేఖనం లేదా గ్రహాల కవాతుగా పేర్కొనే ఈ దృశ్యం కనువిందు చేస్తుంది. బుధుడు, అంగారక గ్రహం, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్ ఆకాశంలో ఉమ్మడి మార్గాన్ని పంచుకునే దృశ్యాన్ని వీక్షించవచ్చు. ఎక్లిప్టిక్ అని పిలిచే ఈ మార్గం, సూర్యుడు ఏడాది పొడవునా అనుసరించే స్పష్టమైన పథం మన సౌర వ్యవస్థలోని గ్రహాల కోసం ఒక రకమైన ఖగోళ రహదారిగా పనిచేస్తుంది. సూర్యోదయానికి ముందు తూర్పు ఆకాశంలో ఉత్తమ వీక్షణలు ఆశించే విధంగా ఉత్తర అర్ధగోళం నుండి సమలేఖనం కనిపిస్తుంది. నిజానికి ప్రతి గ్రహం తన సొంత ప్రత్యేక లక్షణాలను, అమరికను తీసుకువస్తుంది. శని తన అద్భుతమైన వలయాలతో కుంభరాశిలో కనిపిస్తుంది. ఇది ఉదయం ఆకాశంలో ప్రకాశవంతంగా గోచరిస్తుంది. 7.9 మాగ్నిట్యూడ్‌తో ఉన్న నెప్ట్యూన్ గుర్తించడం చాలా కష్టం. అయితే, ఇది సమీపంలోని మీన రాశిలో ఉంటుంది కాబట్టి, అధిక శక్తితో కూడిన బైనాక్యులర్లు లేదా టెలిస్కోప్‌ను ఉపయోగించి చూడవచ్చు. అంగారక గ్రహం, తన ఎరుపు రంగుతో ఆకర్షిస్తుంది. ఇది కూడా మీన రాశిలోనే కనిపిస్తుంది. దీనిని ఎలాంటి పరికరాలు లేకుండా చూడవచ్చు. బృహస్మతి మన పొరుగున ఉన్న దిగ్గజ గ్రహం. దాని ప్రకాశవంతమైన ఉనికి 2.0 పరిమాణంతో ఆకాశంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఆధిపత్యాన్ని కనబరుస్తుంది. అంగాకర గ్రహం 1.4 పరిమాణంలో ఉ ంటుంది. ఈ రెండు గ్రహాలు ఎలాంటి ఆప్టికల్ ఎయిడ్స్ లేకుండా కూడా కనిపిస్తాయి. ఈ కవాతు కాస్మోస్ అందాన్ని చూడడానికి మాత్రమేకాదు... విద్యాపరంగా, సరికొత్త అధ్యయనాలకు ఓ వేదికను అందిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఖగోళ సంఘాలు, విద్యా సంస్థలు సమలేఖనాన్ని చూసేందుకు ఏర్పాటు చేస్తున్నాయి. గ్రహాల కదలికల గురించి అన్ని వయసుల వారు మరింత తెలుసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది. గ్రహాల అమరికలు సాపేక్షంగా సాధారణ సంఘటనలు, చిన్న సమూహాలు సంవత్సరానికి అనేక సార్లు జరుగుతాయి. ఏది ఏమైనప్పటికీ, ఆరు గ్రహాల సమలేఖనం చాలా అరుదైన సంఘటన. దీనిని తనివితీరా చూసి ఆస్వాదిద్దాం.

## చంద్రుడిపై దిగిన చాంగే 6



**బీజింగ్:** చైనా వ్యోమనౌక చాంగే 6 చంద్రుడి దక్షిణ ధ్రువంపైకి విజయవంతంగా దిగింది. చైనా అంతరిక్ష ఏజెన్సీ ప్రకటనను అనుసరించి, చాంగే 6 లూనార్ ప్రోబ్‌ను శాస్త్రవేత్తలు చంద్రుడి దక్షిణ ధ్రువంపైన, నిర్దేశిత ప్రాంతంపై దింపారు. రెండు రోజుల పాటు ఈ ప్రోబ్, రెండు విధాలుగా మట్టి నమూనాలను సేకరిస్తుంది. డ్రిల్లింగ్ చేసి నేలలో నమూనాలను సేకరించడం ఒక విధానంకాగా, రోబో చేతితో ఉపరితలంపైన ఉన్న మట్టిని సేకరించడం మరో పద్ధతి. అత్యంత అరుదైన ప్రాంతంలో నమూనాలను సేకరించడం మానవ చరిత్రలో ఇదే మొదటిసారి. కౌయెచావ్ 2 రిలే ఉపగ్రహం సాయంతో లాండర్ చంద్రుడిపైకి దిగింది. అక్కడ మట్టిని సేకరించడం ద్వారా, శాస్త్రీయ విశ్లేషణ సాధ్యమవుతుంది. చంద్రుడి పుట్టుక వంటి పలు అంశాలు తెలుసుకోవడానికి మార్గం ఏర్పడుతుంది. చాంగే 6లో ఆర్బిటర్, రిటర్నర్, లాండర్, అసెండర్ ఉన్నాయి. మే 3న ప్రయోగించిన చాంగే 6 వివిధ దశలను దాటకుంటూ చంద్రుడిని చేరింది. చంద్రుడి దక్షిణ ధ్రువంపైకి భారత్ తొలిసారి వ్యోమ నౌకను పంపిన విషయం తెలిసిందే. విక్రం లాండర్ చంద్రుడిపైకి దిగిన తర్వాత, ప్రజ్ఞాన్ రోవర్ తన ప్రయోగాలను ప్రారంభించాల్సి ఉంది. కానీ, ఆ ప్రయోగం సత్ఫలితాలు ఇవ్వలేదు. కాగా, చైనా రోవర్ అక్కడ మట్టి సేకరణను ప్రారంభించి, కొత్త అధ్యాయానికి తెరతీసింది.

## వ్యాపిస్తున్న కవాసకి వ్యాధి



**న్యూఢిల్లీ:** ఇటీవల కాలంలో కవాసకి వ్యాధి విస్తరణ ఆందోళన కలిగిస్తున్నది. కవాసకి వ్యాధి అనేది అరుదైన గుండె వ్యాధి. ఇది అధిక జ్వరం , రక్త నాళాల వాపుకు కారణమవుతుంది.
ఇది సాధారణంగా 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ప్రభావితం చేస్తుంది. పిల్లలలో గుండె జబ్బులకు ప్రధాన కారణాలలో కవాసకి ఒకటి. ఈ పరిస్థితి రోగనిరోధక వ్యవస్థ రక్త నాళాలపై దాడి చేస్తుంది. కవాసాకి వ్యాధి హృదయ కండరానికి రక్తాన్ని తీసుకువెళ్ళే కొరోనరీ ధమనులను కూడా ప్రభావితం చేస్తుంది. శోషరస కణుపులు, చర్మం, పిల్లల నోరు, ముక్కు, గొంతులో సమస్యలకు కారణమవుతుంది. క్లినికల్ సంకేతాలలో జ్వరం, దద్దుర్లు, చేతులు, కాళ్ళ వాపు, కళ్ళు పుసులు కట్టడం, ఎరుపు బారడం, మెడలో వాపు శోషరస గ్రంథులు, నోరు, పెదవులు, గొంతు వాపు.. వికారం వంటివి ఉంటాయి. ఈ వ్యాధిని జపాన్‌లో, 1967లో టోమిసాకు కవాసకి మొదటిసారిగా వర్ణించారు. జపాన్ వెలుపల మొదటి కేసులు 1976లో హవాయిలో నమోదయ్యాయి. కవాసాకి వ్యాధికి కారణం ఇప్పటి వరకూ తెలుసుకోలేకపోయారు. అయినప్పటికీ ఎక్కువ కేసులు శీతాకాలం చివరిలో, వసంత ఋతువులో నమోదవుతున్నాయి. ధమనులపై ప్రభావం చూపే ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తుంటారు. ధమనులు, మన హృదయనాళ వ్యవస్థ యొక్క కీలక భాగం. మన మొత్తం శరీరానికి ఆక్సిజన్ అధికంగా ఉండే రక్తాన్ని పంపిణీ చేసే రక్త నాళాలు. ఈ ట్యూబ్ లాంటి నాళాలు, వాటి లోపల ఉండే కండరాలు మన అవయవాలు, కణజాలాలు పనిచేయడానికి అవసరమైన ఆక్సిజన్‌ను, పోషకాలను పంపుతాయి. అథెరోస్క్లెరోసిస్ అనే పరిస్థితి ధమనుల ద్వారా రక్త ప్రవాహాన్ని తగ్గిస్తుంది.

## ఓఆర్ఆర్ ఛార్జీల మోత

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. దీంతో మళ్లీ బాదుడు మొదలైంది. ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని టోల్ ఛార్జీల పెంపు వాయిదా వేసిన కేంద్రం... జూన్ 3 నుంచి ఛార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించింది. దేశ వ్యాప్తంగా జాతీయ రహదారులపై టోల్ ఛార్జీలు పెరిగాయి. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఓఆర్ఆర్ టోల్ ఛార్జీలు పెంచుతున్నట్లు...నిర్వహణ సంస్థ ఐఆర్బీ ప్రకటించింది.
గ్రేటర్ పరిధిలో 2 లేన్ల సర్వీస్ రోడ్లతో 158 కి.మీ పొడవు, 8 లేన్ల యాక్సెస్ కంట్రోల్ ఎక్ర్ ప్రెస్ వే తో కలిసి ఓఆర్ఆర్ ఉంది. ఓఆర్ఆర్ పై ఐఆర్బీ గోల్కొండ ఎక్స్ ప్రెస్ వే సంస్థ గత ఏడాది నుంచి టోల్ రుసుములు వసూలు చేస్తుంది. జూన్ 3 నుంచి ఓఆర్ఆర్ పై టోల్ రుసుములు 202425 టోల్ నిబంధనల ప్రకారం పెంచుతున్నట్లు నిర్వహణ సంస్థ ప్రకటించింది. ఏటా ఏప్రిల్ 1న టోల్ రుసుములు మార్పులు చేస్తుంటారు. అయితే ఈ ఏడాది ఎన్నికల కోడ్ కారణంగా టోల్ పెంపు వాయిదా పడింది.

**ఓఆర్ఆర్ పై టోల్ వివరాలు - ప్రతి కి.మీకి రేటు(-రూపాయల్లో)**

కారు/జీపు/వ్యాను/ఎల్ఎంవి/ఎస్‌యువి/ఎంపివి రూ.2.34
ఎల్సీవీ/మిని బస్ రూ.3.77
బస్/2 యాగ్జిల్ ట్రక్ రూ.6.69
3 యాగ్జిల్ వాణిజ్య వాహనం రూ.8.63
భారీ నిర్మాణ మెషినరీ/ఎర్త్ మూవింగ్ ఎక్విప్మెంట్/4,5,6 యాగ్జిల్ ట్రక్కులు రూ.12.40
ఓవర్ సైజ్డ్ వాహనాలు(7 లేదా అంతకంటే ఎక్కువ యాగ్జిల్స్) రూ.15.09

పెరిగిన టోల్ ఛార్జీలు (జూన్ 3) నేటి అర్ధరాత్రి 12.00 నుంచి అమల్లోకి రానున్నాయి. కొత్త ఛార్జీలపై అవగాహనకు టోల్ ప్లాజా వద్ద బోర్డులు ఏర్పాటు చేసినట్లు నిర్వహణ సంస్థ తెలిపింది. వాహనదారులు సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు. కొత్త టోల్ రేట్లు, రోజువారీ పాసులు, నెలవారీ పాసులు కోసం హెచ్.ఎం.డి.ఎ వెబ్ సైట్ ఎన్హెచ్ఏఐ ఉత్తర్వుల మేరకు టోల్ప్లాజాల వద్ద టోల్ రుసుములు జూన్ 3 (నేటి అర్ధరాత్రి) నుంచి పెరగనున్నాయి. ఏటా ఏప్రిల్ 1న టోల్ రుసుములు పెంచుతుండగా ఈసారి లోక్సభ ఎన్నికల కారణంగా టోల్ ఛార్జీల పెంపును వాయిదా వేయాలని ఈసీ ఆదేశించింది. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జూన్ 1తో ముగియడంతో టోల్ ధరల పెంపునకు ఈసీ అనుమతి ఇచ్చింది. దీంతో ఎన్హెచ్ఏఐ ఉత్తర్వులు జారీ చేసింది. టోల్ ఛార్జీల పెంపు సగటున 5 శాతం వరకు ఉంటుంది. పెంచిన ధరలు మార్చి 31, 2025 వరకు అమలులో ఉంటాయని ఎన్హెచ్ఏఐ ప్రకటించింది.

**హైదరాబాద్-విజయవాడ హైవే**

హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారిపై...తెలంగాణలోని పంతంగి, కొర్లపహాడ్, ఏపీలో చిల్లకల్లు వద్ద టోల్ప్లాజాలను జీఎంఆర్ నిర్వహిస్తోంది. కార్లు, జీపులు, వ్యాన్లకు ఒక వైపు ప్రయాణానికి రూ.5, ఇరువైపులా కలిపి రూ.10, తేలికపాటి వాణిజ్య వాహనాలు ఒక వైపు ప్రయాణానికి రూ.10, ఇరువైపులా కలిపి రూ.20, బస్సులు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ.25, ఇరువైపులా రూ.35, భారీ రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ.35, ఇరువైపులా రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. స్థానికులకు నెలవారీ పాస్ రూ.330 నుంచి రూ. 340కి పెంచినట్లు పేర్కొన్నారు.

## బదిలీలలో ఉద్యోగులకు న్యాయం చేయాలి

### జిహెచ్‌ఎంసి భాగ్యనగర్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు శంకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బదిలీలలో ఉద్యోగులకు న్యాయం చేయాలని జిహెచ్‌ఎంసి భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కె.శంకర్ అన్నారు. సుదీర్ఘకాలంగా ఒకే చోట తిష్ట వేసిన అధికారులను బదిలీ చేయాలన్నారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, సూపరిండెంట్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌ల బదిలీలో అవకతవకలు చోటు చేసుకోకుండా కమిషనర్ పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో తిష్టవేసిన కొంతమంది ఇష్టారాజ్యంగా ప్రతిసారి బదిలీలలో జోక్యం చేసుకుంటూ, అర్హులైన వారికి అన్యాయం చేస్తున్నారని తెలిపారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలోని పరిపాలన విభాగంలో సుదీర్ఘకాలంగా కొంతమంది తమ కనుసన్నాల్లో బదిలీలు జరుపుతున్నారని అన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న అధికారుల బదిలీల తరువాతే కింది ఉద్యోగుల బదిలీలు జరపాలన్నారు. సంవత్సరాల తరబడి ఒకే స్థానంలో కొనసాగుతున్న వారికి స్థాన చేలనం కల్పించాలని శంకర్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.